# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

A Literary Magazine from

The Telugu Fine Arts Society, Inc.




TFAS Home Page:www. tfas.net

[redacted]

Bulk Rate

US Postage

PAID

[redacted]

Address Service Requested

August/September 1999


ABSON
IMPORTS, INC.
1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
TEL: (732) 205-1515; FAX: (732) 205-1516
email: absil@aol.com
On other days by appointment only
నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన
మా షోరూమును సందర్శించండి
మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం
We carry Freshwater Pearls, Coral,
Goldstone, Jade & Semi-Precious Beads,
Readymade Semi-Precious Stone
Necklaces ... and much, much more!
You are invited to come and visit our
new showroom and
TAKE ADVANTAGE OF OUR
GOOD QUALITY & PRICES
On Other Days By Appointment Only
abson imports
1628 Oaktree Rd
wood ave
Exit 131
Garden State Pkwy.
SOUTH
HWY 27

1096/997

## From the President....... August/September 1999

తెలుగుజ్యోతి పాఠకులకు....

నమస్కారములు. గతసంచికలో ముఖాముఖి, వార్తలు - విశేషాలు పేరిట ప్రారంభమైన రెండు క్రొత్తశీర్షికలపై మీ అభిప్రాయాలు మాకెంతో అవసరం. తె.క.స. తొలిసారిగా జరిపిన త్రైరాష్ట్ర తెలుగు యువ వనవిహారకార్యక్రమం 200 డాలర్ల వ్యయంతో, ముగ్గురు ట్రస్టీల ప్రయాసతో, జూలై 18వ తేదీన మెర్సర్ కౌంటీ పార్క్‌లో జరిగింది. మూడునెలల ముందుగా ఈ కార్యక్రమ విషయం తెలిసి పిన్నలు-పెద్దలు అందరూ మెచ్చుకున్నారు. వివరాలడుగుతూ ఎందరో ఫోన్‌కాల్స్ చేశారు. కానీ ఎంతగా ప్రయత్నించినా యువతరఫు కార్యకర్తలు ముందుకు రాలేదు.

న్యూయార్క్ పబ్లిక్ లైబ్రరీ - ఫ్లషింగ్ లో తెలుగు విభాగం ఆవిష్కరణకు తెరవెనుక నిలిచిన సూత్రధారిణి శ్రీమతి ఉషా పోపూరి గారికి తె.క.స. కృతజ్ఞతాభివందనములు.

సితార్ ఉత్తరదేశీయులకే పరిమితం కాదని, తెలుగువారికి కూడా అందులో ప్రావీణ్యంవుందనీ, ఇక్కడ పెరిగిన పిల్లలుకూడ శాస్త్రీయసంగతంలో సమర్థులనీ, అందరికీ తెలియజేయాలనే సంకల్పంతో తె.క.స. జరిపిన మరో క్రొత్తప్రయోగం శృతిలయలు సంగత కార్యక్రమం. నిజానికి ఇది మంచి క్వాలిటీ ప్రోగ్రాం. కళాకారులు ముగ్గురూ నిష్ణాతులు. కానీ మన తెలుగువారికి శాస్త్రీయసంగతంపై నున్న అల్పాభిమానానికి నిదర్శనగా కేవలం 75మంది హాజరైనారు. వచ్చినవారందరూ కార్యక్రమమునెంతో మెచ్చుకొని ఆనందించారు.

విజయనగరం సంస్కృతకళాశాల ప్రదానోపాధ్యాయులుగా పనిచేసి, అవధాన సరస్వతిగా పేరుగాంచిన శ్రీ పేరాల భరతశర్మ జూన్‌నెలలో అమెరికా విచ్చేశారు. అ సందర్భంగా లాస్ ఏంజలిస్‌లోని శ్రీ విశ్వనాథ అచ్యుతదేవరాయలువారు, చికాగోలోని మన సంఘసభ్యులు డా. శ్రీరామ్, డా. శారదాపూర్ణ శొంఠి దంపతులుచ భారీయెత్తున విశ్వనాథ సభలు జరిపారు. న్యూజెర్సీలోకూడా ప్రత్యేకాంశములపై విడిగా పది సమావేశాలు జరిగాయి.

ఆగష్టు 14న జరిగిన తె.క.స. కుటుంబ వనవిహారకార్యక్రమానికి మాకందిన సమాచారాన్ని బట్టి దాదాపు 200 పైగా రావలసినది. వాతావరణం సహకరించనందువల్ల కొంతమంది రాలేకపోయారు. పిక్నిక్ స్పాట్‌కు నీటిసౌకర్యం దూరంలో నున్నదని ప్రకటించడంవల్ల చాలామంది బాటల్డ్ వాటర్ తెచ్చుకున్నారు. తె.క.స. కార్యకర్తలు 4 x 6 గాలెన్ కంటైనర్స్‌లలో స్ప్రింగ్‌వాటర్ సరఫరా చేయగలగడం వల్ల ధారాళంగా సరిపోయింది.

శ్రీ కళాకృష్ణ, శ్రీమతి ఉమా మహేశ్వరిగారలు పేరుగాంచిన కళాకారులు. వేంకటేశ్వరాలయములో జరిపిన హరికథ, ఆంధ్రనాట్య కార్యక్రమానికి కేవలం 92మంది హాజరవడం మన తెలుగువారి దురదృష్టం. శ్రీమతి ఉమా మహేశ్వరిగారి గాత్ర సౌరభ్యం, కథనాచమత్కృతికి ప్రేక్షకులు ముగ్ధులైనారు.

అక్టోబరు 2వ తేదీన ఫిలడెల్ఫియాలో తానా ఫౌండేషన్ ఫండ్‌రైజింగ్ సందర్భంగా విందుభోజనం, వినోద కార్యక్రమం జరుగనున్నవి. చాలాకాలం తరువాత తానా కార్యవర్గం, ట్రస్టీలు, ఫౌండేషన్ కార్యకర్తలు, అధికారవర్గపు సభ్యులు యిక్కడ సమావేశమై తానా వ్యవహారాలు చర్చించనున్నారు.

తానా ఆటాల కలయిక ధ్యేయంగా కంకణం కట్టుకుని అయిదుగురు ప్రవాసాంధ్రులు కొంతకాలంగా కృషిచేస్తున్నారు. ఈ విషయంపై తె.క.స. అధ్యక్షురాలికి, కొందరు ప్రముఖులకు జరిగిన ప్రసంగం తెలుగువారందరికీ తెలియజేయడం ముఖ్యమని తలచి యధాతథంగా మీముందుంచడమైనది. అందులోని అభిప్రాయములకు తె.క.స. ఎటువంటి బాధ్యతను స్వీకరించడములేదు.

... జనని

---

**తెలుగు కళా సమితి సమర్పించు**

**ప్రమాధి దీపావళి ఆనందావళి కార్యక్రమము**

అక్టోబరు 30, 1999, శనివారం, సాయంత్రం 5.00 గంటలకు

Telugu Fine Arts Society presents

PRAMADHI DEEPAVALI ANANDAAVALI PROGRAM

October, 30, 1999, Saturday at 5.00 PM

At East Brunswick High School, Cranbury Rd. NJ.

***Please mark your calendar. Details to follow.***

---

**౧౯౯౯ రాజా-లక్ష్మి ఫౌండేషన్ పురస్కారాలు**

*1. రాజా-లక్ష్మి పురస్కారం ..*

*డా. కే.వి.రావు - డా. జ్యోతి రావు బహుమానం*

డా. ఏ.ఎస్ రామన్, ప్రముఖ పాత్రికేయులు

ఆచార్య ఎస్. వి. రామారావు, చిత్రకారులు

*2. రాజా-లక్ష్మి సాహిత్య పురస్కారం -*

*శ్రీ ఎమ్.డి.ఎన్. రావు గారి మాన్-మాప్ బహుమానం*

*డా. కలశపూడి,డా. వసుంధరా శ్రీ నివాసరావు బహుమానం*

*డా. కొచ్చెర్లకోట - జననీ కృష్ణ బహుమానం*

ఆచార్య కొత్తపల్లి వీరభద్రరావు

శ్రీ మతి ద్వివేదుల విశాలాక్షి

*3. లక్ష్మీ-రాజా వైదిక పురస్కారం*

*ఖరిడెహాల్ వెంకట్రావు బహుమానం*

బ్రహ్మశ్రీ భమిడిపాటి మిత్రనారాయణ యాజులు

*4. రాజా-లక్ష్మి "గురువును గుర్తించండి" పురస్కారం*

*డా. రామకృష - శ్రీ మతి సావిత్ర జొన్నాడ బహుమానం*

శ్రీ మతి గుళ్ళ ఉషాబాల

వీరందరికీ విశాఖపట్టణంలో నవంబరు 19, 1999 జరుగనున్న బృహత్సభలో పురస్కారప్రదానం జరుగుతుంది. అందరికీ ఆహ్వానం. ఆ సమయంలో మీరు హిందూదేశంలో వుంటే తప్పక పాల్గొనండి. రాజా-లక్ష్మి పురస్కారగ్రహీతలను తెలుగు కళా సమితి అమెరికా ఆహ్వానించి ఒక సభలో వారిని సన్మానించి డా. కే.వి. రావు, డా. జ్యోతి రావు బహుమానాన్ని బహూకరించడం జరుగుతుంది. పురస్కారగ్రహీత రాకపోకల కు డా. కిడాంబి -శ్రీ మతి ప్రభ రఘునాథ్ సహాయం చేస్తారు. వివరాలు వచ్చే సంచికలలో చదవండి.

---

**Please patronize our advertisers**

# తెలుగు జ్యోతి

***************************************
సంపుటి:16 ఆగష్టు- సెప్టెంబరు 1999 సంచిక:5
***************************************

**The Telugu Fine Arts Society, Inc.**
**(A tax exempt and not for profit corporation)**
**10 Taylor Run, Holmdel, NJ 07733**

తెలుగు కళా సమితి

**Board of Trustees**
**1998 & 1999**

*President*
Dr. Mrs. Janani K. Krishna
10 Taylor Run .
Holmdel, NJ 07733
P: (732) 957-0404
F: (732) 264-1102
sjkbkrish@worldnet.att.net

*Vice President*
Dr. Rama K. Narra
P: (732) 828-8268
narrark@aol.com

*Secretary*
Dr. K. Srinivas Rao
76-22, 265th St.
New Hyde Park, NY 11040
P: (718) 347-9070
F: (718) 343-3429
rao@lij.edu

*Treasurer*
Dr. Murali R. Kolli
P: (914) 357-1196
mrkolli@aol.com

**Committees**

*Annual Events*
Dr. Satyaveni Rao
P: (732) 335-7671
satyaveni@aol.com

*Membership Services*
Dr. Ramakrishna Seethala
P: (609) 936-9195
seethalr@bms.com

*IT Services & Special Projects*
Mr. Shanthikumar Chilumula
P: (732) 389-3008
Shanthikumar@yahoo.com

*Community Affairs:*
Mrs. Seetha Avatapalli
P: (609) 275-2802
seetha10@hotmail.com

*Youth Affairs:*
Dr. Prem Nandiwada
(732) 536-6375
neelun@aol.com

***Advisor:***
Mr. Venkaiah Dama
P: (718) 762-7173
F: (718) 886-7007
vdama@aol.com

## మామాట

రెండువేల సంవత్సరం రావడానికి ఇక 100 రోజులే. అదో హడావిడి. గత వందసంవత్సరాల కాలంలో ఎప్పుడూ కనీవినీ ఎఱుగని పరిశోధనలు సల్పి ప్రపంచంలో ఏమూల ఏ విశేషము జరుగుతున్నా, సెకండ్ల మీద మరో మూల తెలుసుకోగలిగే సాంకేతిక ప్రమాణాలను నెలకొల్పారు. ప్రపంచమంతా ఒకే రాష్ట్రంలాగా నెలకొనే పరిస్థితులేర్పడుతున్నాయి. ఈ సాంకేతిక విస్ఫోటానికి మన తెలుగు యువత పరిజ్ఞానం, శ్రమదానం ఎంతో దోహదం చేస్తున్నది. అయితే చిన్నవయస్సులోనే ఆర్జించిన ఈ విజ్ఞానధన పంపదలను మరింత అభివృద్ధిచెందించి ఈ తెలుగు యువత ప్రపంచ చరిత్రలో తెలుగువారికో సముంచిత స్థానం సృష్టించగలరని ఆశిద్దాం. ఈ దశ నందుకోవడానికి వెనుకతరాలవారు నెలకొల్పి అనుకరించి అభ్యసించిన తెలుగు సంస్కృతీ సారస్వత విజ్ఞాన శ్రమదాన ప్రమాణాలు కారణమని, వాటిని మరచిపోకుండా పాటించి పోషించి తమకు తమ ముందుతరాలవారికి బోధించి వాటి వ్యాప్తికి సహకరించగలరని కూడా ఆశిద్దాం.

గత సంచికలో సాయిలక్ష్మిగారి 'బొట్టు' లో ఏడవ గేయభాగంలోని ఎనిమిదవ పంక్తిలో 'కార్య' బదులు 'సూర్య' అనీ, ఎనిమిదవ గేయభాగం అయిదవ పంక్తిలో 'ఊపిరి' బదులు 'ఆవిరి' అని చదవండి.

ఈ సంచికలో ఏడవ పేజీలో వ్రాసినట్లు యుక్తవయస్సు వేడుకలు త్వరలోనే కల్యాణవేడుకలు కూడా కాగలవు.యువతీయువకులు తమ భవిష్యత్తులను అందంగా, అధ్భుతంగా మలచుకోవడానికి సహకరించేవే తె.క.స. ఏర్పాటుచేసిన యువత వనవిహారాలు. కానీ, అందులో ఈసారి పాల్గొన్నవారు చాలా తక్కువ మంది. వీటిపై మీ అభిప్రాయాలు తెలుగుజ్యోతి ద్వారాకాని, మన వెబ్ పేజీ, www.tfas.net ద్వారా కానీ తెలుపవచ్చును.

తెలుగుజ్యోతిలో రచనలు టైప్‌సెట్ చేసి పంపుతే వెంటనే ప్రచురించడానికి అనువుగా వుంటుంది. Settings: 0.5" margins all around, Two Columns with 0.3" space in between, 15 or 16 point font with line spacings 0.8 - 1.0 to fit in a column or a page.ప్రశ్నలు సందేహాలు ఉన్న యెడల నన్ను సంప్రదించండి.

తెలుగుజ్యోతిని మళ్ళీ మాసపత్రికగా రూపొందించడానికి మీ సహకారం ఎంతో అవసరం. ప్రవాసాంధ్రులద్వారా సారస్వత పత్రికగా వెలువడుచున్న ఏకైక పత్రిక ఇదొక్కటే! విదేశాలలో స్థిరనివాసం ఏర్పరచుకొన్న (కొంటున్న) తెలుగువారికి మాతృభాషతో సంబంధం నెలకొల్పే సాధనం తెలుగుజ్యోతి. సహకరిస్తారుగా.

ఇట్లు తమ నేస్తం........ కిడాంబి రఘునాథ్.

**Editor, Telugu Jyothi**
Dr.Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (732) 463-0876
F: (732) 463-1221
Kidambi1@aol.com

***Telugu Jyothi Committee:***
Dr. Kidambi Raghunath, Dr. Murty Bhavaraju, Mr. Bose Bethanapalli, Mrs. Bharati Bhavaraju, Mr. Ramakrishna Chalikonda, Dr. Janani Krishna, Mrs. Suprabha Pavuluri, Mr. Diwakar Peri, Mr. Raghava Ponnaluri, Mr.Rao Potharlanka, Mrs.Prabha Raghunath, Dr. D. Srinivasa Rao, Dr.K.Srinivasa Rao, Dr. K.V. Rao, Dr. P. Venugopala Rao, Mr. U. Anantha Sudhakar, Dr. Sathyam Upadrashta.

## విషయసూచిక

1. From the President........ 3
2. మామాట..... 4
3. వందేహం గణనాయమ్... చల్లా సత్యవతి 5
4. తె.క.స. వార్తలు... విశేషాలు 6,7
5. హైదరాబాదు లేఖ.. ముదిగొండ శివప్రసాద్... 7
6. నిత్యం వెలిగేది సనాతనధర్మం... కె. శివానందమూర్తి .... 9
7. తుఫాను.. బహుమతి కథ.. సలీం .. 11-13
8.. లాస్యరూప.... పాట.... రాజ్యలక్ష్మి నరసింహారావు 13
9. తెలుగు వెలుగులు... గేయం.. కాసర్ల రంగారావు 13
10. శ్రీ కృష్ణగాన తరంగణి..... ద్వారం వి.జె.లక్ష్మి.... 15-17
11. అకేదియన్ పార్క్.....గేయం.... డి.ఏ.ఎల్.ఎన్. మూర్తి... 17
12. శ్రీమతి పి. సుశీలతో ముఖాముఖి.... 19
13. తానా ఆటాల సమైక్యత... జననీ కృష్ణ.... 20,21
14. మెఱుపులు-నేటి అమెరికన్.....వేమూరివేంకటరామనాధం. 22,23
15. ధర్మం.. అధర్మం...8.. సీరియల్... బోస్ బేతనపల్లి...... 25-27
16. Yaksha - Quiz... Sai Sivanand Tunuguntls... 27
17. TFAS Accounts...... 27
18. స్వప్నభంగం... పెద్దకథ... ముదిగొండ శివప్రసాద్..... 28,29
19. సావిత్రి మామ్మ... కథ.. వర్ధని మూర్తి. 30-31
20. Matrimonials.... 33
21. కుంటి ప్రశ్నలు.... మల్లాది వెంకట కృష్ణమూర్తి..... 34
22. సారస్వత సమూహ నివేదిక... వేమూరి వేంకట రామనాధం 35
23. ఆరాధన.. ఆవాహన... పద్యాలు.. సుప్రభ 36
24. కోటి దండాలు.... గల్పిక... జననీ కృష్ణ.... 37
25. కాపాడరారా.. పాట... మంత్రివాది శ్రీ రామమూర్తి....... 37
26. Application Form.... 38

The views expressed in the articles published in this magazine are those of the authors only and not necessarily those of the management or editorial board.

***********************************************

We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, the Editor and the management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, the Editor of Wisdom magazine for permitting us to publish articles from their magazines.

***********************************************

# "వందేహం గణనాయకమ్"

-చల్లా సత్యవతి, Old Bridge, NJ

"గణానాత్వాం గణపతిం హవామహే కవిం కవీనాముపమ శ్రవస్తమం జ్యేష రాజం బ్రహ్మణాం బృహస్పత ఆనః"

ఈ ప్రసిద్ధ గణపతి ఆవాహన మంత్రం ఋగ్వేదం నుండి గ్రహింప బడినది. భారతీయ సంస్కృతిలో గణపతికి విశిష్ఠ స్థానమున్నది. ఈయన బుద్ధిలో బృహస్పతిగను, గణాధ్యక్షునిగను, మహాకవిగను, జ్యేష్ఠరాజుగను వర్ణింప బడ్డాడు. ఈయన తల్లితండ్రులు ఆది దంపతులైన పార్వతీ పరమేశ్వరులు. మాతాపితల ప్రదక్షిణము భూప్రదక్షిణంతో సమానమని నిరూపించి వారి ఆశీస్సులతో గణాధిపతి పదవిని బొందిన బుద్ధిశాలి. ఈతడు విద్యా సరస్వతికి దత్తపుత్రునిగా, సకల విద్యా ప్రదాతగా గణుతికెక్కిన ఘనుడు. వైష్ణవ, శైవ మతస్థులను భేధ భావము లేక అందరి పూజలు అందుకొని, వాంఛితార్థములను ప్రసాదించే దైవము. గజాననుడు సస్యాధిపతి. అతని అనుగ్రహము వలననే ధాన్య సంపద వృద్ధి చెందునని ప్రజల నమ్మకం. కనుకనే వినాయక వ్రతము వర్ష ఋతువులోని భాద్రపద మాసంలో జరుపుకోవడం ఆచారమైనది. అంతేగాక పూజానంతరం విగ్రహాన్ని ధాన్యపు గాదెలోనే వుంచుతారు. విఘ్నేశ్వరుని ప్రణవ స్వరూపునిగా అనగా బ్రహ్మ విష్ణు మహేశ్వరుల అవతారంగా గుర్తించి ప్రణతి చేస్తారు. ఈయన ఏక సంథాగ్రాహి కనుకనే వ్యాస మహర్షి తన మహా భారత గ్రంథానికి లేఖకునిగా ఎన్నుకున్నారు. లక్ష శ్లోకముల గ్రంథమైన మహాకావ్యాన్ని, తన ఘంటము ఆపకుండా ఏకధాటిని పూర్తి చేసిన మహా మేధావి యితడు.

గణేశునికి సిద్ధి, బుద్ధి యను యిద్దరు పత్నులు. క్షేమం, లాభం అని యిద్దరు పుత్రులున్నట్లు మన పురాణములు తెలియ జేస్తున్నాయి. అందుకనే ఈయనను ప్రార్థించిన వారికి సిద్ధి, బుద్ధులు, క్షేమ లాభములు కూడా కల్గుతాయని నమ్ముతారు. ఏ శుభకార్యం తలపెట్టినా, ఏదైవానికి అర్చనలు చేయ దలచినా ముందుగా పూజలందుకునేవాడు మన గజాననుడే. అందుకే ఈయనను "అగ్రపూజ్యుడు" అని ప్రశంసించారు. ఈయన ఆబాల గోపాలానికి ప్రీతి పాత్రుడై, వారి ప్రార్థనలను విని, సమస్త విఘ్నములను నివారించి, కరుణించే దయామూర్తి.

భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలోను గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయి. పెద్ద పెద్ద పందిళ్ళను అలంకరించి నిలువెత్తు వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి, తొమ్మిది రోజులు ధూప దీప నైవేద్యములతో అర్చించి, చివరి రోజున మంగళ వాద్యాలతో స్వామి ప్రతిమను ఊరేగించి, సమీప జలాశయంలో నిమజ్జనం చేయుడ మన ఆచారం. ఆ పర్వ దినాలలో పురాణ ప్రవచనములు, హరికథా కాలక్షేపములు, ఉచిత చలన చిత్ర ప్రదర్శనములతో ఊరంతా కన్నుల పండుగగా, మహా కోలాహలంగా వుంటుంది.

సరస్వతీ నిలయమైన మా కాకినాడ పట్టణానికి సూర్యకళా మందిరం అలంకారం వంటిది. ఆ మందిరంలో గణపతి మహోత్సవములు బ్రహ్మాండంగా జరుగుతాయి. ప్రముఖులైన విద్వాంసులు సభలతోపాటు వృద్ధిలోనికి వస్తున్న యువ కళాకారులను కూడా ప్రోత్సహించుట విశేషము.

"శ్రీసరస్వతీ గాన సభ" ఆధ్వర్యంలో దసరా, సంక్రాంతుల సందర్భాలలో కూడా పదిరోజులు గాన, నాట్య సభలు విజయ వంతంగా జరుగుతాయి. మన భారతీయ సంగీతంలో ప్రసిద్ధులైన శ్రీమతి ఎం.ఎస్. సుబ్బలక్ష్మి, శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడు గార్ల సంగీత కచేరీలనుండి వర్ధమాన కళాకారులైన శ్రీమతి బోంబే జయశ్రీ, శ్రీ మాండొలీన్ శ్రీనివాస్‌ల సభలు కూడా వినగలగడం మా అదృష్టంగా భావిస్తాను.

వినాయక వ్రతం కుటుంబ సభ్యులంతా మందిరం చుట్టూ కూర్చుని చేసుకొనే ముచ్చటైన పండుగ. పిల్లలు గల యింట్లో ఈ సంరంభం మరీ ఎక్కువ. ఆరోజున తెల్లవారు ఝామున నాలుగు గంటలనుండి కలువపూలు, రకరకాల పత్రి అమ్మకానికి వస్తాయి. పిల్లలంతా అప్పటికే లేచి తమకు కావలసినవన్నీ కొంటారు. పెరట్లో వున్న రంగు రంగుల పూలు, ఆకులు అన్నీ కోసి చక్కగా పళ్ళాలు నింపుతారు. తెల్లవారగానే నాన్నగారితో బజారు వెళ్ళి, నచ్చిన వినాయక ప్రతిమను, వివిధ ఫలాలను తెచ్చి, మందిరం వద్ద అమర్చుతారు. ముందు రోజుననే తయారు చేసిన పాలవెల్లికి మొక్కజొన్న పొత్తులు , మారేడు కాయలు, సీతాఫలాలు, వెలగ కాయలు అందంగా వ్రేలాడదీసి మందిరం మధ్యలో వినాయక ప్రతిమలను, తమ పుస్తకాలను కూడా వుంచుతారు. స్వామిని ఇరవైఒక్క రకముల పత్రితో, రంగు రంగుల పూలతో పూజిస్తారు. జిల్లేడు పూలు, గరికపోగులు, కూడా ఈ పూజకు అర్హములే. కొబ్బరి, పనస, అరటి, మామిడి మొదలైన ఫలాలను, అమ్మ తయారు చేసిన ఉండ్రాళ్ళు, తీపి జిల్లేడు కాయలను స్వామికి నివేదన చేసి తర్వాత గణపతి వ్రత కథను కూడా చదువుకొని, అక్షతలను భక్తిగా తలపై ధరిస్తారు. పూజ సమాప్తం అయ్యాక అందరూ కలిసి విఘ్నేశ్వర ప్రార్థన చేసి నమస్కరిస్తారు. తర్వాత బంధు మిత్రులతో విందు భోజనాలారగించి, విశ్రాంతి తీసుకుంటారు. కాని పిల్లలకు విశ్రాంతి అవసరం లేదు. మధ్యాహ్నం నాల్గు గంటలకల్లా కొత్త బట్టలు ధరించి, ఇంటింటికి గుంపులుగా వెళ్ళి దైవ దర్శనాలు చేసుకొని ఇంటివారిచ్చిన ప్రసాదాలు తింటూ ఇళ్ళకు తిరిగి వస్తారు. ఎన్ని చోట్ల వినాయకులను చూస్తే అంత చక్కగా చదువు వస్తుందని వారి నమ్మకం.

అమెరికాలో నిర్మింప బడిన హిందూ దేవాలయములలో న్యూయార్కులోని "శ్రీమహా వల్లభ గణపతి " దేవాలయం మొట్టమొదటిది. ప్రసిద్ధమైనది కూడా. కాల క్రమేణ అనేక రాష్ట్రములలో వివిధ దేవాలయాలు వెలసినవి. అన్ని దేవాలయాలలోను వినాయక చవితి వ్రతములు సహస్ర నామార్చనలు వైభవంగా జరుగుతున్నాయి. అభివృద్ధిని కోరుకొంటున్న మన బాలలంతా సామూహికంగా వినాయక పూజలు భక్తి శ్రద్ధలతో ఆచరించడం మనకందరికీ ఎంతో ఆనందం కలిగిస్తుంది.

........ సర్వేజనా సుఖినో భవన్తు .........

## తెలుగు కళా సమితి - వార్తలు, విశేషాలు

జూలై 2 -11, 1999: బ్రిడ్జ్‌వాటర్ వేంకటేశ్వర ప్రాంగణంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, వేదమంత్రాలతో రాజగోపుర కుంభాభిషేకం పదిరోజులపాటు జరిగిన వేడుకలు, నృత్యగీతసంగీత వినోదములను దాదాపు మూడువేల మంది తిలకించి ప్రశంసించారు.

జూలై 7, 1999: మన సంఘ సభ్యులు, మిత్రులు శ్రీ చింతలపాటి శాస్త్రి, శ్రీమతి అలమేలుమంగ తాయారు గార్ల ద్వితీయ పుత్రుడు డా. రఘునంద్ వివాహం, భాగ్యనగర వాస్తవ్యులు భాగవతుల రామకృష్ణగారి పుత్రిక చి.కుం.సౌ నాగముక్తికాంతతో హైదరాబాదులో ఘనంగా జరిగింది. నూతన వధూవరులకు తె.క.స. శుభాశీస్సులనందిస్తున్నది.

జూలై 17, 1999: దత్తయోగా సెంటర్ వారి ఫండ్ రైజింగ్ సందర్భంగా మన సంఘుసభ్యులు డా. ఉప్పద్రష్ట సత్యం గారి ఆధ్వర్యంలో పద్మశ్రీ చిత్రా విశ్వేశ్వరన్ భరతనాట్యప్రదర్శన, శ్రీ విశ్వేశ్వరన్ సంతూర్ నాద సమ్మేళనం మిడిల్‌సెక్స్ కౌంటీ కాలేజీలో దాదాపు 250మంది సమక్షంలో రమణీయంగా జరిగింది.

జూలై 18, 1999: తె.క.స. తొలిసారిగా జరిపిన యూత్ పిక్నిక్, (20 సంవత్సారల పైవారికి) మూడునెలల కాలం ప్రచారం చేసినా ఆ రోజున 12 మంది యువతీయువకులు హాజరైనారు. యిక్కడ పెరిగినవారు, దూరప్రయాణం చేసి వచ్చినవారుండడం విశేషం. వచ్చినవారందరూ ఎంతో సంతోషంతో చివరివరకూ వుండి, వచ్చే సంవత్సరం నిర్వహణ బాధ్యత స్వీకరించి జరుపుతామని హామీ యిచ్చారు.

జూలై 24, 1999: తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘం, తెలుగు కళాసమితి సంయుక్తంగా చేసిన కృషి ఫలించి ఫ్లషింగ్‌లోని న్యూయార్క్ పబ్లిక్ లైబ్రరీలో తెలుగు విభాగం ఆవిష్కరణ జరిగినది. వివరాలు ఈ సంచికలో వ పేజీలో చదవండి.

జూలై 25, 1999: తె.క.స. జరిపిన మరో క్రొత్త ప్రయోగం 'శృతిలయలు' - వీణ, వాయలీనం, సితార్ - సంగీత కార్యక్రమం. విశాఖపట్టణం నుండి తానా సభలకు అతిథిగా విచ్చేసిన శ్రీమతి టి. పద్మిని గారి మధురమైన వీణానాదం, హైదరాబాదు సంగీత కళాశాలలో ఆచార్యులుగా, మన సభ్యులలో కొంతమందికి గురువుగారైన పండిట్ ఆత్మారామ్ శర్మగారి సునిశిత సితార్ వాయిద్య నిపుణత, ఈ దేశంలో పెరిగిన చి. అరుణ్ రామ్మూర్తి (మన సంఘ సభ్యులు శ్రీమతి కమల, రామ్మూర్తి గార్ల పుత్రుడు) అత్యంత మనోహర వయొలిన్ వాద్య కచ్చేరీ అందరి మనసులను ఆకట్టుకొని, ప్రాంగణమంతా కరతాళధ్వనులతో నిండిపోయింది. చి. అరుణ్‌కు చక్కని భవిష్యత్తు ఉందని ఆహూతులందరూ భావించారు. కళాకారులకందరికీ తె.క.స హార్దికాభినందనలు.

ఆగష్టు 1, 1999: విజయనగరం సంస్కృత కళాశాల మాజీ ప్రధానోపాధ్యాయులు, అవధాన సరస్వతి బిరుదాంకితులు, కవిసామ్రాట్ విశ్వనాథసత్యనారాయణ ప్రియశిష్యులు శ్రీ పేరాల భరతశర్మ గారి గౌరవార్థం శ్రీ జనని కృష్ణ గారింట, శ్రీ కిడాంబి రఘునాథ్‌గారి ఆధ్వర్యంలో సాహిత్యసభ జరిగినది. దాదాపు 60 మంది విచ్చేసిన ఈ సభలో అమెరికాలో స్థిరపడిన ప్రవాసాంధ్రులు దూరం చేసుకున్న మాతృభాషలోని మధురిమ తెలిసివచ్చింది. ఈ సదవకాశమునందజేసిన సాహితీప్రియులు, మన సంఘుసభ్యులు, శ్రీ అప్పాజోస్యుల సత్యనారాయణ గారికి తె.క.స. కృతజ్ఞతలు.

ఆగష్టు 14, 1999: తె.క.స. వనవిహారకార్యక్రమం - బ్రిడ్జ్‌వాటర్‌లోని డ్యూక్ ఐలెండ్ పార్క్‌లో జరిగింది. ఆనాడు వర్షం మూలంగా చాలామంది నిరుత్సాహపడి రాలేకపోయారు. తెగించి వచ్చినవారు దాదాపు 135మంది ఆటపాటలలో పాల్గొని ఆనందించారు. 12 గంటలకల్లా మబ్బులు విడిపోయి వాతావరణం సహకరించింది. కార్యవర్గపు కుటుంబాలుతప్ప మిగతావారందరూ క్రొత్తవారు. దాదాపు 30మంది దాకా పిల్లలున్నారు. మా అభ్యర్థన మన్నించి ప్రత్యేకించి పెన్సిల్వేనియా నుండి వచ్చి పిల్లలచే ఆటలాడించి సంతోషపెట్టిన శ్రీ పట్టిసం రవిగార్కి మా కృతజ్ఞతాభివందనములు.

అదేరోజున సాయంత్రం రామపో హైస్కూలులో మన సంఘుసభ్యురాలు శ్రీమతి దేవులపల్లి సుధగారి శిష్యురాలు చి. సీమా గజ్జర్ భరతనాట్యరంగప్రవేశం జరిగింది. డా. ఉమారామారావు (ప్రముఖ కూచిపూడి, భరతనాట్య గురువులు) ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణలో రూపొందిన ఈ కార్యక్రమంలో చి. సీమ అద్భుతంగా నాట్యం ప్రదర్శించి హాజరైన దాదాపు వేయిమంది ఆహూతుల ప్రశంసలనందుకొంది. ఈ దేశంలో పెరిగిన గుజరాతీ అమ్మాయిలు భరతనాట్యమభ్యసించడం మనందరికీ గర్వకారణం. శ్రీమతి ఉష కిడాంబి సూత్రధారిణిగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో శ్రీ మిట్స్ గ్రీనబర్గ్ మురళి, శ్రీమతి సావిత్రి సుబ్రహ్మణ్యం వీణ, 17 సంవత్సరాల కౌశిక్ దాస్ వయొలిన్, శ్రీ మురళీ బాలచంద్రన్ మృదంగం గారు సహవాయిద్యకారులుగా వ్యవహరించగా, శ్రీమతి ప్రభారఘునాథ్ గాత్రం, శ్రీమతి ఉమారామారావు నట్టువాంగం అందించారు. చి. సీమ గజ్జర్ కు తె.క.స. అభినందనలు.

ఆగష్టు 26, 1999: శ్రావణపూర్ణిమనాడు బ్రిడ్జ్‌వాటర్ దేవాలయంలో సూర్యోదయానంతరం 150 మంది గాయత్రి జపించి, యజ్ఞోపవీతాలు మార్చుకొన్నారు. వారాంతం కానప్పటికీ వైదికధర్మం విడువక యధావిధిన సనాతనధర్మం రక్షిస్తున్న వారందరికీ శతాభివందనములు.

ఆగష్టు 29, 1999: బ్రిడ్జ్‌వాటర్ దేవాలయపువారి సహకారంతో తె.క.స. ఆధ్వర్యంలో వేంకటేశ్వరాలయ రంగస్థలంలో నిర్వహించిన హరికథ, ఆంధ్రనాట్య సంయుక్తకార్యక్రమం దిగ్విజయంగా జరిగింది. అనుకోనివిధంగా శ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి గారు ఆనాడు ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. శ్రీమతి ఉమామహేశ్వరిగారు మధురమైనగాత్రంతో సుగ్రీవవిజయం కథను పండితపామరజనరంజకంగా అమోఘంగా చెప్పారు. శ్రీ కళాకృష్ణగారు భామాకలాపంలో స్త్రీ సహజమైన హావ,భావ,లాస్య విన్యాసాలను అతిసున్నితంగా, సహజంగా ప్రదర్శించి మన్ననలందుకొన్నారు. అంతకుముందు కళాకృష్ణగారి శిష్యురాలు, మన సంఘుసభ్యులు శ్రీమతి విజయలక్ష్మి, శ్రీ చెంచురామయ్య చిమ్మిరి పుత్రిక చి. భారతి చిమ్మిరి నృత్యం సర్వజనామోదంగా చేసింది.

సెప్టెంబరు 4, 1999: మన సంఘు యావజ్జీవ సభ్యులు, శ్రేయోభిలాషులు, కాలిఫోర్నియా నివాసులు డా. సీతారామారావు, డా. రుక్మిణి పోరూరి గార్ల పుత్రుడు డా. కల్యాణచక్రవర్తి వివాహం చికాగో వాస్తవ్యులు డా. సుసర్ల విశ్వనాథం దంపతుల కుమార్తె చి. సవితామహతితో చికాగోలోని రోజ్‌మాంట్ కన్వెన్షన్ సెంటర్‌లో వేయిమందికి పైగా ఆహూతుల సమక్షంలో అద్భుతంగా జరిగింది. ఆహూతులలో యాభైమందికి పైగా మన సంఘుసభ్యులుండడం విశేషం. నూతన వధూవరులకు తె.క.స. శుభాశీస్సులు.

**Sweet Sixteen:** తెలుగు జనాభా ఎక్కువై యింటింటా పిల్లలు పెద్దవారవుతున్నారు. న్యూజెర్సీలోని sweet sixteen కార్యక్రమాలు భారీయెత్తున జరుపుతున్నారు. మాకు తెలిసిన వివరాలు వ్రాస్తున్నాము.

మార్చి 5 న హైట్స్‌టౌన్ బాంక్వెట్ హాల్‌లో మన సంఘయావజ్జీవసభ్యులు శ్రీ రామ్, గిరిజ కొల్లూరి గార్ల ప్రథమపుత్రిక సంగీతలక్ష్మి, జూన్ 20న మన సంఘసభ్యులు శ్రీ మతి జ్యోతి, డా. సంతోష్ చీరాలగార్లప్రథమపుత్రిక శిల్ప, జూలై 17 న లేక్‌సైడ్ మేనార్‌లో మన సంఘయావజ్జీవసభ్యులు డా. కుసుమ్, శ్రీ రామ్ మోహన్ గార్ల ద్వితీయపుత్రిక దీప, ఆగష్టు 15న షాడోబ్రూక్ మేనార్‌లో మన ట్రస్టీ డా. లక్ష్మి, డా. ప్రేమ్ నందివాడగార్ల ప్రథమపుత్రిక దీపారాణి - ఘనంగా, వైభవంగా, బంధుమిత్రులందరితో సంతోషంగా, తమ పదహారవపుట్టినరోజు పండుగ జరుపుకొన్న ఈబాలికలందరికి తె.క.స.శుభాకాంక్షలు, దీవెనలు.

---

## హైదరాబాదు లేఖ - సెప్టెంబరు, అక్టోబరు, 1999.

(ఆగష్టు 18, 1999 నాడు వ్రాయబడింది.)

ప్రవాసాంధ్రులకు తెలుగువారి పక్షాన వినాయకచవితి, విజయదశమి, దీపావళి శుభాకాంక్షలు. కార్గిల్ సంక్షోభంలో భారత-పాక్ సంబంధాలు బాగా దెబ్బతిన్నాయి. ఆంధ్ర రాజకీయాలు క్రొత్త మలుపులు తిరిగాయి. శ్రీ మతి నన్నపనేని రాజకుమారి తెలుగుదేశం పార్టీ తరఫున ఎన్నికల ప్రచారంచేసింది. గాంధీభవన్ బ్రాందీభవన్‌గా మారింది అని టి.వి. ఇంటర్వ్యూలో చెప్పింది. ఈనాడు దినపత్రిక తన రజతోత్సవం జరుపుకొన్నది. నేడు దాని సర్క్యులేషన్ ఏడులక్షల డెబ్బైవేలు. ఉన్నట్టుండి రేకీ - ప్రాణిక్ హీలింగ్‌వంటి చికిత్సలు హైదరాబాదులో ఆదరణ బాగా పెరిగింది. కార్గిల్‌వీరులకు సహకారంగా హైదరాబాదులో సినీతారల క్రికెట్‌పోటీ జరిగింది. వచ్చినడబ్బును రక్షణనిధికి జమకట్టారు. నటవిరాట్ రావుగోపాలరావుగారి పేరుతో మూడురోజుల నాటకోత్సవాలు కిన్నెర సంస్థవారు నిర్వహించారు. పాతంజల యోగదర్శనము అనే గ్రంథం జాతీయ పరిషత్‌వారు ఆవిష్కరించారు. రచయిత బూర్గుల శ్రీ నాథశర్మగారు. కార్గిల్ యుద్ధం ఆధారంగా మేము కదనవిజయం అనే నాటికాన్ని కొన్నిచోట్ల ప్రదర్శించాము. తెలుగుసాహిత్యంలో ఒక్కసారిగా కార్గిల్‌లై కవితలు, కథలు, సంకలనాలు వెలువడ్డాయి. రాజకీయాలపుణ్యమా అని కులాల కుమ్ములాట ఎక్కువైంది. మాదిగ దండోరా, మాలమహానాడు, యడుందెబ్బ, డోలుదెబ్బ, వైశ్య శంఖారావం, విప్రభేరి, ఇలా కులాలవారీగా ర్యాలీలు నిర్వహిస్తున్నారు. అగ్రనాయకులే వీటిని ప్రోత్సహిస్తున్నారు. న్యూయార్కు శ్రీ చెరుకుపల్లి నెహ్రూ గారి కుమారుజు ఆశీష్ భరతనాట్య, కూచిపూడి నృత్యప్రదర్శన నగరంలో జరిగింది. వంశీసంస్థ నిర్వహణలోని ఈ కార్యక్రమం రసజ్ఞులను ఆకట్టుకొంది.

సుప్రసిద్ధ కన్నడచలనచిత్రనటుడు కల్యాణ్‌కుమార్ పోయారు. ప్రముఖ రంగస్థలనటుడు శ్రీ కె. శ్రీహరిమూర్తి నటిస్తూ రవీంద్రభారతిలో కన్నుమూశారు. ఆయన వయస్సు డెబ్బది సంవత్సరాలు. అప్పుడాయన గాంధీవేషంలో ఉన్నారు. సుప్రసిద్ధ కమ్యూనిష్టునాయకుడు శ్రీ చండ్ర రాజేశ్వరరావు కమ్యూనిష్టు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాచేసి తెలుగుదేశంలో చేరారు. జనతాదళ్ మళ్ళీ చీలిపోయింది. ప్రముఖ సంఘసేవిక శ్రీ మతి అనితా చౌదరి కుమార్తె కుమారి రమ్యతేజ ఆరంగేట్రం యువకళావాహినివారు నిర్వహించారు.

వివరాలు మళ్ళీవ్రాస్తాను.. అందాకా సెలవు, ప్రేమతో.. మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, ఎం.ఏ., పి.హెచ్.డి, 2-2-647/132 బి. సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, హైదరాబాదు - 500 013, ఫోను (040) 761 4668.

## న్యూయార్క్ పబ్లిక్ లైబ్రరీ-ఫ్లషింగ్‌లో తెలుగు విభాగం

New York Public Library - Flushing లో ప్రప్రథమంగా తెలుగువిభాగం జూలై 24న ఆవిష్కరింపబడింది.. ఆరోజు జరిగిన సభను Mr. Gary Strong, Director, Queens Public Library ప్రారంభించారు. క్వీన్స్‌లో, ముఖ్యంగా ఫ్లషింగ్‌లో చాలామంది వలసదారులున్నారని, వారికి వసతి సౌకర్యాలను చూపి క్రొత్త పరిసరాలకు అలవాటు పడేటట్లు చేయాలనేది వారి కర్తవ్యమని, అందులో భాగంగా ఈ గ్రంథాలయంలో ఈ పుస్తకవిభాగం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. తరువాత Ms. Ruth Hegenburg, Branch Manager, Flushing Branch of Queens Library న్యూయార్క్ లోని తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘ అధ్యక్షురాలు శ్రీ మతి జానకి గొబ్బూరి నుండి 500 డాలర్లు, తెలుగు కళా సమితి అధ్యక్షురాలు డా. శ్రీ మతి జననీ కృష్ణ నుండి 500 డాలర్లు, వేమూరి చంద్రావతి ట్రస్టు అధినేత ప్రొఫెసర్ వేమూరి వేంకట రామనాధం గారి నుండి 1000 డాలర్ల విరాళాలనందుకుని, వారిని జ్ఞాపికి ద్వారా సత్కరించారు. ఆ వెనుక తెలుగుజ్యోతి సంపాదకులు డా. కిడాంబి రఘునాథ్ తెలుగు మాట్లాడేవారు ప్రపంచంలో సుమారు 80 మిలియన్లు వున్నారని, అమెరికాలో సుమారు 50,000 మంది, న్యూయార్క్ త్రైరాష్ట్రాలలో 5,000 వరకూ వున్నారని చెప్పారు. తెలుగు భాష క్రీస్తుపూర్వం 300 నాటినుండి ఉన్నదనియు, ఇటాలియన్ భాషలోలాగా పదాలు అచ్చులతో ముగిస్తాయనీ, కర్ణాటక సంగీతం ఎక్కువభాగం తెలుగుభాషలో ఉండడం వల్ల, ఈ భాషను Italian of the East అన్నారనీ చెప్పారు. ముందుగా ఈ పుస్తకవిభాగం ఆలోచన, ప్రొఫెసర్ బి.వి.ఎల్. నారాయణరావు గారికి తట్టిందని, ఆ తరువాత అక్కడ Resource Center లో పనిచేస్తున్న శ్రీ మతి ఉష పోపూరి పూనుకుని, Director of Queens Library Foundation, Mr. Stanley Gormish గారి ప్రోత్సాహంతో స్థానిక తెలుగు సంఘాలను సంప్రదించి ఎంతో శ్రమతో ఈ నాటికి ఈ పుస్తకవిభాగ స్థాపనకు తోడ్పడ్డారని ఆమెకు తెలుగు ప్రజలెంతో ఋణపడి వున్నారని తెలిపారు. అదేకాకుండా 2500 డాలర్లు అనామధేయ గుప్తదానం కూడా తీసుకరాగలిగారని తెలిపారు. ఆమెకు సహాయంగా డా. శ్రీనివాసరావు, డా. వసుంధర కలశపూడ, డా. అప్పాజోస్యుల సత్యనారాయణ, డా. కే.వి.ఆర్ చారి, స్థానిక తెలుగు సంఘాల కార్యవర్గసభ్యులు, ఇతరులు పుస్తక సేకరణకు ఎంతో సహకరించారని తెలిపారు.

ఆ తరువాత జరిగిన సాంస్కృతిక కార్యక్రమం ఎంతో శ్రీ ప్రశాంత్ కొచ్చెర్లకోట నిర్వహణలో అద్భుతంగా జరిగింది. ముందుగా, శ్రీ మతులు ప్రభా రఘునాథ్, ఉష కిడాంబి, ఉష సాతలూరి, నిర్మల కొచ్చెర్లకోట, లలిత వాసా ల లలిత సంగీత కార్యక్రమంలో (శ్రీ మతి కల్పకం కొత్తమాసు వీణ చి. శశి మీనన్ తబలా) తెలుగుభాష సొగసులను తెలుపుతూ లలితగీతాలను ఆలాపించారు. ఆ తరువాత వీణపై శ్రీ మతి లీలా రామనాధం కృతులను ఆలాపించారు. వారికి శ్రీ మతి సుజాత భాగవతులగాత్రసహకారాన్ని అందించారు. ఆ తరువాత అనితా రెడ్డి, అర్చనా రావు, నందిని వెంకటేశ్వరన్, ప్రవీణ తాతినేని, శిల్ప రెడ్డి, రేఖా పద్మనాభన్ జానపదనృత్యాలను ప్రదర్శించారు. ఆ వెనుక వారి గురువు శ్రీ మతి సాధనా పరంజి కూచిపూడినృత్యంలోని కృష్ణలీలాతరంగ నృత్యం చేశారు. ఆ వెనుక శ్రీ శశిమీనన్ తబలాపై విన్యాసాలు చేశారు. శ్రీ మతి ఉష పోపూరి వందనసమర్పణతో సభ ముగిసింది.

త్రైరాష్ట్రాలలో ఉన్న తెలుగువారికి, ముందుతరాలవారికి అందుబాటులో తెలుగు సంస్కృతి, భాష, సారస్వతాలను గురించిన పుస్తకాలను , వీడియోలు, ఆడియోలు ఉంటవి. మీరందరూ ఈ తెలుగువిభాగ అభివృద్ధికి తోడ్పడగలరని, అక్కడి వసతులను ఉపయోగించుకోగలరని ఆశిస్తున్నాము. మీ ధన, వస్తు సహాయం అవసరం. ముఖ్యంగా తెలుగు పుస్తకాలు, వాటి ఇంగ్లీషు తర్జుమాలు తటస్థపడడం సంభవిస్తే వెంటనే సేకరించి గ్రంథాలయములో చేర్చమని ప్రార్థిస్తున్నాము. మీ సలహాలు కూడా అవసరం......... □

**PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 15 YEARS**

# DR. VIJAYA RADHAKRISHNA MD. FAAP

**Board Certified Pediatrician and Associate Professor Of Pediatrics at UMDNJ**

**Actively teaching medical, PA students and Pediatric residents**

**Children with disorders including asthma, hyperactivity and attention deficits, childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offering online telephone advice during office hours. Also provide Free Prenatal pediatric counseling for expectant parents.**

Dr. VAIDEHI JONNA HAS SPECIAL TRAINING IN ADOLESECENT GYNECOLOGY

*Dedicated & Experienced Associates*

**DR. KALPANA REDDY KONDA, DR. VAIDEHI JONNA**
**&**
**DR. RAVI CHENNAPRAGADA**

*Admission Privileges as Senior Pediatrician at Four Hospitals*

| | |
|---|---|
| **NEW BRUNSWICK:** | **RWJH AND ST PETER'S UNIVERSITY HOSPITALS** |
| **EDISON:** | **JOHN F KENNEDY MEDICAL CENTER** |
| **PLAINFIELD :** | **MUHLENBERG REGIONAL MEDICAL CENTER** |

*We Accept Over 20 Health Care Insurance Plans*
*Two Fully Modernized Offices with State of Art Diagnostic Equipment and Computers*

**155 Stelton Road**
**Piscataway, NJ 08854**

**(732) 752-8442**

**2 D Auer Court**
**Willamsburg Commons**
**East Brunswick NJ 08816**
**(732) 390 -7552**

*Monday - Saturday (Day and evening Hours), Separate waiting Room for sick and well care*
*Best of all we communicate in Indian languages*

# నిత్యం వెలిగేది సనాతన ధర్మం



సద్గురు శ్రీ కె. శివానందమూర్తి గారు

సనాతన ధర్మములో నుంచి పుట్టిన స్మృతిబద్ధమైనటువంటి ఒక మతం వర్ణాశ్రమ ధర్మాన్ని ప్రాతిపదికగా తీసుకుని కొంతకాలం ప్రజా జీవితాన్ని శాసించింది. ఈ మతము యొక్క మనుగడ కొన్ని శతాబ్దాలు గడిచేటప్పటికి సమాజం అంటే ప్రజా బాహుళ్యం పెరిగి ఆటవిక జాతులు నాగరికులై సమాజములోని దళిత వర్గాలు నాగరికులై కాలక్రమేణా మార్పులు వచ్చేసరికి వర్ణాశ్రమ ధర్మము ప్రాతిపదికగా వున్న మతము యొక్క నిబంధనల దృష్ట్యా అస్తవ్యస్తమైనది. ఇది చరిత్రలో సహజమే. సమాజములో ప్రతి వర్గము ఒక తరము నుంచి మరొక తరానికి వెళ్ళేటప్పటికి కొంత ప్రగతి సాధించి దారిద్ర్యము నుంచి స్వయం సమృద్ధికి, అవిద్య నుంచి విద్యకు, అనాగరికత నుంచి నాగరిక జీవనానికి, నిరక్షరాస్యత నుంచి అక్షరాస్యతకు ముందడుగు వేసి అభివృద్ధి సాధించుకోవడము మానవ సహజమే కాక ఎంతో అవసరం కూడాను. ఇదంతా లౌకిక జీవన విషయం మాత్రమే. ఇలా జరుగుతున్న కాలంలో ఒకనాటి ధర్మసూత్రాలకు ప్రాణతుల్యమైన పరలోక చింతన, ఆధ్యాత్మిక భావన ఇవి మాత్రము ఈ లౌకిక జీవన ప్రగతిలో వెనుకబడతాయి. ఇది గమనిస్తే ధార్మికంగా వెనుకబడుతున్న ఒక దేశ ప్రజ లౌకికంగా ముందడుగు వేస్తుంది. సనాతన ధర్మము, ఆ తరువాత, అందులోంచి పుట్టిన వేదమతానుసారియైన స్మృతి మతము ఇవన్నీ ఏ మూల సూత్రాన్ని దృక్పథంలో పెట్టుకున్నాయో వాటికి లౌకిక భౌతికమైన ప్రగతిని సమృద్ధిని కోరే సమాజము యొక్క దృక్పథానికి భేదము ఉండి తీరుతుంది. ఇలా కొంతకాలము గడుపవలసినదే. సనాతన ధర్మములో ఉండే సమాజములోని అసమానత్వం అంతరించి సమానత్వము సాధించిన ఈ నవ సమాజములో పూర్వపు ఆధ్యాత్మిక విలువలు, ధార్మిక ప్రవృత్తి క్రమంగా క్షీణించక తప్పదు. అయితే ప్రశ్న ఏమిటంటే, పూర్వపు ధార్మిక ప్రవృత్తిలో లౌకికమైన అసమానత్వం, అంతస్తులు తప్పవా? అలా అయితే ఈ లోకములో నేటి మనుగడలోనే సమృద్ధి, సమత్వము, సాంఘిక న్యాయము ఇవే ప్రధానమనుకునే నవీన యుగములో పార లౌకిక దృష్టి, ఆధ్యాత్మికత లుప్తం కావలసినదన్న మాటేనా? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాలంటే నాటి సమాజంలో పార లౌకిక ధర్మాన్ని దృష్టిలో పెట్టుకుని సమాజాన్ని హెచ్చు తగ్గులుగా విభాగము చేసిన వ్యవస్థ నాటి కాలమాన పరిస్థితులకు మాత్రమే అన్వయిస్తుందని, అది అన్ని కాలాలకు ఒక తప్పనిసరి శాసనం కాదని గోచరిస్తుంది. అంటే కొంతకాలానికి తప్పనిసరిగా ఏర్పడబోతున్న సమ సమాజము కూడా పార లౌకిక, ఆధ్యాత్మిక తత్వాలతో నూతన లౌకిక జీవన విధానముతో సమన్వయం పొందవచ్చునన్నమాట.

పూర్వకాలపు సమాజములో, నిష్పక్షపాతముగా పరిశీలిస్తే, భౌతికమైన సంపద, అధికారము, భోగాలు ఇవన్నీ బ్రాహ్మణుని యొక్క పార లౌకిక దృష్టికి విరోధులుగా భావించబడ్డాయి. అతడి జీవన విధానాన్ని శాసించిన స్మృతులు అతడికి తప్పనిసరిగా గౌరవనీయతను శాసించటం, ఇతర వర్గాలు అతడిని గౌరవించి తీరవలెనని శాసించడం, ఆ స్మృతుల యొక్క తాత్పర్యమని తెలుస్తున్నది. ఈ గౌరవనీయతలో భోగభాగ్యాలూ లేవు, ఆర్థిక, రాజకీయ అధికారాలూ లేవు. ఈ వ్యవస్థ ఎంత శిథిలమైనప్పటికీ కూడ, బ్రాహ్మణత్వములోని అవశేషాలు ఏ కొద్దిగా అక్కడక్కడ మిగిలి ఉన్నా మొన్న మొన్నటి నుంచి నేటి వరకూ కూడ, అది గౌరవాన్ని పొందుతూనే ఉన్నది. బహుశా ప్రపంచ చరిత్రలో రాజ్యాధికారము, ఆయుధ బలాలు, ఎట్టి లౌకిక బల సంపదలు లేకుండా, కేవల ధార్మిక జీవనము, గుణసంపద, విజ్ఞానము మాత్రమే స్వాధీనము చేసుకున్న ఒక వర్గము భారతదేశమంత పెద్ద సమాజాన్ని శాసించి గౌరవము పొందడం మరెక్కడా కనపడదు. రోము నగరం ఒకనాడు ప్రపంచాన్ని శాసించింది. అంటే కేవలం భుజబలముతో మాత్రమే. ఒక్క ఆయుధమైనా లేని బ్రాహ్మణ జాతి కొన్నివేల సంవత్సరాలు జాతిని కనుసన్నలలో శాసించింది. ఇది ఐతిహాసిక సత్యమేగాక చిత్రము కూడా! ఎన్ని రాజకీయ పరిణామాలు మార్పులు సంభవించినా, నేటి సామాన్య భారతీయుడు గుణాన్ని, ఉత్తమ నైతిక జీవనాన్ని లక్షణాలు ఎవరి వద్ద నున్నా దానికి పాదాక్రాంతుడవటం అతని సహజ స్వభావం. ఆ విధంగా చూస్తే వర్ణ వ్యవస్థకు క్షీణదశ ప్రారంభించి సుమారు 25 శతాబ్దాలు అయితే ఈ కాలములో భారతదేశములో బ్రాహ్మణులు కాని బ్రాహ్మణులు వందలాది మహాత్ములు తమ ఉత్తమ జీవనములో పరిశుద్ధమైన కరుణ, త్యాగము, దైవభక్తి, ప్రజలపైన కల్మషము లేని ప్రేమ మొదలైన జీవనములో జగత్పూజ్యులై భారతీయ సమాజానికి ధృవతారకలై నిలిచిపోయారు. దక్షిణ దేశములోని అనేక మంది ఆళ్వార్లు, నాయనార్లు, ఉత్తర భారతంలోని అనేక మంది భక్తులు, చివరకు కబీరు మొదలైన మతాంతరులు కూడ భారత సంస్కృతిలోని ఆధ్యాత్మికతతో కూడిన సామాజిక దృష్టిని అవలంబించి పూజ్యత పొందుతున్నారు. వేద శాస్త్ర పండితులకు, బ్రాహ్మణ కులానికి ఒక ప్రక్కన గౌరవాన్ని ఇచ్చిన ఈ సమాజమే ఇటువంటి మహాత్ములకు పూజ చేసింది. సత్యము, దయ, శౌచము సంపూర్ణముగా కలిగి యుండటమే బ్రాహ్మణత్వమని మహాభారతములో బోధింపబడింది. అది నేటి యుగములో మనము అక్షరాలా సత్యము కావటము చూశాము. అంటే ఒకనాడు ఈ గుణాలు కలిగిన బ్రాహ్మణులు అనేక మంది సమాజములో ఉన్నపుడు, వాళ్ళని నాటి సమాజము భూమిపైన నడిచే దేవతలుగా భావించినదంటే, దానికి రుజావు మనము నేడు చూస్తున్నాము. అంటే ఎన్ని మార్పులు వచ్చినా, సామాన్య ప్రజలలో సనాతన భారతీయత నశించలేదని. ఇది భారతీయుల భవిష్యత్తుకు ఎంతో ఆశాజనకము మాత్రమేగాక, సనాతన ధర్మము నశించేది కాదని రుజావు చేసే పరమ సత్యము. లౌకికమైన సిరిసంపదలు శాశ్వతమనుకునే అజ్ఞానము అనేక ఇతర జాతుల యొక్క సంపర్కము వలన మన దేశములో వ్యాపించిన ఒకానొక రోగము. ఇది కొందరిని ఆవేశించింది. అలాంటి వారిని ఆశ్రయించేటందుకు కొన్ని వేల మంది ఉండవచ్చు కాని సమాజం మొత్తము నిస్సహాయతతో వాళ్ళని చూసినా, అసహ్యించుకుంటూనే ఉంది. శాసనాలు, న్యాయస్థానాలు వాళ్ళని ఏ విధముగాను శిక్షించలేకపోవచ్చు. అంత మాత్రము చేత సమాజమంతా భ్రష్టమైనదనీ, ధర్మం నశించిందనీ భావించరాదు. మన దేశం వెయ్యి సంవత్సరాలకు పైగా విదేశీయుల దాడులకు గురి కావటమే కాక, వారి మతద్వేషానికి గురికావడం ప్రపంచ చరిత్రలో విశేషం. ఆ కారణంచేత అపరిమితమైన విధ్వంసకాండ జరగడం, లక్షలాది ప్రజలు బలవంతముగా ఇతర మతాలలోనికి చేర్చబడటము దీని ప్రభావము చేత మన ధర్మానికి తీవ్రమైన గాయాలు తగలడం మనకు తెలుసు. బలవంతముగా చేర్చబడ్డప్పటికీ కూడా తమ పోగొట్టుకున్న తమ తండ్రి తాతల మతాన్ని తాము ద్వేషించడం అందువల్ల ఈ ధర్మానికి మతపరమైన అంతశ్శత్రువులు పెరిగిపోవడం మనము చూస్తున్నాము. ఇదంతా కాలము, చరిత్ర, వీటియొక్క ప్రభావం మాత్రమే. ఇంత జరిగినప్పటికీ, తొంభై తొమ్మిది శాతం హిందువుల సమాజములో, ఉత్తమ గుణాలకు నేడు కూడా గౌరవం లభించడం, సనాతన ధర్మము యొక్క నిత్యత్వాన్ని సూచిస్తుంది. ఇది నిత్య సత్యమైన సనాతన ధర్మము యొక్క స్వరూప స్వభావాలు తెలుసుకోవడం, దానిని నేటి తరాలలోను, భావితరాలలోను బలముగా పునః ప్రతిష్ఠ చేసుకోవడము మన పవిత్ర కర్తవ్యము.

(ఆంధ్రభూమి సౌజన్యంతో)

# VENKAIAH DAMA MS. CLU. ChFC

## INSURANCE, PENSION & ESTATE PLANNING

143-02 45TH AVENUE **(HINDU TEMPLE BLOCK)** FLUSHING, NY 11355
Phone: (718) 762 7173 & 886 4077 Fax: (718) 359 7384

LOW COST LEVEL PREMIUM TERM
NO COST PERMANENT INSURANCE
SHORT PAY LIFE
SECOND TO DIE INSURANCES
DISABILITY INCOME
EDUCATIONAL PLANS

OVERHEAD EXP. PLANS
FIXED ANNUITIES
VARIABLE ANNUITIES
PENSION PLANS
IRA & KEOGH PLANS
PROFIT SHARING & 401 K PLANS



**500,000 Level Premium Term Insurance**

| | 10 yr. Level | | 20 yr. Level | |
|---|---|---|---|---|
| | **Male** | **Female** | **Male** | **Female** |
| 20 | 339 | 264 | 374 | 299 |
| 30 | 349 | 269 | 399 | 319 |
| 40 | 574 | 499 | 744 | 649 |
| 50 | 1064 | 839 | 1429 | 1164 |

**Low Premium Permanent Insurance**

**200,000 Insurance**

| | Yrly. Prem. | | Yrs. Payable | | | | Cash Value | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | 20 yrs. | | Age 65 | |
| | **Male-Female** | | **Male-Female** | | **Male-Female** | | **Male-Female** | |
| 20 | 1656 | 1410 | 13 | 12 | 40880 | 34460 | 277000 | 245700 |
| 30 | 2218 | 1870 | 12 | 12 | 58550 | 49290 | 180600 | 150690 |
| 40 | 3282 | 2684 | 10 | 11 | 71370 | 62800 | 101900 | 89750 |
| 50 | 4848 | 3798 | 10 | 11 | 96340 | 85270 | *96340 | *85270 |

*@ 70

Premiums and results are for those in good health & Non-smokers.

Northwestern Mutual Life®

The Quiet Company

# తుఫాను

— సలీం

తెలుగు కళా సమితి (న్యూజెర్సీ) రాజాలక్ష్మి ఫౌండేషన్ (మద్రాసు) ఆంధ్యజ్యోతి సచిత్ర వార పత్రిక సంయుక్తంగా నిర్వహించిన కథల పోటీ (1997)లో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ.

**బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం తుఫానుగా మారి, తీరం దాటే ముందు పెనుతుఫానుగా రూపుదాల్చి, విరుచుకు పడింది. ప్రకృతి తన ప్రళయ భీకరరూపంలో విలయతాండవం చేసింది. ఆ ప్రచండానిలానికి వూళ్లకు వూళ్లే తుడిచి పెట్టుకుపోయాయి. ఎటు చూసినా శవాల గుట్టలు ఏ వైపు విన్నా జీవచ్ఛవాల వేదనలూ - రోదనలూ....**

రాయన్న మనసులో సన్నగా ప్రారంభమైన అలజడి, వడి వడిగా పెరిగి – ఉధృతమై – వాయుగుండంగా మారింది.

గోడకూలి, ఓబులేసు వాళ్లమ్మ చచ్చిపోయిందని తెలిసి – పరామర్శించటానికి వెళ్లిన రాయన్న – తిరిగొచ్చేప్పటికి సంక్షుభిత సంద్రంలా ఉన్నాడు.

లక్షరూపాయలు! లక్ష!! వెయ్యి వంద రూపాయల నోట్లు....అమ్మో! అంత డబ్బు తల్చుకోగానే రాయన్నకు మైకం కమ్మినట్లయింది.

ఓబులేసుకు పట్టిన అదృష్టాన్ని తల్చుకుంటే, గుండె ఈర్ష్యతో మండిపోతోంది. లక్షరూపాయలు...ఏం చేసుకుంటాడు? ముగ్గురూ మగపిల్లలే...చావుక్కూడా ఎంతటి నిర్దయో! తనకిద్దరు ఆడపిల్లలు...పెళ్లికెదిగి ఉన్నారు. ఆ లక్ష రూపాయలు తనకే ఉంటే....వాళ్లిద్దరి పెళ్లిళ్ళూ చేసి విశ్రాంతగా ఉండేవాడు కదా.....

ఆకాశం మీంచి వులిహోర పొట్లాలతో పాటు, చనిపోయిన వ్యక్తుల కుటుంబాలకు లక్షరూపాయల పరిహారం కూడా ప్రకటించింది రాష్ట్రప్రభుత్వం. లక్ష రూపాయలు....రాయన్న కళ్లనిండా నోట్ల కట్టలు... కట్టలు....ఈ జన్మలో తను అంత డబ్బు చూడగలడా....తనూ, భార్యా, ఇద్దరు కూతుళ్లూ రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడినా, ఆ వచ్చే కూలి పొట్టకూటికే సరిపోవటంలేదు. మరి లక్ష రూపాయలు రావాలంటే....ఏదేవుడో ప్రత్యక్షమై వరమిస్తే తప్ప... .ఏతుఫానో తనింట్లో శవమై తేలితే తప్ప...జరగదు.

రాయన్న మనసులో నిరాశ.....నివ్వగుండంలా మండుతూ..చావు కూడా వరం కావటం అంటే ఇదేనేమో. అందుకే ఎంతవెదకినా ఓబులేసు ఇంట్లో ఎవరి మొహంలోనూ విషాదం కన్పించలేదు. లక్ష రూపాయలంటే మాటలా....తమ మట్టి బ్రతుకుల్లో మన్నూ, మశానం తప్ప మణులూ, మాణిక్యాలూ దొరుకుతాయన్న వూహ కల్లో కూడా రాదు.

పరామర్శించటానికి వెళ్లిన వాళ్లలో కొంతమంది ఉండబట్టలేక అనేశారు కూడా – "ఓబులేసుకూ దస తిరిగింది. ముసల్దిపోతూ పోతూ అదురుష్టం తెచ్చిపెట్టింది. దాన్ని కనీ, పెంచీ, సచ్చిపోతూ కూడా లచ్చ రూపాయలు వాబం సేసింది. పదేలు ఇల్లు బాగు సేసుకోడానికి కర్సయినా మిగిల్న సొమ్ము బ్యాంకులో ఏసుకుంటే, బతికినన్నాల్లు కాల్మీద కాలేసుకుని బతకొచ్చు"అని.

రాయన్న మనసులో ఏర్పడిన వాయుగుండం, ఇప్పుడు బలపడి తుఫానుగా మారింది.

ఓబులేసు తల్లికి అరవై ఆరేళ్లుంటాయి. ఆగోడ కూలి ముసిల్దాని మీద పడకుండా ఉంటే మరో యేడు బతికేదేమో – గుడ్డి కన్ను మూసినా ఒక్కటే, తెరిచినా ఒక్కటే అన్నట్టు అది ఒకేడు బతికినా, పదేళ్లు బతికినా ఉద్ధరించేదేం ఉంది కాబట్టి.....ముసిల్ది ఎంత చక్కటి సమయం చూసుకుని పోయిందో..తంతే గారెల బుట్టలో పడ్డట్టు – చచ్చి లక్షరూపాయల్ని వరంలా కుమ్మరించింది.

రాయన్నకు జీవితం మీద విరక్తి కలిగింది. బతికి తన వాళ్ల జీవితాల్ని బాగుపర్చలేనప్పుడు, చచ్చి లాభం చేకూర్చటం మంచిదనిపించింది. కానీ, వచ్చిన అవకాశం చేజారిపోయింది.

రాయన్నకు పిచ్చిపట్టినట్లుంది. విసుగ్గా...చిరాగ్గా...అన్నం సయించడం లేదు. కునుకు పట్టడంలేదు. కన్పించని ఆ దేవుడి మీద వెర్రికోపం వస్తోంది. ఎంతటి పక్షపాతం! డబ్బులు ఎవరికయితే అవసరం లేదో, వాళ్ల దోసిట్లోనే గుప్పిటలు విప్పి మరీ కుమ్మరిస్తాడు. అనాది నుండీ దోసిలి ఒగ్గి నిలబడిన తమలాంటి వాళ్లకు మొండి చేయి చూపిస్తాడు.

పెళ్లికెదిగిన తన ఇద్దరు కూతుళ్లను తల్చుకోగానే దిగులు సుడిగాలిలా జడివానలా రాయన్నను ముంచేసింది.

* * *

సుబ్బన్నకు డెబ్బైయేళ్ళుంటాయి. ఎండనకా, వాననకా కష్టించిన శరీరం ఇప్పటికీ ఆరోగ్యంగా, దృఢంగా వుంది. ఓబులేసు తల్లీ, సుబ్బన్న భార్యా దాదాపు ఒకేసారి కాపురానికొచ్చారు. ఇద్దరూ చాలా స్నేహంగా వుండేవారు. ఓబులేసు తల్లి మరణంతో– తన భార్య జ్ఞాపకాలు సుబ్బన్న మనసుని కుదిపేశాయి.

నలుగురు పిల్లలు వుట్టి పోయాక ఆ పేరు పెట్టినందుకో ఏమో రాయన్న బతికాడు. అందుకే రాయన్న అంటే తన భార్యకు ప్రాణం– తనకు అంతు[illegible] వాత్సల్యం.

రాయన్న మనసు కొద్దిగా నొచ్చుకుందని తెలిసినా– [illegible]న తండ్రి హృదయం తట్టుకోలేదు. ఓబులేసుని పరామర్శించడానికి వెళ్లివచ్చినప్పటినుంచి రాయన్న అదోలా వుండడం తను గమనిస్తూనే వున్నాడు. రాయన్న కష్టాలూ.. కన్నీళ్ళూ.. అవసరాలు అన్నీ తనకు తెలుసు. ఓబులేసుకు లక్ష రూపాయలు వచ్చిన విషయం తలచుకుని తన కొడుకు మథనపడడం తను చూస్తూనే వున్నాడు.

రాయన్న ఈ మధ్య చీటికి మాటికి పెళ్ళాన్ని కసురుకుంటున్నారు. అరికె అవసరాలు గుర్తొచ్చినప్పడల్లా "మొన్నటి తుపాన్లో నేను సచ్చినా బాగుండేది. నీకు లచ్చ రూపాయలు వచ్చేవి. కూతుళ్లకు పెళ్లి సేయలేని ఈ ఎదవ బతుకు బతికేకన్నా, సచ్చి వుంటే వీల్లకి లచ్చనంగా లగ్గాలు జరిగుండేవి" అవడం సుబ్బన్నలో ఏవో తెలీని భయాలకు తావు కల్పిస్తోంది. డబ్బు వ్యామోహంలో పడి తన కొడుకు ప్రాణాల్ని పణంగా పెట్టాలని యోచించడం లేదు కదా!

సుబ్బన్నకు గుండె పిండేసినట్టయింది. నిండా యాభయి కూడా నిండని తన కొడుకు ఎందుకు చావాలి? జీవితాన్ని పరిపూర్ణంగా అనుభవించి, పండిపోయిన తను రాలిపోయి వుంటే బావుండేది. తను అంతగా ప్రేమించే తన కొడుక్కి ఏమివ్వగలిగాడు– వారసత్వంగా పేదరికం తప్ప. ఓబులేసు

తల్లిలా, తను కూడా ఆ తుపానులో చచ్చిపోయి వుంటే, తన కొడుక్కి లక్ష రూపాయలు వచ్చి వుండేవి. ప్చ్! ఆ అవకాశం లేదిపుడు. మరలా రాదు.

ఆరోగ్యంగా వుండే తన శరీరాన్ని చూసుకుని ఇన్నాళ్ళూ గర్వపడిన సుబ్బన్న కిపుడే విచారాన్ని కల్గిస్తోంది. ఇంకా ఎన్నాళ్ళిలా బ్రతికి కొడుక్కి భారం కావాలి? కూలి కెళ్తానంటే "ఈ ముసిల్తనంలో నీకెందుకయ్యా కష్టం" అని ప్రేమగా అడ్డుపడే రాయన్న.. సుబ్బన్నకు జీవితం మీద విరక్తి పుట్టింది అతనిలో ఆకారం ఏర్పరచుకుంటూ ఓ కోరిక- జీవితం నుంచి సుదూరంగా వెళ్ళిపోవాలని...

* * *

తుపాను సృష్టించిన బీభత్సం నుంచి ప్రజలు, ప్రభుత్వమూ తేరుకోకముందే- బంగాళాఖాతంలో మరో వాయుగుండం ఏర్పడింది. అది బలపడి, తుపానుగా మారి, కోస్తా తీరాన్ని తాకింది.

మూడ్రోజుల్నుంచీ కుండపోతగా వర్షం కురుస్తోంది. గాలి ప్.. ప్..ప్.. అంటూ కసిగా వీస్తున్న శబ్దం.. రాత్రి పదకొండు గంటలు.. తుపాను ఉధృతికి ప్రాణాలరచేత పట్టుకుని రెండు రాత్రుళ్ళు జాగారం చేసిన రాయన్న భార్యా, పిల్లలూ ఆదమరచి నిద్రపోతున్నారు.

రాయన్నకు నిద్ర రావడం లేదు. మరలి రాదను కున్న అదృష్టదేవత అందెల నాదంలా- తిరిగొచ్చిన వర్షపు చప్పుడు.. ప్రచండ వేగంతో వీస్తున్న గాలి- వింజామర వీవెనలా హాయిగా వుంది. ఓబులేసుని పరామర్శించడానికి వెళ్ళినపుడు ఏర్పడిన తుపాను, ఇపుడు అతని మనసులో వికృతంగా సుళ్ళు తిరుగుతూ, ప్రచండ తుపానుగా మారి అల్లకల్లోలం చేస్తోంది. ఆనాడు నాటుకున్న విషబీజం, నేడు వటవృక్షమై విశృంఖలంగా విస్తరిస్తోంది.

ఎపుడో అతని చిన్నప్పుడు కట్టించిన ఇల్లు. మట్టితో కట్టిన ఎత్తైన ఇటుక గోడలు.. పైన తాటాకులు కప్పిన ఇల్లు. సుబ్బన్న పడుకునే మంచానికి ఆను కుని వున్న గోడ కవతల ఇళ్ళు లేవు. అంతా ఖాళీ ప్రదేశం. అందుకే క్రితంసారి వచ్చిన తుపానుకు ఆ గోడ బాగా దెబ్బతింది. మట్టంతా కొట్టుకుపోయి- ఇటుకలు బైటికి వచ్చి శిథిలంలా కనిపిస్తోంది. మరో గోడ కానుకుని రాయన్న భార్యా- పిల్లలూ పడుకుని వున్నారు. ఆవైపు చుట్టూ కమ్ముకున్నట్టు ఇళ్ళుండడం మూలాన ఆ గోడ ఇంకా బలంగానే వుంది.

రాయన్న మనసులో క్రూరత్వం కోరలు సాచి నర్తిస్తోంది. కళ్ళనిండా నోట్లకట్టలు కనిపిస్తున్నాయి. లక్ష రూపాయలు.. మెదడు కుదుళ్ళలో మొలచిన రూపాయల నోట్ల చెట్లు.. అశాంతి.. అసహనం.. అంత జీర్ణావస్థలో వున్న ఆవైపు గోడ ఇంకా కూలదేం? మరమ్మతులు చేయిద్దామనుకునేలోపలే మరో తుపాను రావడం తన అదృష్టం. మూడ్రోజులనుంచి దేవుణ్ణి వేడుకుంటున్నాడు ఆ గోడ పడాలని.

రాయన్నలో ఓ క్షణం పాపభీతి.. అతనికి తండ్రిమీద ప్రేమ వుంది. కానీ తన కూతుర్ల మీద మరింత ప్రేమ వుంది. తన తండ్రికి వయసుడిగిపోయింది... ఎలాగూ ఓ రోజు పోవాల్సిందే కదా.. 'ఎంకన్నసామీ! గోడ కూలితే నీ కొండకొత్తా'నని పదే పదే మొక్కుకుంటున్నాడు. అయినా అటువంటి ఛాయలేమీ కన్పించడం లేదు. తుపాను ఉధృతి తగ్గుతున్నట్టుంది. రేపటికి వర్షం పూర్తిగా తగ్గినా తగ్గవచ్చు.

రాయన్నలో ఉవ్వెత్తున కడలి కెరటంలా ఎగసి పడుతూ- నిరాశ.. ఈసారి అవకాశం జారిపోతే మరలా రాదు. లక్ష రూపాయలు కావాలనుకుంటే మనసు రాయి చేసుకోవాల్సిందే.. ఆ గోడను కాలితో బలంగా తంతే చాలు.. విరుచుకుపడి పోతుంది. క్షణం... తండ్రీకొడుకుల బంధాన్ని మరచి- కళ్ళు మూసుకుని- కాలిని బలంగా విదిలిస్తే.. ఇటుకలు విరిగిపడ్డట్టు నోట్ల కట్టలు ఎగిరొచ్చి తన వొళ్ళో పడ్తాయి. కానీ తన తండ్రి తనను అల్లారుముద్దుగా పెంచిన తండ్రి.. తన సుఖం కోసం వళ్ళు హూనం చేసుకున్న తండ్రి.. రాయన్న మలక మంచంలో అసహనంగా కదిలాడు.

సుబ్బన్నకూ నిద్రపట్టడం లేదు. తుపాను మరలా రాబోతుందని తెలిసినప్పటినుంచి అనంతమైన ఆలోచనలు. జీవితాల్ని తన వాళ్ళకోసం త్యాగం చేసే అవకాశం చాలా కొద్దిమందికి రావచ్చు. కానీ ప్రాణాల్ని త్యాగం చేసే అవకాశం చాలా కొద్ది మందికే వస్తుంది. అటువంటి గొప్ప అవకాశం చేజారిపోయిందనుకుంటే.. దేవుడు కరుణతో మరలా అవకాశాన్ని కల్పించాడు.

తను మంచం వేసుకునే వైపు గోడ బలహీనంగా వుందని.. క్రితం వచ్చిన తుపానుకి బాగా నాని వుందని సుబ్బన్నకు తెలుసు. గట్టిగా కొడితే విరిగి పడిపోతుందని తెలుసు. అందుకే ఈ మూడ్రోజుల నుంచి మంచాన్ని గోడకు మరీ దగ్గరగా జరిపి పడుకుంటున్నాడు. "సామీ నాకు నేను పేనాలు తీసుకుని- పాపం మూటకట్టుకుని పోలేను. నీవిచ్చిన పేనాల్ని నీవే తీసేసుకో" అని దేవుణ్ణి పదే పదే వేడుకుంటున్నాడు. అయినా ఆ దేవుడు కరుణించలేదు. ఆ గోడ పడలేదు. వయసుడిగినా బలంగానే వున్న తన శరీరంలా మొండికేసినట్టు అలానే నిలబడి వుంది.

సుబ్బన్నకు తన చావు ఖరీదు లక్ష రూపాయలని తల్చుకుంటేనే రక్తం కొత్త వూపిరి పోసుకుని ఉరకలేస్తోంది. బతికి వున్నప్పుడు పూచిక పుల్ల విలువ కూడా చేయని తన శరీరం- శవమైనాక... లక్ష రూపాయలు!

తుపాను తగ్గుముఖం పట్టే సూచనలు కనిపిస్తున్నాయి. మూడ్రోజులు ఎదురుచూసినా, తను కోరుకున్నది జరగలేదన్న దిగులు సుబ్బన్నలో... ఏం జరిగినా- ఏం చేసినా ఈ రాత్రే ఆఖరు అవకాశం.

సుబ్బన్న మనసు రాయి చేసుకున్నాడు. ఆత్మహత్య చేసుకున్నందువల్ల పాపం వస్తే వచ్చింది. ఆ లోకంలో తనకేమైనా పర్లేదు. ఈ లోకంలో తన కొడుకూ- అతని సంసారం సుఖంగా వుంటే చాలు. మంచం పక్కన వుంచుకున్న దుడ్డుకర్ర తడిమి చూసుకున్నాడు. దీంతో గోడను బలంగా పొడిస్తే చాలు.. రెండిటుకలు కదిల్తే గోడంతా కుప్పకూలుతుంది. కర్రని చేతిలోకి తీసుకుంటూ 'మన రాయిగాడి కోసమేనే ఇదంతా- నేనూ వత్తున్నా' అనుకున్నాడు భార్యని తల్చుకుంటూ...

తన కొడుకు మంచంలో కదిలిన శబ్దమై- ఆగిపోయాడు. కళ్లు చిట్లించి చూశాడు. రాయన్న లేచి తలుపు తీసుకుని బైటకెళ్తున్నాడు.

ఇంత వర్షంలో విసురుగావీస్తున్న గాలిలో రాయన్న బైటికి ఎందుకు వెళ్ళాడో సుబ్బన్నకో క్షణం అర్థం కాలేదు. లక్ష రూపాయల మీద ఆశ కొద్దీ ఏమైనా అఘాయిత్యం చేసుకోబోతున్నాడేమోనన్న ఆలోచన మరుక్షణం అతన్ని బలంగా తాకింది.

ఓ రెండు నిమిషాలు ఆగి చూశాడు- కొడుకు తిరిగి వస్తాడేమోనని. రాలేదు.. సుబ్బన్న చెవులు రిక్కించి విన్నాడు. వర్షం పడే చప్పుడూ.. బలంగా వీస్తున్న గాలి శబ్దం తప్ప ఏమీ వినిపించలేదు. మరో రెండు నిమిషాలు గడిచినా రాయన్న ఇంటోకి

మిగతా వ పేజీలో

## కంచికి కాదు మంచికి

రాత్రిందివా స్వప్నాలే. రచయిత కాల్పనిక జగత్తుకు ఊపిరులు. కొన్ని అనుభవాలు, మరికొన్ని అనుభూతులే మామూలు మనిషిని రచయితగా చేస్తాయి. అలాంటి ఉత్ప్రేరణ లోంచే నా మొదటి కథ 1980 లో పుట్టింది. తదాదిగా గత పదిహేనేళ్ల నుంచి కథలు రాస్తున్నాను.

శ్రీశ్రీ మరో ప్రపంచపు ఆవేశం, తిలక్ సృష్టించిన అమృతం కురిసిన రాత్రి లోని అనుభూతి, చలం కలం వెనుక ఆక్రోశం, బుచ్చిబాబు మానసిక విశ్లేషణ, ఇవన్నీ నా కథా ప్రయాణ మార్గంలో మజిలీలు. ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా భూభౌతిక శాస్త్రంలో ఎమ్మెస్సీ(టెక్) తీసుకున్నాను. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వపు సంస్థలో ఉద్యోగం. ముప్పై ఆరేళ్ల క్రితం ఒంగోలు దగ్గర ఒక పల్లెటూళ్లో పుట్టుక. ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసం.

'దిద్దుబాటు' దగ్గర ప్రారంభమైన తెలుగు కథ కాలంతో పాటు శైలీ, శిల్పం, సామాజిక స్పృహ, అనేక వాదాలను తనలో ఇముడ్చుకొని, కథ చాలా బలంగా ప్రస్తుతం ఉంది. కథ కంచికి కాకుండా మంచివైపు నడుస్తున్న అత్యుత్తమ కాలంలో, న్యూజెర్సీ తెలుగు కళాసమితి, రాజాలక్ష్మి ఫౌండేషన్ (మద్రాసు), ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక 1997 కథానికల పోటీలో నా కథకు బహుమతి నిచ్చినందుకు న్యాయనిర్ణేతలకు, ఆంధ్రజ్యోతి సంపాదక వర్గానికి నా కృతజ్ఞతలు.

సలీం

## తుఫాను ( వ పేజీ తరువాయి)

రాలేదు. సుబ్బన్నలో అంకురించిన భయం అనూహ్యంగా పెరగసాగింది.

సుబ్బన్న లేచి బైటికెళ్ళగానే ఛెళ్ళున మొహం మీద కొట్టింది జల్లు. కళ్లను చిట్లించి చీకట్లోకి చూశాడు. ఏమీ కనిపించడం లేదు. నడుం పైనుంచి అనాచ్ఛాదితంగా వున్న అతని శరీరాన్ని వర్షపు చినుకులు వాడిగా తాకుతున్నా లెక్కచేయక కదిలి గోడ దగ్గరకెళ్ళాడు. ఓ నిమిషం తరువాత కళ్ళు చీకటికి అలవాటుపడ్డాయి. గాలి బలంగా వెనక్కి నెట్టేస్తోంది. తనను తాను నిలదొక్కుకుంటూ చూశాడు. గోడ దగ్గర లీలగా ఓ ఆకారాన్ని.

రాయన్న అయిదు నిమిషాలనుంచి ఆ గోడ దగ్గర స్తంభంలా నిలబడి వున్నాడు. ఇవుడతని కళ్ళకు లక్ష రూపాయలు– తండ్రి రక్తంతో తడిసి ఎర్రగా కనిపిస్తున్నాయి. కాళ్ళు– బలమైన తాళ్లతో కట్టేసినట్టు.. కదలడం లేదు. తన కూతుళ్ళను తలచుకుని శక్తినంతా కూడదీసుకుని గోడను తన్నబోయి మరలా ఆగిపోయాడు. తన తండ్రి వాత్సల్యం అతన్ని వలయంలా చుట్టుకుంటోంది. మనసుని పాషాణంలా మార్చుకుని ఈసారి ఎలాగయినా సరే గోడను పడగొట్టాలని– కళ్లు మూసుకుని– శ్వాస బలంగా తీసుకున్నాడు. కాలు ఎత్తే లోపల– ఫెళఫెళమంటూ శబ్దం... ఆ 'వెంటనే ధడేల్‌మంటూ గోడ కుప్పలా కూలిపోయింది.

తమ ఇంటి పక్కనున్న చెట్టు కూలుతున్న శబ్దం విన్న సుబ్బన్న వేగంగా కదిలాడు. రాయన్నను వాటేసుకుని బలం కొద్దీ లాగి విసిరేశాడు. ఆ వూపుకు రాయన్న దూరంగా వెళ్ళి పడ్డాడు. చెట్టుగోడ మీద పడి, గోడ కూలిన శబ్దానికి పెద్దగా గగ్గోలు పెడుతూ రాయన్న భార్యాకూతుళ్లు బైటికి పరుగెత్తుకుంటూ వచ్చారు.

జరిగిందేమిటో. అర్థమైన రాయన్న– వెంటనే తేరుకుని లేచి నిలబడ్డాడు. తండ్రి. కన్పించలేదు. అతడి బలహీనమైన మూలుగు మాత్రం విన్పించింది.

తన శరీరంమీద టన్నులకొద్దీ బరువనిపిస్తున్న ఇటుకల్ని తొలగిస్తున్న రాయన్నతో "ఏరా అయ్యా– దెబ్బలేమైనా తగిలాయా– అంత ఏమరుపాటు ప్రమాదం కదరా అయ్యా– ఓ ఛనం ఆలీసెం అయివుంటే ఎంత గోరం జరిగుండేది" అన్నాడు సుబ్బన్న. చివరి శ్వాస వదులుతూ.

రాయన్నలో పశ్చాత్తాపం– పెనుతుఫానులా విరుచుకుపడుతూ. తన తండ్రి శరీరాన్ని చుట్టేసుకుని భోరున రోదిస్తున్న రాయన్న సంక్షుభిత సంద్రంలా వున్నాడు.

*

"ఇవ్వాళ అయిదవగానే యింటికొచ్చేశారు ఆశ్చర్యంగా వుంది" అంది సుజాత భర్తనుద్దేశిస్తూ
"నాలుగు గంలకి ఏదో ఫైలు చూపిస్తూంటే, బాస్‌కి విపరీతంగా కోపం వచ్చి, నిప్పులు చెరుగుతూ 'గో టు హెల్' అన్నాడు. వచ్చేశాను."

– సి. భరతకుమార్, హైదరాబాదు - 46

## లాస్యరూప

(1)

ఎంత కెత్తుకెదిగావె ఇంతలోనె
అంతులేని ఆనందం నాకు కలిగెనే
నిన్నమొన్న దానవని నేననుకున్నా
కాదు కాదు కానేకాదని నువు చెబుతున్నా ||ఎంత||
పోయిన సంవత్సరం నిన్ను చూచినపుడు
అద్దాల బిడ్డగానె నీవున్నావు
ఇంతలోనె ఇన్నిమాటలెచట నేర్చావు
ఎవరు నేర్పారమ్మ ఇన్ని బుద్ధులు ||ఎంత||
అమ్మ నాన్న విద్యలన్ని అందుకోవాలి
అందరితో ముందుగా నిలిచి ఉండాలి
ఏదేశంలో ఉన్నా ఏలోకంలో ఉన్నా
అమ్మమ్మ నిన్ను చూసి మురిసిపోవాలి ||ఎంత||

(2)

ఈ రోజు లాస్యరూప జన్మదినమండి
దీర్ఘాయు రస్తనుచు దీవించ రారండి ||ఈరోజు||
అఆలు ఇఈలు, ఎబిసిడిలు
ఎన్నెన్నో భాషలు నేర్వాలని
ఎంతెంతో ఎత్తుకు ఎదగాలని
తనవారు తన్నిచూసి మురవాలని
రారండి మీరంత దీవించగ ||ఈరోజు||
సంగీత సాహిత్య నాట్యాలలో
ఎన్నెన్నో కావ్యాలు చదవాలని
ఏవేవో బిరుదులు పొందాలని
ఈరోజు లెన్నెన్నో రావాలని
రారండి మీరంత దీవించగ ||ఈరోజు||

(3)

శంకరా నీకిదే నీరాజనం
భక్తజన భవభంజనం ||శంకరా||
సంకటములను దీర్చువాడా
సకల జన లయకారుడా ||శంకరా||
కాలకూట విషమును నీ కంఠమునందుచినావు
కాలపాశమునుండి మార్కండేయుని కాపాడినావు
కామదహన కరుణతో గైకొను కర్పూర హారతి
నీకిదే జయహారతి ||శంకరా||
మల్లమ్మ భక్తిమెచ్చి ముక్తి నామెకు నొసగినావు
మహిమతో శ్రీశైల మందున మల్లకార్జునడైనావు
మహాకాళీశ్వరుడ ముదముతో గొనుము
ముత్యాల హారతి
నీకిదే శుభహారతి ||శంకరా||

రాజ్యలక్ష్మి నరసింహారావు
అట్లాంటా, జార్జియా

## తెలుగు వెలుగులు - ౧

అదికవిత రాసి అలరారె నన్నయ
తిక్కనార్య పలుకు తీపిలొలుకు
పూర్తిచేసెను గద భారత మ్మెర్రన్న
తెలుగు వెలుగు అవియె తెలుసుకొనవె.

వేముగన్న రుచి వెగటుగా నుండురా!
పెక్కురోగములది పీకివేయు
వేవిధముల కలుషవైరి వేమనయోగి
తెలుగు వెలుగు అవియె తెలుసుకొనవె.

వ్యవహారించుభాష వర్ధిల్లె పృథ్విపై
కందుకూరి గిడుగు కలల పంట
గురుతు గానం రాసె గురజాడ తెలుగులో
తెలుగు వెలుగు అవియె తెలుసుకొవె.

కృష్ణశాస్త్రి కవిత కీర్తినందె భువిని
తెలుగుపదము తీపి తేటకాగ
పదపదమున తేనె పల్లవించె నెలమి
తెలుగువెలుగు అవియె తెలుసుకొనవె.

అభ్యుదయ కవిత్వ మారంభకుండుగా
వాసెకెక్కె యిలను వాస్తవముగ
శ్రీ విడిచెను గాని శ్రీశ్రీ మహాకవి
తెలుగు వెలుగు అవియె తెలుసుకొనవె.

విశ్వనాథ విలువ విద్వత్తు పెంచగా
సంప్రదాయకుండు సాగిపోయె
బహుళ పటిమ జూపె పాళితో జాషువా
తెలుగు వెలుగు అవియె తెలుసుకొనవె.

ఆంధ్రపత్రికవలె ఆంధ్రతేజము బెంచి
ఆంధబాట తానె ఆర్పివేసి
కాశినాథుడనగ కామధేనపువు తెన్గో
తెలుగు వెలుగు అవియె తెలుసుకొనవె

అడవి బాపిరాజు అందెవేసిన చేయి
లేఖనమున చిత్రలేఖనమున
జాలువారగ నది జాబిల్లి వెల్లులా
తెలుగు వెలుగు అవియె తెలుసుకొనవె.

పుట్టపర్తి గొప్ప పుణ్యమూర్తి యనఘు
డాత్మవిదుడు విపుల ఢంకరవము
వినగజేసె తాను విశ్వతాండవముగ
తెలుగు వెలుగు అవియె తెలుసుకొనవె.

సాహ్నవేరునందు శంఖారవమ్ముతో
చేసినారు తెలుగు ఝుండ దీప్తి
యువత కూడ జాతి యశమును పెంచగా
తెలుగు వెలుగు అవియె తెలుసుకొనవె.

.... డా. కాసర్ల రంగారావు
Palоncha, AP

# WORLD CLASS TRAVEL

**A FULL SERVICE TRAVEL AGENCY**

IATA ARC CLIA



**DOMESTIC & INTERNATIONAL AIR TICKETS**

**AMTRAK TICKETS & VACATIONS**

**HOTEL & CAR RESERVATIONS**



GOLF VACATIONS

**VACATION PACKAGES DOMESTIC & WORLD WIDE**

**DREAM CRUISES TO FIT EVERY BUDGET**

SKI PACKAGES



**VISA SERVICES & PASSPORT PHOTOGRAPHS ON PREMISES**

**SPECIAL GROUP RATES**

**INCREDIBLE SPRING BREAK PACKAGES**

**FOR YOUR CONVENIENCE WE ARE OPEN**

| | |
|---|---|
| **MONDAY THROUGH FRIDAY**<br>**9AM – 6PM** | **THURSDAY 9AM-- 8PM**<br>**SATURDAY 8.30AM-3.00PM** |

1329 PRINCE RODGERS AVENUE
(ACROSS BRIDGEWATER COMMONS)
BRIDGEWATER
NEW JERSEY 08807

**PHONE: (908) 722 8300 FAX: (908) 722 1990**

---

ప్రశాంతంగా మీ ప్రయాణం కొనసాగాలంటే, మీ విశ్రాంతి దినాలలో కులాసాగా గడపాలనుకుంటే
మీ ప్రయాణసౌకర్యాల నిమిత్తం మా ఉపాధ్యక్షురాలు శ్రీమతి ప్రేమ రొద్దంను సంప్రదించండి.

0198/1298

# శ్రీకృష్ణ గానతరంగిణి

శ్రీ మతి ద్వారం వి.జె.లక్ష్మి తిరుపతి. A.P.

ధర్మ సంస్థాపన కోసం విశ్వమోహనుని విశ్వరూపం అల్లరి కన్నయ్యగా అవతరించి అమరగణాన్ని, అధర్మపథాన్ని అణగదొక్కి సాధుజనసముద్ధరణ చేసి 'ధర్మోరక్షతి రక్షితః' అని విశ్వానికుపదేశించిన విశ్వాచార్యుడే శ్రీకృష్ణుడు. స్వామి శ్రావణ బహుళాష్టమి పర్వదినాన రోహిణీ నక్షత్రంలో జన్మించాడు.

శ్రీయుతాకారుడు, నందకిశోరుడు, మానినీ చిత్తచోరుడు, నీలమేఘశ్యాముడు, దనుజవైరి, శౌరి ఐన శ్రీకృష్ణుడు ద్వాపరంలో గోపకులోద్భవుడై బాలకృష్ణునిగా పూతనని హతమార్చి, కాళీయుని పడగలపై మరాళనృత్యంలో దర్పాన్ని అణగద్రొక్కాడు. శకటాసురుని మదమణచి కంసుని సంహరించాడు. ఇక మహాభారత యుద్ధంలో ధర్మరథసారథ్యాన్ని చేపట్టి వినాశకర శక్తులను నిర్జించి ధర్మసంస్థాపన చేశాడు. అందుకే కాబోలు స్వయంగా కృష్ణభగవానుడే

'పరిత్రాణాయ సాధూనాం
వినాశాయచ దుష్కృతాం
ధర్మసంస్థాపనార్థాయ
సంభవామి యుగే యుగే' అని వచించాడు.

ఒక ప్రక్క త్రివిక్రముడై శౌర్యపరాక్రమాలు ప్రదర్శిస్తూనే అల్లరి కృష్ణుడిగా నవనీతచోరుడై వ్రేపల్లెలో గోపకాంతల ఇళ్ళల్లో తిరుగాడాడు. యశోదమ్మవద్దకు పోయి మొరపెట్టుకోవడం వినా ఇంకేమీ చేయలేకపోయారా స్త్రీలు. మన్ను తిన్ననాడు మందలించిన యశోదమ్మకు విశ్వమంతా తన నోటిలో చూపి తను సామాన్య శిశువును కానని అంతర్గతంగా తెలియజెప్పాడు. ఆమె తాను సాక్షాత్తూ జగన్నాథునికి తల్లినైనందుకు మురిసిపోయింది.

యవ్వనంలో గోపికామణుల వలువలనపహరించి వారికి పరమార్థపథాన్ని చూపించాడు. ఆ నల్లనయ్య అల్లరికి, ఆగడాలకు, - ఆ విశ్వమూర్తి శౌర్యపరాక్రమాలకు, - ఆ శిఖిపించమౌళి మోహనరూపానికి వ్రేపల్లె మురిసి ముద్దయింది. యమునానది ఆనందపరవశయై నర్తించింది. దేవకీవసుదేవులు, యశోదానందులు పునీతులయ్యారు.

కృష్ణావతారంలో తన అద్భుత లీలలతో విశ్వాన్ని మోహావేశ పరవశుల్ని చేసిన ఆ సమ్మోహనాకారుడి చేష్టల్ని, లీలల్నీ ఎందరో మహానుభావులు రసజ్ఞమనోజ్ఞంగా వర్ణించారు. ఎందరో 'వాగ్గేయకారులు' రాగ రంజితంగా గానం చేశారు. భారతావనిని వెలసిన వివిధ వాగ్గేయకారులు తమ తమ శైలీ విన్యాసంతో సంగీత రసఝరీ ప్రవాహంతో శ్రీకృష్ణుని లీలలను ఏ విధంగా వర్ణిస్తూ గానం చేశారో ప్రస్తావిస్తాను.

'మధురభక్తి' పొంగిపొరలిస్తూ నాయికానాయక భావంలో జయదేవుడు వెలువరించిన 'గీతగోవిందం' సంగీతలోకానికి గొప్పవరం. ఇందులో రాధాకృష్ణుల ప్రణయసౌందర్యాన్ని వర్ణించే పాటలు 'అష్టపదుల'నే పేరుతో జనబాహుళ్యంలో మిక్కిలి ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. ఈ అష్టపదులు నేటికీ కర్ణాటక, హిందుస్థానీ సంగీత, నృత్య సంప్రదాయాల్లో కూడా సమానస్థాయిలో వెలుగొందుతూండడం ఎంత గణనీయం :

'పశ్యతి దిశి దిశి రహశి భవంతం
త్వదధర మధుర మధూనిపిబంతం
నాథహరే జగన్నాథహరే
సీదతి రాధావాసగృహే' - 'పశ్యతి దిశి దిశి' - ఆది

చందన చర్చిత నీలకళేబర పీతవసన వనమాలీ
కేళిచలన్మణి కుండల మండిత గండయుగస్మితశాలీ
హరి రిహ ముగ్ధవధూనికరే విలాసిని విలసిత కేళిపరే
కరతల తాళతరళవల యావళికలితకలస్వనవంశే
రాసరసే సహనృత్యపరాహరిణా యువతిః ప్రశంశసే 'హరిరిహ'
- ఆది

తెలుగులో ప్రథమ వాగ్గేయకారుడు, తన మధురభక్తిభావంతో, వేదాంతతత్త్వంతో తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని 32వేల సంకీర్తనలతో అర్చించిన సంకీర్తనాచార్యుడు, పదకవితాపితామహుడు ఐన అన్నమాచార్యుడు శ్రీకృష్ణుణ్ణి 'నవరత్నాల'తో వర్ణించిన ఈ సంకీర్తన చూడండి.

ముద్దుగారే యశోద ముంగిట ముత్యము వీడు
తిద్దరాని మహిమల దేవకీసుతుడు ॥

చ 1॥ అంతనింత గొల్లెతల అరచేతి మాణికము
పంతమాడే కంసుని పాలి వజ్రము
కాంతుల మూడులోకాల గరుడ పచ్చబూస
చెంతలమాలోనున్న చిన్నికృష్ణుడు ॥

చ 2॥ రతికేళి రుక్మిణికి రంగుమోవి పవడము
క్షితి గోవర్ధనపు గోమేధికము
సతమై శంఖచక్రాల కందువ వైఢూర్యము
గతియై మమ్ముగాచే కమలాక్షుడు ॥

చ 3॥ కాళింగుని తలలపై గప్పిన పుష్యరాగము
యేలేటి శ్రీవేంకటాద్రి యింద్రనీలము
పాలజలనిధిలోన బాయని దివ్యరత్నము
బాలునివలె దిరిగే పద్మనాభుడు ॥

నవనీతచోరుడైన శ్రీకృష్ణుణ్ణి వర్ణిస్తూ అన్నమయ్య గానం చేసిన ఇంకొక సంకీర్తన :

ప ॥ ఇట్టి ముద్దులాడి బాలుడేడవాడు వాని
బట్టితెచ్చి పొట్టనిండ పాలుపోయరే ॥

చ 1॥ గామిడై పారితెంచి కాగెటి వెన్నలలోన
చేమపూవు కడియాల చేయివెట్టి
చీమగుట్టెనని తన చెక్కిట గన్నీరు జార
వేమరు వాపోయె వాని వెడ్డువెట్టరే ॥

ముచ్చువలె వచ్చి తన ముంగమురువుల చేయి
తచ్చేటి పెరుగులోన దగబెట్టి
నొచ్చెనని చేయిదీసి నోరనెల్ల జొల్లుగార
వొచ్చెలి వాపోవువాని నూరడించరే ॥

రామభక్తి సామ్రాజ్యమేలిన సద్గురు శ్రీత్యాగరాజస్వామి 'నౌకా చరిత్రం' అనే సంగీతనాటకాన్ని పూర్తిగా శ్రీకృష్ణుని పరంగా రచించారు. ఇందులో కృష్ణుడు గోపికలతో కలసి నౌకాక్రీడను సాగించిన విధం శృంగారరసబంధురమై అలరిస్తుంది. నిజమైన భక్తులకు 'రామ - కృష్ణ' భేదం లేదని తెలియజెప్తాయి ఇటువంటి రచనలు. శ్రీకృష్ణుణ్ణి గోపకామినులు సింగారించే వర్ణన ఈ కీర్తనలో చూద్దాం :

ప ॥ గంధము పుయ్యరుగా పన్నీరు
గంధము పుయ్యరుగా
అందమైన యదునందనుపై కుందరదనలిరువొందగ
పరిమళ గంధము పుయ్యరుగా

చ 1॥ తిలకము దిద్దరుగా కస్తూరి
తిలకము దిద్దరుగా
కలకలమను ముఖకళగని సొక్కుచు
పలుకుల నమృతము లొలికే స్వామికి ॥
హారతులెత్తరుగా ముత్యాల
హారతులెత్తరుగా

నౌకాచరిత్రంతో బాటు శ్రీకృష్ణునిపై ఎన్నో కృతులను రచించారు త్యాగరాజస్వామి.

'మానినీమణీ శ్రీరుక్మిణీ మానసాపహార
మారజనక దివ్య గానమూర్తే
శ్రీకృష్ణవేణుగానలోల త్రిభువన పాల పాహి
శ్రీగానమూర్తే'' - అంటారు త్యాగయ్య.

సంగీతత్రిమూర్తులలో రెండవవారు, 'శ్రీదేవీ' ఉపాసకులైన ముత్తుస్వామి దీక్షితర్ 'చేతః శ్రీ బాలకృష్ణమ్', 'అనంతబాలకృష్ణ మామవ', 'శ్రీ విద్యారాజగోపాలం భజేహమ్', 'శ్రీకృష్ణం భజరే రే మానస' - ఈ విధంగా ఎన్నో కృతులను కృష్ణునిపై రచించారు.

'సంతానగోపాల కృష్ణ ముపాస్మహే' అనే తన కృతిలో దీక్షితర్ కృష్ణుణ్ణి వర్ణించిన విధానం చూడండి :

నర్తనమురళీధరం నరసురజనకనారదమ్
నీరజాసనాదినుతం నీలమేఘనిభగాత్రమ్
సంతానగోపాల కృష్ణమ్ ఉపాస్మహే శ్రీ ॥

నృత్యానికీ, సంగీతానికీ, సాహిత్యానికీ కూడా మకుటాయమానంగా నిలిచిన 'శ్రీకృష్ణలీలాతరంగిణి' అనే సంస్కృతయక్షగానాన్ని వెలువరించారు నారాయణతీర్థులు.

కృష్ణం కలయసఖి సుందరం బాల
కృష్ణం కలయసఖి సుందరం
కృష్ణం గతవిషయ తృష్ణం జగత్రభ -
విష్ణుం సురారిగణ జిష్ణుం సదాబాల కృష్ణం ॥
- కృష్ణం కలయసఖి - ఆది

కలభసుందరగమన కస్తూరి శోభితాసన
నళిన దళయతనయన నందనందన
మిళితగోపవధూజన మీనాంక కోటిమోహన
దళిత సంసారబంధన దారుణవైరి నాశన
బాలగోపాల - ఆది

రాగస్వరూపాన్ని సంపూర్ణంగా ఆవిష్కరించి, అభినయానికి కూడా అత్యంత అనుకూలంగా ఉండే పదాలని 'మువ్వగోపాల' పరంగా వర్ణించి మధురభక్తితో కృష్ణుణ్ణి కీర్తించిన క్షేత్రయ్య 'పదాలు' రసగుళికలు.

ఉదాహరణకు

'ఎవ్వడే నేను పవ్వళించినవేళ
పువ్వుబాణము వేసి రవ్వజేసి పోయే వాడెవ్వడే ॥

గిరిధరుణ్ణి కీర్తిస్తూ, ధ్యానిస్తూ, ఆ ధ్యానమే జీవనంగా సాగించిన భక్త మీరా

'క్యోం తర్‌సావో అంతర్యామీ
ఆయ్ మిలోకృపాకర్ స్వామీ
మీరాదాసీ జనమ్ జనమ్‌కీ
పడీ తుమ్హారే పాంవ్
ప్యారే దర్‌శన్ దీజ్యో ఆయ్
తుమబిన రహ్యో నజాయ్ ॥'' అని కృష్ణునిలో లీనమై తరించారు.

శ్రీరామభక్తునిగా జగద్విఖ్యాతిగాంచిన సంత్ తులసీదాస్ శ్రీకృష్ణపరంగా రచించిన ఈ భజన్‌ని గమనిస్తే, భక్తులకు రామ - కృష్ణ భేదమే లేదని మరోసారి ఋజువౌతుంది.

'గోపాల గోకుల వల్లభీ ప్రియ గోపగోసుత వల్లభం
చరణారవింద మహం భజే భజనీయ సురముని దుర్లభం ॥

ఘనశ్యామకామ అనేక ఛబిలోకాభిరామ మనోహరం
కింజల్క బసన కిశోర మూరతి భూరిగుణ కరుణాకరం ॥

అంధుడైన భక్తసూర్‌దాస్ తన మనోనేత్రంతో శ్రీకృష్ణుణ్ణి చూస్తూ గానం చేస్తూండగా, ఆ 'భజన్' పాటలను వినడానికి సాక్షాత్తూ కృష్ణుడే వచ్చి ఎదురుగా కూర్చునేవాడనీ, చివరకు సూర్‌దాస్‌కు నేత్రాలు ప్రసాదించి తన దర్శనభాగ్యంకూడా కల్పించాడని ప్రతీతి.

'కేసర్‌తిలక్ మోతీకీ మాలా
బృందావన్‌కే వాసీ'
నేహలగాయ త్యాగిగయె తృణసమ
డారిగయేగల ఫాంసీ! అఖియా! హరిదర్శన్‌కే ప్యాసీ!
- అంటారు సంత్‌సూర్‌దాస్.

అంతర్యామి జగన్నాటక సూత్రధారి. బాల్యంనుండి భారతయుద్ధం వరకూ ప్రతిసంఘటననీ ఒక ఆటగా ఆడించాడు. అటువంటి ఆకతాయిని ఊరడించి ఆడించడం ఎవరికి సాధ్యపడుతుంది? ఒక్క యశోదమ్మ జగదోద్ధారకుడైన శ్రీకృష్ణుని ఆడించిన వైనం కర్ణాటక సంగీతపితామహుడైన పురందరదాసుని 'దేవరనామం'లో చూద్దాం : ఇది కన్నడ రచన.

జగదోద్ధారణ అడిశిదళెశోద
జగదోద్ధారణ మగనేందుతీయుత
మనుగళమాణిక్యన అడిశిదళ్ యశోద ॥
పరమపురుషన పరవాసుదేవన
పురందర విఠలన అడిశిదళ్ యశోద"

ఇంకొక 'దేవరనామం'లో పురందరదాసు ----- కృష్ణుడితో -

విద్యహేళువ నీనె బుద్ధి కలిసువ నీనె
ఉద్ధారకర్త మమ స్వామి నీనె
ముద్దుసిరి పురందర విఠల నిన్నడిమేలె
బిద్దుకొండిరువ ఎనగేతరభయవు ॥
శ్రీనిధే హరిఎనగె నీనిరువ తనక ॥ - 'నానేకె బడువను'

తాయిగె బాయెల్లి చూవన్ని తోంద
జగదోద్ధారక ఉడిపి శ్రీకృష్ణ
కృష్ణా! నీ బేగనే బారో
బేగనే బారో నీ ముఖవన్నె తోరో
- కృష్ణా నీ బేగనే బారో -

ఈ కోవలోనే కృష్ణభగవానుణ్ణి తమ రచనలలో స్తుతించి, కీర్తించి, గానం చేసిన వాగ్గేయకారులు భారతదేశంలోని అన్ని భాషలలో సాహిత్య సంపదనూ, సంగీత సంపదనూ మరింత ఘనపరిచారు. తమిళంలోని గోదా మాతగా కొలువబడే ఆండాళ్ యొక్క తిరుప్పావై, పాపనాశం శివన్, ఊతుక్కాడ్ వెంకట సుబ్బయ్యర్ కోటీశ్వరయ్యర్ ల వంటి వాగ్గేయకారుల రచనలు, దాసకూటమిగా ప్రఖ్యాతిచెందిన పురందరదాసు, కనకదాసు, విజయదాసు, వ్యాసరాయ, వాదిరాజులవంటి దాసమహాభక్తు, మైసూర్ వాసుదేవాచార్, మైసూర్ సదాశివరావులవంటి వాగ్గేయకారుల కన్నడ రచనలు, స్వాతి తిరునాళ్ మహారాజా మొదలైన వాగ్గేయకారుల మళయాళ రచనలు, మరాఠీ భాషలోని భక్తతుకారామ్, నామదేవ్ మొదలైనవారల 'అభాంగ్'లు పేరు పేరునా చెప్తే ఎన్నో, మరెన్నో ఈ సంగీతరచనలు భారతీయ సంగీత ఖజానాలో తరగని నిధులు.

ఎందరో మహానుభావులు భక్తిభావం ఆలంబనగా మురళీధరుణ్ణి స్తుతించి తరించారు; - వీరి సంగీత, సాహిత్య సేవ - చరిత్రలో చిరస్మరణీయంగా నిలుస్తుందంటే అది అతిశయోక్తి కాదు.

దుష్టశిక్షణ, శిష్టరక్షణకై 'సంభవామి యుగే యుగే' అని వచించిన పురుషోత్తముడు శ్రీకృష్ణభగవానుడు. ఆయన అందుకే జగద్గురువైనాడు.

'వసుదేవసుతం దేవం
కంసచాణూర మర్దనం
దేవకీ పరమానందం
కృష్ణం వందే జగద్గురుం'
కృష్ణం వందే జగద్గురుం ॥

## అకేడియా నేషనల్ పార్క్ మైన్

చిన్ని ఆకర్షణీయాంశ మున్నదాని
నద్భుతంబుగ దర్శనీయముగ తీర్చి
రాక పోకలు వసతు లేర్పాటు జేసి
రమ్యముగ జేతు రొక్క యాత్రా స్థలముగ

జలధి కొండలు జలపాతములను కలుగు
అమెరికా లోన యాత్రాస్థలములె పెక్కు
వర "అకేడియా నేషనల్ పార్కు" గలదు
"మైను"లో కొండలడవుల మధ్యమునను

అచటి "కేడిలేక్" పర్వతమధివసించి
చిన్ని ద్వీపాలు చుట్టు దర్శించ వచ్చు
ఎండలవి తగ్గ పచ్చాకు లెర్రబడెను.
కార్ల కడ్డదిడ్డముగ జింకలు పరుగిడు

ఉదధి చుట్టును పర్వతం బుగ్రముగను
ఒక్కచో కొండలకు మధ్య నొప్పుచుండు
సైకత స్థలి మెరయుచు జలధి ముందు
నదియె "సేండ్‌బీచి", ప్రజల కాహ్లాద మొసగు.

జలధి స్టీమరు "వేలు వాచరు"న నేగి
కాంచ గలము చెంతనె తిమింగలము లెన్నొ
దూరదూరాల నుండి వత్తురు జనాళి
ప్రకృతి సౌందర్యములు విచిత్రముల జూడ

- *D.A.L.N.* మూర్తి
Hyderabad, AP

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

*Williamsburg Commons*
*2C Auer Court*
*East Brunswick, NJ 08816*

**(732) 390-0211**

2nd location in operation

4.7 MILES OR 10 MINUTES DRIVE FROM
MIDDLESEX MALL, STELTON ROAD, PISCATAWAY
JUST MINUTES FROM JFK & MUHLENBERG HOSPITALS

*906 Oak Tree Road*
*Suite E*
*South Plainfield, NJ 07080*

**(908) 822-1181**

*By Appointment Only*
*Weekends & Evenings Available*

*Most Insurances Accepted*

*Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals*



గాన కోకిల

# పి. సుశీల గారితో

ఇంటర్వ్యూ - చిలుముల శాంతికుమార్

*ప్ర: జననీ జన్మ భూమిశ్చ, స్వర్గాదపి గరీయసి అని ఆర్యోక్తి. ముందుగా మీ తల్లి దండ్రుల వివరాలు చెబుతారా?*

జ: మా తల్లి పేరు - శేషావతారం. తండ్రి పేరు - ముకుందరావ్. ఆయన అడ్వకేట్. మాది విజయనగరం.

*ప్ర: మీ సంగీత ప్రపంచానికి ప్రేరణ కలిగించిన తొలి వ్యక్తి ఎవరు?*

జ: మా నాన్నగారు. నా ఏడవ యేటి నుండి పాడడం ప్రారంభించాను.

*ప్ర: మీరు తొలిసారి పాడిన పాట ఏది? అది ఏ చిత్రం లోనిది?*

జ: తొలిపాట 'ఎందుకో పిలిచావెందుకో' - కన్నతల్లి చిత్రం లోనిది. అయితే గజేంద్రమోక్షం లో పద్యంతో నా సినీ ప్రపంచం ప్రారంభమైంది.

*ప్ర: మీరు ఇప్పటివరకు పాడిన పాటలెన్ని?*

జ: ఇప్పటివరకు నేను 12000 పైన తెలుగు పాటలు, 12000 పైన తమిళ పాటలు పాడాను.

*ప్ర: మీరు పాడిన పాటల్లో మీకు బాగా నచ్చిన పాట ఏది?*

జ: శ్రోతలు మెచ్చిన పాటలన్నీ నాకు నచ్చిన పాటలే.

*ప్ర: మీకు నచ్చిన గాయకుడు ఎవరు? గాయని ఎవరు?*

జ: నచ్చిన గాయకుడు ఘంటసాల గారు. లవకుశ చిత్రంతో ప్రారంభమై, ఆయన నన్ను గాయనిగా తీర్చి దిద్దారు. ఇకపోతే నాకు నచ్చిన గాయని లతామంగేశ్కర్. ఆవిడను నా మానసిక గురువుగా భావించుకున్నాను.

*ప్ర: రాను రాను పాటల్లో అశ్లీల పదాలు, ద్వందార్థాలు పెరిగిపోతున్నాయి. దానికి కారణం మీ దృష్టిలో శ్రోతల అభిరుచిలోని మార్పా? లేక మార్పు కోసం రచయితల లేక సినీరంగ ప్రముఖుల అభిమతమా?*

జ: శ్రోతలు ఏదిస్తే అదే తీసుకుంటారు. అన్నిరంగాల్లోనూ మార్పులొస్తున్నాయి. సంగీతంలో కూడా మార్పు వస్తోంది. మొదట్లో క్లాసికల్ ట్యూన్స్, ఆ తరువాత హిందీ ట్యూన్స్ అటు తరువాత లైట్ ట్యూన్స్... ఇలా మారుతూ వచ్చాయి. మార్పు రావద్దని కాదు. చెక్కెర తియ్యగా ఉన్నా అదే ఎంత తినగలం? అలాగే సంగీతం కూడాను. ఇదొక ప్రవాహం లాంటిది. కాలంతో, ప్రాంతంతో దాని వడి మారుతూ ఉంటుంది. కానీ ప్రస్తుతం అది ఓవర్ గా వెళ్తోందని నా అభిప్రాయం. నది పల్లం వైపు పరిగెడినట్లే ట్రెండ్ కి అనుగుణంగా డైరక్టర్లు, ప్రొడ్యూసర్లు దీన్ని మారుస్తున్నారు. నదికి ఆనకట్ట కట్టి ఆపినట్లుగా, ఈ రకమైన ట్రెండ్‌ని ఆపాలి. ఎవరో ఏదైనా చక్కని క్రొత్తదనాన్ని తీసుకువచ్చి, మితి మీరుతున్న అశ్లీలత్వాన్ని ఆపాలి.

*ప్ర: ప్రస్తుతం వస్తున్న పాటల్లో మ్యూజిక్ ఎక్కువ, పాడేవారి ప్రాముఖ్యత తక్కువగా ఉన్నట్లు అనిపిస్తోంది. అదే పాత పాటల్లో అయితే పాడేవారికే ఎక్కువ ప్రాముఖ్యత ఉన్నట్లు అనిపిస్తుంది. ఈ మార్పుకి కారణం?*

జ: ఈ ప్రశ్నకు కూడా నా పై సమాధానమే వర్తిస్తుంది. ఒక్క విషయమేమిటంటే, కీబోర్డు వచ్చిన తరువాత మెలోడీకి ప్రాధాన్యత తగ్గిపోయింది.

*ప్ర: రాను రాను మంచిపాటల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోంది. దీనికి కారణం వ్రాసేవారు లేకనా? వ్రాయించేవారు లేకనా ఇవన్నీ కాక వినేవారికి రుచించకనా?*

జ: ఒకప్పుడు పాటలు విన్నా, సన్నివేశాలు చూసినా కలకాలం గుర్తుండిపోయేవి. ఇప్పుడు తీసేవారికి ఏం తీస్తున్నారో తెలీదు. వ్రాసేవారికి ఏం వ్రాస్తున్నారో తెలీదు. వినేవారికి ఏం వింటున్నారో ఏమీ గుర్తుండవు.

*ప్ర: మీకు నచ్చిన సంగీత దర్శకుడెవరు? ఎందుచేత?*

జ: రాజేశ్వర రావు గారు, పెండ్యాల గారు ఇద్దరూ నచ్చుతారు. ఎందుకంటే వాళ్ళలో ఒరిజినాలిటీ ఉంది.

*ప్ర: మీరు శాస్త్రీయ సంగీతాన్ని ఎక్కువ ఇష్టపడతారా లేక లలిత సంగీతాన్ని ఎక్కువ ఇష్టపడతారా?*

జ: లలిత సంగీతం.

*ప్ర: పాశ్చాత్య దేశాలలో ప్రయివేట్ పాటలు ఎక్కువ. కానీ మన దగ్గిర సినిమాలలోనే చాలా పాటలు వస్తుంటాయి. మనవారు ప్రయివేట్ పాటలు ఎక్కువ ఎందుకు పాడరు? ప్రోత్సాహం కరువైనా లేక లాభసాటి కాదనా?*

జ: ప్రోత్సాహం ఉంటే లాభం దానంతట అదే వస్తుంది. పాశ్చాత్య దేశాల పాటలకీ మన పాటలకీ ఒక ముఖ్యమైన తేడా ఏమంటే, అక్కడ పాడేవారే లయకనుగుణంగా డాన్స్ చేస్తారు. మన దగ్గిరేమో, పాటలకనుగుణంగా వేరొకరు డాన్స్ చేస్తారు. అయినా మనదేశంలో ప్రయివేట్ పాటలకు గమనింపు తక్కువేనని చెప్పాలి. ఇక ముందు కూడా రాదేమో.

*ప్ర: క్రొత్త గాయనీ గాయకులకు ప్రభుత్వ ప్రోత్సాహం ఎంతవరకు ఉంది? మీరు కోరుకునేదేమైనా ఉందా?*

జ: ప్రత్యేకమైన ప్రోత్సాహం ఇప్పటి వారికేం అవసరం లేదు. వారే పాత వారికి చెప్పేటంత పవర్‌ఫుల్ గా ఉన్నారు.

*ప్ర: మన పాటల స్థాయి మెరుగు పడాలంటే మీరిచ్చే సలహా ఏమిటి?*

జ: అందుకే నేనింకా ఈ రంగం నుండి విరమించుకోలేదు.

*ప్ర: పాశ్చాత్య జీవన విధానం చూస్తున్నారు గదా! మన దేశ విధానాలతో పోలిస్తే మీకేది బాగనిపించింది?*

జ: మన దేశ స్థితిగతులు బాగా లేక పోయినా, అభిమానాలుంటాయి. ఇక్కడ ఒకరింట్లో ఏం జరుగుతుందో మరొకరికి తెలియని పరిస్థితి. ఇంటికెళ్ళి తలుపు తట్టినా పలికే వారుండరు. సోమవారం నుండి శుక్రవారం దాకా ఆన్సరింగ్ మెషిన్స్ తప్ప మరేం వినబడవు. మన జీవన విధానమే నాకు నచ్చింది.

*ప్ర: మంచి సంగీతం మనిషి సుఖమయ జీవనానికి ఏ రకంగా ఉపయోగపడగలుగుతుందంటారు?*

జ: ముందు మనిషికి తిండీ గుడ్డా కావాలి. ఆ తరువాతే అన్నీనూ. సంగీతం విని సుఖపడగల స్థాయిలో మన దేశం ఉందంటే అప్పుడా దేశం లో నిత్య కళ్యాణం పచ్చ తోరణమే.

*ప్ర: అమెరికా ప్రేక్షక శ్రోతలపై మీ అభిప్రాయమేమిటి?*

జ: మన వాళ్ళని మనం గౌరవించుకుంటున్నందుకు, మమ్మల్ని మీరంతా ఆదరిస్తున్నందుకు, సంతోషంగా ఉంది.

*ప్ర: చివరగా, ప్రవాసాంధ్రులకు మీరిచ్చే సలహా ఏమైనా ఉందా?*

జ: మీరందరూ మళ్ళీ మన దేశానికి తిరిగివచ్చి మన దేశ పురోభివృద్ధికి పాటుపడాలని నా ఆకాంక్ష.

# తానా – ఆటాల సమైక్యత

--జనని కృష్ణ, Holmdel, NJ

(ఒకరింటి పార్టీలో జరిగిన సంభాషణ)

(మొదటి కవి ప్రవేశం)

కవి 1: రండి రండి జననిగారూ, I am glad that you could make it over to my house today. Thanks.

జనని: అదేమిటయ్యా! పిలిచి భోజనం పెడుతూ thanks కూడా ఎందుకు? It is always a pleasure to see you all. అరగంట ఆలస్యంగా వచ్చాను నేనే sorry చెప్పాలి. బయలు దేరుతూండగా ఏదో phone call వచ్చింది. ముగించే సరికి అరగంట పట్టింది.

కవి 1: Must be an important call.

జనని: Important కాదు కానీ, interesting. తానా – ఆటాలను కలిపి ఒక కుటుంబం చేయాలని యీ మధ్య అయిదుగురు ప్రముఖులు దేశ వ్యాప్తంగా phone calls చేసి momentum తీసుకు రావాలని ప్రయత్నిస్తున్నారుట. అదీ సంగతి.

కవి 1: యింతేనా. యిది క్రొత్త విషయం కాదండి. యీ అయిదుగురు వ్యక్తులూ 4–5 సంవత్సరాలుగా ప్రయత్నిస్తూనే వున్నారు. మొన్న Cincinnati తానాలో అందరి వద్దా 1200 సంతకాలు సంపాదించారు కూడాను. రెండేళ్ళ క్రిందట వీళ్ళు TANA - ATA meeting పెట్టాలని date fix చేశారు కూడా!. కానీ ముందుగానే agenda fix చేసి, agenda details clear గా తెలియజేస్తే కానీ meeting కి రాలేమని ATA వాళ్ళు refuse చేశారుట.

జనని: నీవే నాకన్నా knowledgeble గా వున్నావు. యింకా నీకేం తెలుసో చెప్పు.

కవి 1: ఏదో చేసి సాధించాలని, తమ పేర్లు పదిమందికీ తెలియాలనే popularity కోసరం కొంతమంది చేసే ఆర్భాటమే కానీ, యిదేమి అంత సులభంగా తేలే విషయం కాదండి. వాళ్ళు local organization presidents లకు, కొందరు popular figures లకు, తమ personal contact లకు phone calls చేస్తున్నారు. This is not an accurate poll. This is not a fair representation.

జనని: అందరు busy people కదా! కేవలం popularity కోసరం యింతగా time waste చేస్తున్నారంటావా? నీవన్నట్లు యిలా random sampling బాగా లేదు. Correct way of doing this is to mail questionaire to all TANA and ATA members, as well as some non-members in the community. యిది తెలుగు వారందరికీ సంబంధించిన విషయం. You know what! very few people will respond. యిదే తెలుగు వారి దౌర్బల్యం. Everybody talks and criticises, when the time comes they do not act. They do not respond.

కవి 1: అసలు వీళ్ళు యిదంతా independent గా చేస్తున్నారండి. TANA Executive Committee అంగీకారంతో appointed people కాదు. మరో తమాషా ఏమిటంటే అయిదుగురు TANA members. Some belong to TANA foundation. కానీ ATA members ఎవ్వరూ యిందులో లేరు. TANA లో వుంటూ unbiased గా రెండు సంఘముల శ్రేయస్సును కోరి work చేస్తున్నామంటే ATA వాళ్ళు నమ్ముతారా? If they really feel strong about this issue, they should get out of TANA and then approach both organizations.

జనని: నిజమే – ఒక విధంగా చూస్తే, there is room for conflicts of interest. This group should have equal representation from ATA and TANA. నేనా విషయం ఆలోచించ లేదు.

(రెండో కవి ప్రవేశం)

కవి 2: ఏమిటండి జననిగారూ! Social hour లో కూడ politics మాట్లాడు తున్నారు. తానా – ఆటా గొడవలు మనకెందుకండి. హాయిగా relax అవండి. వేడిగా మిరపకాయ బజ్జీలు, చల్లగా drum నిండా beer వున్నాయి. ఒ పట్టు పట్టండి.

జనని: కవిగారూ! ఆ రెండు పదార్థాలూ నా ఆరోగ్యానికి సరిపోవు. ఆటా తానాల కలయికపై ముందు మీ అభిప్రాయం చెప్పండి.

కవి 2: మీరడిగారు కనుక చెప్తున్నాను. It is very simple. Anytime there is a merger, they should close down both organizations and open a third parent organization with equal representation from TANA and ATA in the executive committee. Mergers are very common these days in business. Being bought out due to financial problems is a different story.

జనని: Even these, I see a problem. Most of the time the executive committee will have uneven number of people like 5, 7, 9, 11. చెరిసగం సీట్లు పంచుకుంటే మిగిలిన extra person absolutely neutral fellow గా వుండాలి, కష్టం కదా. అయినా యిలా close down చేసేందుకు ATA - TANA వాళ్ళు యిష్ట పడాలి కదా!

కవి 2: అందుకేనండి చెప్పాను యిది జరగని పని అని. Especially, if TANA is expecting ATA to close down and join them. ATA also can demand TANA to close down and join ATA.

జనని: కానీ, తానా పాతికేళ్ళుగా వున్న national organization కనుక ATA is only 10 years old అంటూ యీ point మీద ఒత్తిడి తీసుకు రావచ్చు కదా!

కవి 2: కావచ్చండి, seniority alone cannot dictate the terms. అసలు యీ కలిపే ప్రయత్నాలన్నీ beginning లోనే చేయవలసినది. యీ పదేళ్ళలో ATA has done very well. ATA is equally strong nationwide. ATA has no internal or financial problems for TANA to get involved and take over. మీరే చూస్తున్నారుగా. ATA functions లకు కూడా 4–5 వేలమంది జనం వస్తున్నారు.

జనని: I agree on that point. ATA programmes that I attended are equally good. యికపోతే National Conventions అయినప్పుడల్లా ప్రతిసారీ ఏదో ఒక complaint వింటూనే వున్నాం. VIP లకు treatment సరిగా లేదనీ, cene actors లను సరిగా receive చేయలేదనీ, dining rooms lines పెద్దవనీ, timings maintain చేయరనీ, programmes late గా అర్ధరాత్రి వరకూ జరుగుతున్నాయనీ, regestration అంతా గోలుమాలు అయిందనీ, hotels చాలవనీ, arrangements బాగా లేవనీ, youth programmes పట్టించుకోవడం లేదనీ రకరకాల complaints. In my experience, I can say that it is very hard to be on top of everything. 600 జనాన్ని expect చేస్తే 800 రాగానే

మేమంతా కంగారెత్తి పోయాం. యిప్పటికే తానా సభలకు attendence ఎక్కువై manage చేయలేక పోతున్నారు. రెండు organizations కలిస్తే 20 వేలమంది వస్తారు. Manage చేయడం impossible. Things get out of control That is where we loose money and reputation.

(మరో కవి ప్రవేశం)

<u>కవి 3:</u> Sorry for the interruption జననిగారూ, ఒక్క విషయం అడుగుతాను చెప్పండి. What is the problem in having two organizations nationwide? యీమధ్య యువతరం పుణ్యమా అని తెలుగు వారి సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. ఎక్కడ చూచినా పుట్టలుగా వున్నారు. I really believe that our Telugu community can support two organizations very easily. Every year functions జరిగితే convenience ను బట్టి జనం attend అవుతారు.

<u>జనని:</u> I agree with you 100%. There is a need for annual conventions, more so in the interest of our youth. యీ సమైక్యత group వాళ్ళు duplication of hard work and expenses అనీ, waste of money and manpower అనీ ఏవో reasons యిస్తున్నారు. We have the numbers. We have the finances. We have the manpower. We have talent.

<u>కవి 3:</u> అంతే కాదండి, one organization alone cannot satisfy everyones demands and requests, especially if they run bienniel conventions. There is a need for two organizations. We should consider this as a division of labor. Ruling party కి opposition party వుండాలండి. లేకుంటే monopoly అవుతుంది. It can lead to dictatorship. There is always room for improvement and healthy competetion is requiered. There are many others who will join me in this opinion. అలాగని నన్ను అపార్థం చేసుకోకండి. I am a neutral person. I attend both TANA and ATA functions. I have friends in both organizations.

<u>జనని:</u> నేను కూడా neutral member ను అందరూ మన తెలుగువారే! అందరూ మన స్నేహితులే. కానీ ethics issue ఏమిటి? TANA - ATA లని మారు పేర్లు పెట్టుకున్నా కొంతవరకూ యీ రెండు organizations 'caste' ను support చేస్తున్నాయని చాలామంది అనుకుంటారు. యీ దేశంలో పెరిగిన మన పిల్లలకు మత బేధమే లేదు. మనం caste అన్నామంటే – బుద్ధి లేదని మనల్నందరినీ తిడతారు. పిల్లలముందు తల దించుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. యీ organizations జన్మ వృత్తాంతములను ఎలా justfy చేసి పిల్లలకు చెప్పి ఎలా Telugu spirit improve చేస్తాం?

(నాలుగో కవి ప్రవేశం. India నుంచి వచ్చిన వయోవృద్ధుడు)

<u>కవి 4:</u> అమ్మా! యింతసేపూ మీ అందరి సంభాషణ విన్నాను. TANA , ATA ల గురించి యిండియాలో కూడా చాలా మందికి తెలుసు. జరిగిన దానికన్నా జరగవలసినది చాలా ముఖ్యం. Past is past. జరగని దాన్ని గురించి చర్చించే బదులు, జరిగేదాన్ని గురించి శ్రమ పడితే ఫలితం వుంటుంది. పిల్లలకు model గా నిలవాలంటే you have to eliminate caste from the organization. రెండు organizations కలపాలని India లో కూడా ఆశిస్తున్నారు. కలపడమంటే you do not have to eliminate the whole organization. The organizations should complement each other. They should not contradict, conflict or fight. స్నేహం, సహకారం, సుహృద్భావంతో, కలసి సహాయ పడడమే సమైక్యత. కొట్లాటలు, తిట్టుకోవడాలు లేకుండా తానా సభలకు, ఆటావారినీ, ఆటా సభలకు తానా వారినీ పిలవండి.

పుట్టిన పిల్లలందరికీ detailed explanations అనవసరం. తెలుగు జనాభా ఎక్కువైనందున, ఒక్క organization entire Telugu community ని serve చేయడం కష్టమని రెండుగా split అయిందని చెప్పండి. When the stock gets too big it splits. మరీ గుచ్చి అడిగితే you just tell them that it was a few peoples' mistake which was corrected. రెండు organizations లలోనూ కులమత బేధాలు లేకుండా, యిక్కడ equal opportunity employer అంటారే అలాగ కేవలం మనిషి సమర్థతను బట్టి పదవులలో చేర్చుకోండి. Telugu Muslims, Telugu Christians లకు కూడ స్థానం యివ్వగలిగితే మంచిది.

<u>జనని:</u> మీ సలహా బాగుందండి. I am glad that I raised this topic and started this conversation. నేనే యింత అజ్ఞానంలో వుంటే ప్రవాసాంధ్రులలో చాలా మందికి ఈ minor details తెలిసి వుండవు. యివన్నీ అందరికీ తెలియడం ముఖ్యం. అందుకని యీ సంభాషణంతా తెలుగు జ్యోతిలో ప్రచురిస్తాను.

<u>కవి 1:</u> Small request, అదరికీ awareness తేవాలంటూ మా పేర్లు పదిమంది నోళ్ళలోనూ పడేలా చేయకండి. మీతో వున్న చనువు కొద్ది, నమ్మకం కొద్దీ మా మనసు విప్పి అభిప్రాయాలు express చేశాము. జననిగారూ మీరు కవులు, మేమింకా పిల్ల కాకులం. మీరేం వ్రాసినా అనవసరంగా మా పేర్లు బయటకు తేకండి.

<u>జనని:</u> మీ పేర్లు ఎవ్వరికీ చెప్పవద్దంటారు. అంతేనా! నేను కాదయ్యా కవిని. మిమ్మల్నే 'కవి' లగా మార్చి వ్రాస్తాను.

*(కవి అంటే, క – కనిపించకుండా, వి – వినిపించువాడు)*


**Kalanjali School of Dance**

*(An Academy of Indian Classical Dance)*

Classes offered in Bharatanatyam, Kuchipudi Styles

**By**

**Smt. Sudha Devulapalli**

*Weekdays & Weekends*

**At Kendall Park & Edison**

**(732) 398-0849**

*Registration is now going on for beginners and advanced levels*

శ్రీ మతి దేవులపల్లి సుధచే

భరతనాట్యం, కూచిపూడి పద్ధతులలో నృత్యశిక్షణ

కెండల్ పార్క్, ఎడిసన్, న్యూజెర్సీ లలో

# మెఱుపులు : నేటి అమెరికన్ (పిల్లల) సంస్కృతి

- వేమూరి వేంకట రామనాథం, Piscataway, NJ.

శీర్షికలోని బ్రాకెట్లు తీసివేసినా ఫరవాలేదు గాని, ఇక్కడి పిల్లల సంస్కృతి పెద్దల సంస్కృతితో కట్టబడి ఉందికనుక అవి ఉపయోగించాను. అసలు "పిల్లలు" అన్న పదమే తీసివేయవచ్చు గాని, యీ వ్యాసం కథావస్తువు ప్రధానంగా పిల్లలను పురస్కరించుకొని ఏర్పఱచబడింది. అందుచేత శీర్షికను అలా ఉంచవలసి వచ్చింది.

ఇంకొక తొలి పలుకు. ఈ వ్యాసం బహుశా నా ప్రాచ్య-లేక భారతీయ-సంస్కృతి, దృక్పథం నేపథ్యంలో వ్రాయబడింది. అది "తెలుగు జ్యోతి" చదువరులకు పరిచితంగానే ఉంటుంది కాని, యీ దేశంవారికి ఈ విశ్లేషణ-ఇంగ్లీషులోకి తర్జుమాచేస్తే - ఎంత రుచిస్తుందో చెప్పలేను. కాని ఇక్కడి పెద్దల యిటీవలి భాషలను బట్టి, వారికీ యీ విశ్లేషణ సరసంగా తోస్తుందని నా అభిప్రాయం. అయితే, ఆపైన ఏమి చేస్తారు ఆచరణయోగ్యంగా, అన్నది వివాదాంశమే. యోగ్య పరిష్కారం చేయగల్గితే యీ సమస్య క్రమంగా తగ్గిపోతుంది. అది యెంత సంభవం అన్నది తేలని ప్రశ్న.

ఈ వ్యాసానికి నాందీప్రాయంగా ఇటీవల (మే 1999లో) కొలరాడోలో కొలంబైన్ స్కూలులో జరిగిన వధాకాండను గూర్చి చెబుతాను. ఒక చిన్న పిల్లవాడు తుపాకీ తెచ్చి స్కూలులో పదముగ్గురు పిల్లలను కాల్చిచంపాడు. దీనితో దేశమంతా అదరిపోయింది; ఒక్కసారిగా విశ్లేషణలు, పరిష్కారమార్గాలు మొదలయినవి క్షణక్షణం చెలరేగినాయి.

అదే సమయంలో ఒక ఆరేండ్ల బాలుడు కత్తిపట్టుకొని, "మన ఉపాధ్యాయుని చంపుదాం రండి" అంటూ తోడి విద్యార్థులను పురికొల్పాడు. ఇలా ఎన్నో ఉదాహరణలు పెంచవచ్చు.

పిల్లల ఆటవస్తువులలో ఎన్నో "హింసా" స్ఫోరకంగాను, హింసాప్రేరకంగాను ఉన్నాయి, అనికూడ (మఱొకమారు) గ్రహించారు చాలమంది అధికారులు, విజ్ఞానులు. కొన్ని ఆటలలో "ఆ, నన్ను చంపవద్దు" దీనప్రోషలు, "ఆహా" అని ఎదురు కవ్వింపులు ఉన్నాయి. అవి పిల్లలకెంతో ఉత్సాహం కలిగిస్తాయి, అని విమర్శకులు వెలిబుచ్చటం మొదలుపెట్టారు.

ఈ పిల్లల సంస్కృతికి దోహదమైన పరిస్థితులు పరిశీలించుదాం. అన్నింటిలోను ప్రధానమయినది, మిగత పరిస్థితులెన్నింటికో నిజంగా మూలకారణం అయినది, అమెరికన్ కుటుంబ పరిస్థితి. ఈ మధ్య "కుటుంబము విలువలు" అన్న పదం చాల చెలామణిలో ఉంది. క్లింటన్ వ్యవహారాలవల్ల ఈ పదానికి ద్విగుణీకృతమైన ప్రాచుర్యం వచ్చింది. గోర్ తన మొదటి అధ్యక్ష-ఉపన్యాసంలో నొక్కి వక్కాణించాడు, "నేను 'కుటుంబము విలువలను" వైట్ హౌస్‌కు తీసుకుపోతాను" అని. దీని పూర్తి అర్థం చాలమందికి తెలియదు; అది "లైంగిక" భావంలోనే చెప్పుకుంటూరు. కొందఱు విశ్లేషణజ్ఞులు మాత్రం "కుటుంబం" అన్న భావం అంతకన్న విశాలంగా, ప్రజ్ఞావంతంగా గమనిస్తారు. ఆ భావంలో ఇలా విపులీకరిస్తే, పైన పేర్కొన్న దురదృష్ట సంఘటనలు, హింసాత్మకమైన సంస్కృతి, తగ్గుతాయి.

ఆ భావంలోని ముఖ్య-అంశం ఏమంటే: పిల్లలను శ్రేయస్కరంగా పెంచిపెద్దలను చేయటం. ఈ విధంగా ప్రతి కుటుంబము, ఏటికి పైయేడు, దశాబ్దం దశాబ్దంగా, శతాబ్దం శతాబ్దంగా, సంస్కృతివంతంగా ఉంటుంది; అంటే సంఘం అన్నమాట. పిల్లల పెంపకం గుఱించి యెవ్వరు ఇక్కడ వైజ్ఞానికంగా గాని, సైద్ధాంతికంగా గాని ఆలోచించంటం లేదు, అనటం సాహసోక్తి అవుతుంది; ఆ దురదృష్ట పరిస్థితి ఎక్కువగా ఉన్నది అనిమాత్రం చెప్పవచ్చు.

ఈ మధ్య మూవీలలోని "దౌర్జన్యప్రాధాన్యం" గుఱించిన చర్చలలో ఒక పెద్ద (జాక్ వాలెన్‌టైన్) అన్నాడు: "నైతికబోధనలు ఇంటిలోను, బడిలోను, చర్చిలోను జరగాలి." ఇంటిలో ఇవి జరిగే పరిస్థితులు వలసినంతగా లేవన్న భావం ఇందులో దాగిఉంది. అది బహుశా నిజం.

ప్రాచ్య దేశాలలో ఉన్నట్లు ఉమ్మడి కుటుంబ పద్ధతి ఇక్కడలేదు - చాల పశ్చిమదేశాలలోను అంతే. అంటే తాత, అమ్మమ్మ, అన్నలు తమ్ముళ్లు.... ఇలాగా ఇంటినిండా "విశాల కుటుంబాలు" ఉండవు. వాటికి లాభాలున్నాయి, నష్టాలున్నాయి. ఇక్కడ మనకు కావలసినదొకటే అంశం: పసిపిల్లల దగ్గఱనుండి పెరిగి పెద్ద అయ్యేవఱకు "ఇంటివారే," "తనవారే", "తమ రక్తసంబంధం గలవారే" "తమ శ్రేయస్సును త్రికరణశుద్ధిగా కోరేవారే" "తమను సన్మార్గంలో పెట్టి, వలసినచోట్ల దండించగలవారే" ఎవరో ఒకరు ఇంట్లో ఉంటారు, తల్లి, తండ్రియే కాకుండా. ఈ పెంపకంలో ఉన్న ఆంతర్య, అదిలేని అమెరికా పిల్లల పరిస్థితి చూస్తే, వాదంలేకుండానే అర్థం అవుతుంది, పైన పేర్కొన్న వాలెంటైనే అన్నాడు, "ఈ హింసా (దౌర్జన్య) పూరితమైన మూవీలు మిగత దేశాలలో కూడ పిల్లలు చూస్తున్నారే, మఱి వారి నేరపు శాతం - క్రైం రేటు - ఇక్కడంత లేదే! ఏవో ఇతర కారణాలు ఉండి ఉండాలి," నిజం, ఒక బలమైన కారణం ఇక్కడి కుటుంబ పరిస్థితి.

చాల కుటుంబాలలో భర్త, భార్య, ఇద్దఱు ఉద్యోగాలు చేస్తూ ఉంటారు, ఇంటికి దూరంగాపోతూ. అలా చేయకపోతే "జరగదు", ఈ గడ్డుకాలంలో, అంటారు. నిజమే కావచ్చు. పిల్లలు మాత్రం బేబీసిట్టర్ల పాలు అవుతారు. వారి పోషణ ఎలా ఉంటుందో - అది మఱొక వ్యాసానికి సరిపోయినంత భాగవతం. ఇక్కడ కావలసిన నీతియేమంటే, పెద్దల దారి పెద్దలది, పిల్లలదారి పిల్లలది. "తోటకూరనాడే" చెప్పే దిక్కులేక పిల్లలు చెడు అలవాట్లకు, లైంగిక విశృంఖలతకు, దౌర్జన్యానికి, హార్దికగుణం లోపించి ప్రతిమనిషిని ఆర్థికవ్యక్తిగా పరిగణించే మనోవికారానికి, లోనవుతారు.

సరే, దీనికి మందు ఏమిటి? కారణం తొలగించాలంటే, పిల్లలకు కుటుంబసంరక్షణ ఇంట్లోనే అందేట్లు చేయాలి. అంటే తల్లిదండ్రులలో ఏ ఒకరో - లేక ఒకరి తర్వాత ఒకరుగానో - ఎక్కువకాలం పిల్లల సంరక్షణలో ఉండాలి, తక్షణమే కాకపోయినా క్రమక్రమంగా పిల్లల సాముదాయక సంస్కృతి, ఆ కారణంగా సంఘం యొక్క సంస్కృతి, మెఱుగుపడతాయి.

కాని యిది సాధ్యమా? ఇది "స్త్రీ"కి ఎదురు మాట అని అనవచ్చు, సహేతువుగానే. ఇద్దరు బైటి పని యింటి పని పంచుకోవచ్చు - అనేక విధాలయిన ఏర్పట్లతో, ఏడాదికేడాది మారుతూ. ఇవి యేమీ కుదరదు అన్న కుటుంబంలో, సంఘంలో, ప్రస్తుతం అమెరికాలో ప్రదర్శితమవుతున్న అసరస, అసమంజస, దౌర్జన్య, హింసాత్మక ఆచరణలు ఎక్కువగా ఉంటూనే ఉండటం తప్పదు.

ఇంత వఱకు దౌర్జన్యం గుఱించి మాట్లాడాము. దానికి అక్క-చెల్లెళ్ళ లాంటివింకా ఎన్నో ఉన్నాయి: డ్రగ్సు, లైంగిక స్వేచ్ఛ, అవివాహిత గర్భం, చౌర్యం మొదలయినవి. ఇందులో కొన్ని ఒకటికొకటికి గొలుసుకట్టు కూడ.

లైంగిక విశృంఖలత చూడండి. పిన్ననాటి నుంచి ఇది రూపుచెందుతుంది. స్కూలులోనే, తల్లతండ్రుల ప్రసక్తిలేకుండా, "నా జీవితం నా యిష్టం" అన్న సూత్రంమీద జరుగుతున్న రతిక్రీడలు పిల్లల సంస్కృతికే కాక, అవి అరికట్టలేని (లేక, ఆ ఏటిలో ఈదుకువచ్చిన) పెద్దల సంస్కృతికే చెంపపెట్టు. ఈనాటి టి.వి. కార్యక్రమాలు చూడండి. కాల్క్రమాన వెనుకటి బ్రేడీబంచి, ఆల్ ఇన్ ది ఫేమిలీ, లూసీ షో, కాస్బీ షో, లిటిల్ రాస్కెల్స్ వంటివి - కుటుంబమంతా కలిసి చూసి ఆనందించుతూ ఉండేవి - ఇప్పుడు అరుదు అయినాయి. "మారీడ్ విత్ చిల్డ్రన్," "నానీ," "ఫ్రెండ్స్" వంటి కార్యక్రమాలు హెచ్చు అయినాయి. ఇలాంటివాటిలో "రతి" ముఖ్యమైన కథావస్తువు; హాస్యరసానికి "రతి"యే ఆయువుపట్టు. అదిలేక నవ్వించే స్థలాలు చాల తక్కువ.

ఈ మధ్య "మీడియా" దౌర్జన్యాన్ని ప్రేరేపిస్తున్నాయా అన్న ఉన్నతస్థాయి చర్చలు జరుగుతున్నాయి. అవును, కాదు, అన్న వాదాలు చెలరేగుతున్నాయి. "శ్మశాన వైరాగ్యం" లాగా, ఒక ఫోరం మఱచిపోయిన తర్వాత ఇవీ వెనుకకు పోతాయి. పైగా, "ప్రజల హక్కులు" అన్న సవ్యమైన భావానికి పట్టంగట్టిన యీ దేశంలో ఏ విధమైన ప్రభుత్వనియంత్రణ, శాసనబంధన చేయాలన్నా కుదరదు. శాసనసభలు, న్యాయవాదులు, ప్రొఫెసర్లు, ఇంకా ఎన్నో ప్రత్యేక సంఘాలు, గొంతువిప్పి అఱుస్తాయి, అడ్డగిస్తాయి. నేషనల్ రైఫుల్స్ అసోసియేషను ఒక గొప్ప ఉదాహరణ. వారికి రాజకీయపక్షాలతో గల ధన-సంబంధాలు చాలు, గట్టి తుపాకీ నిబంధనలు అసంభవం చేయటానికి! స్కూలులో "ప్రార్థన" అన్నది ఒప్పుకోరు. రెండు పక్షాలవారు అంగీకరించరు. మీడియా ఎంత "దౌర్జన్యం" చూపినా, "కళా ప్రదర్శన" మీద ఆంక్షలు విధించే అధికారం తమకు లేదు అని అంటున్నారు. దౌర్జన్యం జరిపిన పిల్లలను మీడియాలో ఎక్కించి "వార్త" చెవుతున్న ధోరణిలో వారు "నాయకులు" (హీరోస్) అన్న స్ఫురణ చూసే పిల్లలకు పెద్దలకు కలిగేట్లు చేస్తారు. అది వారి ఉద్దేశ్యం కాదు కాని, ఫలితం అది.

మీడియా వారు పిల్లలను చెడ్డగా తయారు చేయాలన్న ఊహతో తమ కార్యక్రమాలను, చిత్రాలను నిర్మిస్తున్నారని కాదు ఇక్కడ సూచన. "కుతూహలం" పెంచి తమ రేటింగ్సు పెంచుకొని తమ డబ్బు తాము చేసుకోవాలన్న వాంఛ వారిలో ఉంది. ఇది కట్టుబాటు చేయగల్గినంతగా ప్రభుత్వవ్యవస్థలకు అధికారం లేదు; ఉన్నదైనా ఫలవంతంగా నియంత్రించే ప్రయత్నాలకు ఎన్నో శాసనసభావిషయమైన అడ్డంకులు!

కట్టుబాట్లు చేయకల్గారనే అనుకుందాం. తుపాకీ కొనగల వయస్సు 18 నుండి 21కి పెంచగలరు. ఏం సాధించబడుతుంది? 21వ పుట్టినరోజు వచ్చిననాడే వాడు తుపాకీ కొంటాడు. అంతదాకా ఎందుకు, ఈలోపునే ఎవరిదో తుపాకీ తాను అందించుకోగలడు. తలితండ్రులకు జరిమానా వేయవచ్చు. 'తల్లి' 'తండ్రి' అన్న కుటుంబసారస్యం చితికిపోయిన సంఘంలో దీని విలువ ఎంత? 'ఫలానా' వయసురానిదే కొన్ని మూవీలు చూడకూడదని ఆంక్షపెడితే, ఆవయసులేని వాళ్ళు దూరిపోతూనే ఉన్నారుగదా! ఇంట్లో ప్రతి పిల్లవానికి తనగదిలో తన టి.వి. ఉంది, తన 'ఆడ, మగ' స్నేహితులు రతీసన్నాహంలో ఉండనే ఉన్నారు, తమ యిచ్చ వచ్చిన చోటకు తాము వెళ్ళవచ్చు. తలితండ్రులేమైనా గట్టిగా అంటే అది "ఛైల్డు ఇల్ ట్రీట్‌మెంటు" క్రిందకు రావచ్చు. పిల్లలు మారేది లేకపోగా, ఇదొక తలనొప్పి!

ఈ వ్యాసం ముగించేముందు రెండు అంశాలు పేర్కొంటాను. ఒకటి: పిల్లల సంస్కృతిని కాపాడనిదే సంఘం సంస్కృతి సమంజస స్థాయిలో ఉండదు. ఈనాడు వారు సంఘానికి సమస్యలు కల్పించటమటుంచి, రేపు వారేగదా పౌరులయ్యేది. సంఘం ఈ విధంగా క్రమక్రమంగా సంస్కృతిపరంగా దిగజారుతూనే ఉంటుంది. వారి ఆర్థిక పరిస్థితి మెఱుగుపొందుతూ ఉండవచ్చు. దానికి సంస్కృతికి ఎంతో భేదం ఉంది. ఇది ఉంటే అది ఉండదని కానేకాదు, ఇది ఉన్నదని అది విస్మరించటం మంచిది కాదు.

ఇక రెండవ అంశం. ఇది సైద్ధాంతిక స్థాయిలో అర్థం చేసుకోవాలి. కుటుంబ వైయక్తిక స్వార్థానికి దాసి అయింది. కుటుంబపు సాముదాయక ఉన్నతికన్న, అందులోని ప్రతి వ్యక్తి యొక్క ఉన్నతికోసం తాపత్రయం ఎక్కువ అయింది. అంతేకాదు, ఆ ఉన్నతి ప్రధానంగా ఆర్థికస్థాయిలో గుణింపబడుతోంది. కుటుంబం రైల్వే కంపార్టుమెంటులాగా ఉన్నన్నాళ్ళు, ప్రజలందరి సంస్కృతికి సహజ-అవరోధాలు మెండుగా ఉంటాయి. కుటుంబం నాలుగు కాలాలపాటు నిలిచే వంశం అన్న ఆలోచన అందులోని వ్యక్తుల హృదయాలలో హత్తుకొని ఉంటే కాని, యీ పిల్లల సంస్కృతి సమస్య అపరిష్కృతంగానే నిలుస్తుంది. సంఘ సంస్కృతి మాట కూడ అంతే.........




జమాలుద్దీన్ పబ్లిక్ గార్డెన్స్ (హైదరాబాద్) పర్యవేక్షకుడుగా వుండే వాడు. అది నవాబుల కాలం.

అ ఉద్యాన వనంలో చాలామంది తోట పని వారుండేవారు. ఒకరోజు వారందరూ, తన ఆఫీసు వరండాలో కూర్చుని కబుర్లు చెప్పుకుంటూ వుండటం గమనించాడు జమాలుద్దీన్. తోటమాలిని పిలిపించి 'పనీ పాటూ లేకుండా సోమరులుగా కూర్చుండటం ఏం బాగాలేదు. పొండి, తోటకు నీళ్ళు పట్టండి' అంటూ గద్దించాడు.

తోటమాలి వినయంగా 'సర్కార్, వర్షం పడుతున్నది. అందువల్ల నీళ్ళు పెట్టటం లేదు' అన్నాడు.

జమాల్ఉద్దీన్ కళ్ళెర్ర చేస్తూ 'గొడుగులు వేసుకు తోటకు నీళ్ళు పట్టాలి. మీ కుంటి సాకులు నా దగ్గర చెల్లవు వెళ్ళండి' అంటూ గద్దించాడు. (సేకరణ : హైదరాబాద్ 400 గ్లోరియస్ ఇయర్స్ నుండి.

—జానమద్ది హనుమచ్ఛాస్త్రి
కడప-4

# The Advantages of Professional Money Management

***Investment Consulting Services***

Now, individual and small retirement plan investors with assets of $100,000 or more can take advantage of Dean Witter's **Investment Consulting Services**. Our programs offer you professional money management with the same benefits afforded to institutional investors.

Whether you are an individual investor or the administrator of a trust or employee benefit plan, contact us to find out more.

*ViJAY GAVINI*
*Account Executive, Investments*

*(800) 347-5018* *DEAN WITTER*

© 1997 Dean Witter Reynolds Inc. Member SIPC

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**




- 22 kt. GOLD SETS

EXCLUSIVELY DESIGNED
With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
- CHAINS, COINS etc.
- PEARLS • CORAL
- JADE • GARNET
- CRYSTALS etc.

- FASHION JEWELRY SETS

(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# ధర్మం - అధర్మం ... 8 (గత సంచిక తరువాయి)

బోస్ బేతనపల్లి, Fairlawn, NJ

ఆ రోజు పామ్ సన్‌డే. ఇల్లు శుభ్రం చేసుకొని రీటా, శామ్ చర్చికి వెళ్ళారు. అక్కడ రాబర్టు కలిశాడు.

''మనసు దైవం మీదకు మళ్ళిందేమిటి?'' అన్నాడు శామ్.

''ఒక కార్యంమీద వున్నాను దేవుడి ఆశీస్సుల కోసం వచ్చాను.'' అన్నాడు రాబర్టు.

''బయట దొరకని ప్రశాంతత గుడిలో తప్పక దొరుకుతుంది. దేవుడి అండ కొండంత ధైర్యంగా వుంటుంది మనసుకు హాయిగా వుంటుంది.'' అంది రాబర్టు దగ్గర సంకోచం పోయిన రీటా.

మాస్ ముగించుకొని ఇంటివైపు నడక ప్రారంభించారు. రోడ్లకు ఇరువైపులా ఇళ్ళముందు రకరకాలరంగులతో.. వుల్లికాడల్లా పొడుగు.. చివర గన్నెల్లాంటి పూలు. ఎంతో అందంగా కన్పిస్తున్నాయి.

ఆసక్తిగా చూస్తున్న రీటాతో, రాబర్టు, ''చలికాలం తరువాత వచ్చే వసంతకాలానికి ఆహ్వానంగా.. ఈ పూలు, క్రోకస్‌తో ప్రారంభం అయి, డాఫడిల్స్ (daffodils), హైసింత్ (Hyacinth), లిల్లీస్ (Lillies) అలా, అలా ఎన్నోరకాల పూలతో, కనువిందు చేస్తూ... సమ్మర్.. అక్కడ నుండి ఫాల్ లోకి ప్రవేశించి యోగనిద్రలోకి వెళ్ళిపోతాయి.

ఇక్కడ అడుగు ఎత్తుకాడతో ఒంకీ కర్రలా ప్రక్కకు తిరిగి.. బంగారపు రంగులో.. గంధం గన్నెలా.. దంతంతో చేసిన రేకుల మధ్య కూర్చొని వున్న, ఈ నాలుగు అంగుళాల పువ్వు, డాఫొడిల్. చిక్కని పసుపుతో కొన్ని, పూర్తి తెలుపులో కొన్ని, తెలుపు, పసుపు మిశ్రమంలో కొన్ని వున్నాయి.

ద్రాక్షపళ్ల గుత్తులో, పైనాపిల్ షేపులో, సువాసనతో.. 8,10 అంగుళాల ఎత్తులో వుండే.. బ్లూ, పర్పుల్, రెడ్, పింక్ రంగుల్లో వున్న పూలు హైసింత్.

టర్కీ దేశస్థులు వేసుకొనే తలపాగాపేరు టూలిబెండ్ అట. దాని పేరే ఈ పూలకు టూలిప్స్ పెట్టారు. ఒక కాడ, ఒక పువ్వు. అడుగు ఎత్తు.. చివరిలో 3,4 అంగుళాల వ్యాసంతో అందమైన గిన్నెలాంటి పూవు. రకరకాల రంగుల్లో వున్నాయి. ఈ పూల జీవితాలు వారం రోజులే అయినా, వాటి అందాలు మాత్రం, చెరగని ముద్రవేసి గాని వెళ్ళవు. ఈ పూల అందాలను చూసి.. టూలిప్స్ పువ్వుల్లాగే, అందంగా వైన్ గ్లాసెస్ చేశారు. వైన్ డెలికేట్ డ్రింక్. వైను త్రాగే అమ్మాయిలూ డెలికేటే...'' అన్నాడు.

శామ్యూల్ అందుకొని '' ఆ.. ఇక్కడ పూలు అందంగా ఉంటాయి. అమెరికా అమ్మాయిలు తెల్లగా వుంటారు. అయితే ఇక్కడ పూలకు సువాసన లేనట్లే. నడవడిలో మగరాయుళ్ళలా వుండే అమ్మాయిల్లో ఆకర్షణ ఉండదు.'' అన్నాడు ఎగతాళిగా.

''అంతేలే, కొందరికి అమెరికా వాతావరణం పడదు. కొందరికి అమెరికా తిండి పడదు. అమెరికా పువ్వులు పడవు. అమెరికా అమ్మాయిలు పడరు. జీవితవిధానాలు పడవు. మరి, ఈ దేశంలో ఎందుకు వున్నట్లో?...''

ఇద్దరి మాటలు వింటున్న రీటా నవ్వుకొంది. ఒకరు సాంప్రదాయవాది. మరొకరు హేతువాది. ఇద్దరూ స్నేహితులు. వాళ్ళను అలా వుంచిన శక్తి ఏమిటి? భాషా? లేక మాటలకు అందని స్నేహమా? అలోచిస్తూనే పూల అందాలు చూడడంలో ఐక్యం అయిపోయింది.

✿✿ ✿✿ ✿✿

రోజులు గడచిపోతున్నాయి. రోజులానే రీటా నెమ్మదిగా, పరిసరాలను చూస్తూ మెల్లగా నడుస్తోంది. పార్కు దగ్గరగా వచ్చింది. ఎండిపోయినట్లున్న చెట్లన్నీ ఎత్తయిన చెట్లు చిటారు కొమ్మల దగ్గరనుండి, చిన్న చిన్న రెమ్మల వరకూ చివర్లలో లేత ఆకుపచ్చరంగు అద్దినట్లు కన్పిస్తున్నాయి. కొన్ని చెట్లకు కుంకుమ అద్దినట్టుగా వుంది. చెట్ల బెరడు పగుళ్ళ సందునుండి పచ్చదనం తొంగి చూస్తున్నది. గాలికి ఆరబెట్టుకుంటున్నట్లు, విరబూసిన జుత్తులా, పసుపురంగు ఈనెల ఆకులతో, వీపింగ్ విల్లో వూగుతోంది. ఇంకా, చిక్కని పచ్చదనం సంతరించుకొని పచ్చిక, పార్కుమధ్యలో కార్ టైర్స్‌ని చిన్ని చిన్న ముక్కలుగా తరిగి చదరంగా చేసిన బెడ్... దానిమీద మంకీ బార్స్.. పిల్లలు పడినా దెబ్బలు తగలని ఏర్పాటు.. అక్కడక్కడా బెంచీలు. మనుష్యుల సందడిలేదు. అయితే, రోజూ ఆసక్తిగా చూసే జాగింగ్ జంట వేరే మూడ్‌లో కన్పిస్తున్నారు. హైస్కూలు పిల్లల్లా వుంటారు ఒకరి కళ్ళలోకి ఒకరు చూసుకోవడాలు.. కౌగలించుకోవడాలు.. ముద్దులు పెట్టుకోవడాలు, అప్పటికప్పుడే నవ్వుకోడాలు... ప్రపంచంతో సంబంధంలేనట్లే కన్పించే ఆ జంట ఈ రోజు వేరే విధంగా వున్నారు. పార్కు, రైలింగ్ మీద అమ్మాయి కూర్చొనివుంది. అమ్మాయికి ఎదురుగా కాళ్ళమధ్య నిలబడి, అమ్మాయిని కదలకుండా బంధించి వుంచాడు. ఏదో మాట్లాడుతున్నాడు. నిరసనగా ముఖం తిప్పుకొంటుందే తప్ప.. మామూలుగా ముద్దులు ఈయడంలేదు. వేళాపాళా లేదన్నట్లుండే ఆ జంటకు ఏమైంది? అమెరికాలో, ఆడపిల్లలు అలగరు అనుకొంది. ఏ దేశం అడపిల్లకైనా అలగడం జన్మహక్కులా వుంది! పాపం ఏమైందో! స్తబ్దుగా నిలబడిపోయింది, ఏమీతోచని మనిషిలా రీటా.

''ఏమిటలా నిలబడిపోయావు, రోడ్డు మధ్య?'' అన్న పిలుపుతో ఈలోకంలోకి వచ్చింది రీటా. తననీ పరిస్థితిలో రాబర్టు గమనించినందుకు సిగ్గు కల్గింది రీటాకు.

అదేమీ గమనించనట్లుగా, చెట్టుమీద జంట పక్షుల్ని చూపిస్తూ, ఎంత బాగున్నాయో చూడు, శీతాకాలంలో దక్షిణ దిశవైపు వెళ్ళి స్ప్రింగ్ టైముకి తిరిగివస్తాయి. ఆడవాళ్ళుకూడా పక్షుల్లాంటి వాళ్ళే. సంసారమనే పంజరంలో ఇరుక్కుపోతారు. ఇంట్లో స్వేచ్ఛలేదు. బయటికి వెళ్తే సేఫ్టీ లేదు. ప్చ్! రోజా ఏమీ మాట్లాడలేదు.

నడక ప్రారంభించాడు. ''రీటా, కథాస్థలం మారితే, పాత్రలు మారకపోయినా, ముగింపు మాత్రం తప్పక మారుతుంది.'' అన్నాడు నాందిగా. రాబర్టునే చూస్తోంది చెప్పు అన్నట్లు.

'' లైలా మజ్నూ, రోమియో, జూలియట్, పార్వతి, దేవదాసుల ప్రేమగాథల్ని, వారి ప్రాణత్యాగాల్ని తలచుకొన్నప్పుడల్లా, ప్రేమకు ప్రేమికులకు

తీరని అన్యాయం జరిగినట్లు తెలుస్తుంది. సంఘం ఎంత చెడ్డదో, ఎంత కఠినమైనదో తెలుస్తుంది. అదే పాత్రలకు కథాస్థలం మారి, అమెరికా అయితే ఊహించు. ఇందాక పార్కులో చూసిన జంటలాగే, లవ్వీడవ్వీగా, అల్లిబిల్లిగా అల్లుకుపోయి, అడవిలా అభివృద్ధి అయిపోయి, ప్రేమ బృందావనం అని పాటలు పాడకుంటూ వుండే పని..'' అన్నాడు విచారంగా.

రాబర్టు మాటల్లో అన్యాయం జరిగిందన్న ఆక్రోశం, ప్రేమికులపట్ల సానుభూతి కన్పించాయి రీటాకు. తను ఎప్పుడూ అలా ఆలోచన చెయ్యలేదే అనుకొంది. ఇద్దరూ నడుస్తున్నారు అపార్టుమెంటు వైపు.

''రీటా ఈరోజు ఏమిటో తెలుసా?'' ''శుక్రవారం.''

''అవును, ఫ్రైడే, గుడ్ ఫ్రైడే. ఏసుక్రీసును సిలువవేసిన రోజు. స్టాక్ఎక్స్చేంజ్ పడిపోయిన రోజు. ఫ్రైడే ది థర్టీన్త్ జ్ఞాపకమే కదూ! మతం మీద నమ్మకం వున్నవాళ్ళకు, లేనివాళ్ళకు కూడా విచారం కల్గించేరోజు. ప్రాణం పోకడ, వాన రాకడ చెప్పలేం అన్నారు. దానికి మనం సొమ్ము పోకడ అని చేర్చి, ప్రాణం పోకడ, వానరాకడ, సొమ్ము పోకడ అని చెప్పుకొంటే, ఒక చిత్రం తెలుస్తుంది. మొదటి రెంటికి, నేర్చుకునేదానికి స్కూల్స్ వున్నాయి. కొంతవరకైనా వాటిగురించి చెప్పే దానికి ఆస్కారం వుంది. మూడవదానికి మాత్రం స్కూల్స్ లేవు!''

రాబర్టు ఈ రోజు కాస్త పిచ్చిగా మాట్లాడుతున్నాడని మనసులో అనుకొని, పైకి మాత్రం గుడ్‌ఫ్రైడేలో ఇంత బాడ్ వుంటే గుడ్‌ఫ్రైడే అని ఎందుకన్నట్లు చెప్పు అంది.

''ఏమిటి అంటే.. హోప్, టెంప్టేషన్స్ మనిషిని చాలెంజ్ చేస్తూనేవుంటాయి. క్రింద పడినప్పుడే, రెట్టించిన ఉత్సాహం పుట్టి, ముందుకు వెళ్ళే ధైర్యం వస్తుంది. అదే గుడ్ అంటే. ఏ రంగంలో అయినా గొప్పవాళ్ళ చరిత్ర చూస్తే.. అందరూ క్రిందపడ్డవాళ్ళే మొదట. తరువాతే గొప్పతనం సాధించారు. నిరాశలోనుండి ఆశ..రాత్రి తరువాత పగలు తప్పక వస్తాయి.

గుడ్‌ఫ్రైడే నుండి మూడవరోజు క్రైస్ట్ సమాధినుండి లేస్తాడని, క్రైస్తవులు ఈస్టర్ సన్‌డే సెలెబ్రేట్ చేసుకొంటారు. ఇంచుమించుగా జూయిష్ వాళ్ళు పాస్ ఓవర్ చేసుకొంటారు. హిందువులు శ్రీ రామనవమి ఉత్సవాలు చేసుకొంటారు. అందరి ఉత్సాహం ఒకటే. పంటలు పండని శీతాకాలం తరువాత వచ్చే వసంతకాలానికి ఆహ్వానమూ, నూతనజీవితానికి నాంది. ఉత్సాహం వురకలు వేస్తే, గమ్యం చేరడం ఎంతోసేపు? ఇంకో సంగతి నీకు తెలుసా? ఈస్టర్ సన్‌డే నుండి డేలైట్ సేవింగు మొదలవుతుంది. టైమ్ నొక్కివదలిన స్ప్రింగ్‌లాగే, ఒక గంట ముందుకు గెంతుతుంది.''

''దానర్థం ఏమిటి? దీనికి కూడా గుడ్, బాడ్ అంటూ ఏమైనా వున్నాయా?'' అంది నవ్వుతూ.

'' ఎందుకు లేవు? వున్నాయి. పూజ అయిన తరువాతే ప్రసాదం. వంటైన తరువాతే భోజనం అన్నట్లు, ముందుగా కథ చెపుతాను.

టైముకి మనిషికి అవినాభావసంబంధం వుంది కనుక, ముందుగా అమెరికా మనుష్యుల గురించి తెలుసుకొందాం. మనుష్యుల్ని వైట్ కాలర్డ్ పీపుల్, బ్లూ కాలర్డ్ పీపుల్, బ్లాక్ కాలర్డ్ పీపుల్ అని చెప్పుకోవచ్చు. మొదటిరకం వాళ్ళు ఎన్నో ఇండస్ట్రీస్‌లో వుంటారు. ఉదాహరణకు ఇన్స్యూరెన్స్ ఇండస్ట్రీ తీసుకొందాం - అమెరికా భయాలకు పుట్టినిల్లు. భీమా కంపెనీలకు పుట్టినిల్లు. జంతువులకైనా, మనుష్యులకైనా భయం అనేది సహజగుణం. దీనినే వాళ్ళు చిలవలు పలవలుగా రెచ్చగొట్టి మానసికంగా మనం వాళ్ళ చేతుల్లోకి వెళ్ళిపోయేలా చేస్తారు. మనం ఇండియా నుండి వస్తున్నప్పుడు ట్రావెల్ ఇన్స్యూరెన్స్‌తో ప్రారంభించి, హెల్త్ ఇన్స్యూరెన్స్, లైఫ్ ఇన్స్యూరెన్స్, కార్ ఇన్స్యూరెన్స్, హోమ్ ఇన్స్యూరెన్స్, చేసే వుద్యోగాన్ని బట్టి మాల్ ప్రాక్టీస్ ఇన్స్యూరెన్స్,, కొనుక్కున్న బట్టలకు ఇన్స్యూరెన్స్, నగలకు ఇన్స్యూరెన్స్, ఇలా టపా కట్టేంతవరకూ ఇన్స్యూరెన్స్ కంపెనీ గుప్పెట్లో వుంటాము.

బాంకింగ్ ఇండస్ట్రీని చూస్తే, ప్లాస్టిక్ మనీ వీళ్ళ ఆయుధం. నిత్యావసర వస్తువులు కొనుక్కొనేదానికి అప్పులు, కార్లు కొనుక్కునేదానికి అప్పులు, ట్రావెల్ చేసేదానికి అప్పులు. వీళ్ళ దయలేనిదే, ఇండియాలో డెత్‌బెడ్ మీదవున్న పేరెంట్ ఆఖరుచూపుకూడా దక్కదు.

ఇంకా ఎన్నో రకాల స్కీములు. అందరూ మనల్ని వుద్ధరించేవారే. అందరూ మనల్ని మిలియనీర్స్‌ని చేద్దామని చూసేవాళ్ళే. మిలియనీర్ కావాలని ఎవరికి ఆశవుండదు? లాటరీ స్కీములు, పిరమిడ్ స్కీములు, స్వీప్‌స్టేక్స్ స్కీములు. ఇలాంటివి చాలా చాలా వున్నాయి. వీటన్నింటిలోనూ వైట్ కాలర్డ్ పీపుల్ పైచేయిగా వుంటారు. వీళ్ళు బుద్ధిజీవులు. 75 శాతం బుద్ధి, 24 శాతం శారీరక శక్తి. 75 శాతం అని ఎందుకన్నానంటే, 75 శాతం వున్న ఏ పార్టీ అయినా పవరులో వుంటుంది. 75 శాతం ఒప్పుకుంటే, ప్రెసిడెంట్ నయినా దించేయవచ్చు. వైట్ కాలర్డ్ పీపుల్ మంచి క్రిటిక్స్ కూడా. ఎలావుండాలో మాటల్లో చెప్పగలరు గాని, చేతల్లో చేతకానివాళ్లు.

వీళ్ళ ఆలోచనలను చేతల్లోకి మార్చగలశక్తి వున్నవాళ్ళు బ్లూకాలర్డ్ పీపుల్. వీళ్ళకు శారీరకబలం 75 శాతం, బుద్ధిబలం 25 శాతం వున్నవాళ్లుగా వుంటే సరిపోతుంది. వంచినతల ఎత్తకుండా ఆఫీసుల్లోనూ, కార్ఖానాలలోను, రోడ్లమీద రకరకాలుగా కష్టపడేవాళ్ళు. జనాభాలో అత్యధికశాతంలో వున్నవాళ్ళు. దేశాన్ని రక్షించేవారు. పాడిపంటలు వృద్ధిచేసేవాళ్లు. సృష్టికి ప్రతిసృష్టి చేసే బ్రహ్మలు. చిటికెలమీద అక్షయపాత్రలో నుండి అన్నం సృష్టించగల అన్నపూర్ణలు. సాధారణంగావుండే అసాధారణ మనుష్యులు. వీళ్ళనే ముద్దుగా, ప్రేమగా గొర్రెలు అంటారు. జీసస్‌కి గొర్రెలంటే ఇష్టం. అందుకో మన ప్రార్థనలో ప్రభూ, మేము గొర్రెలము, నీవు మా కాపరివి అంటూ ప్రభువు దయకోసం ప్రార్థన చేస్తూంటాము. గొర్రెల్లాంటి ప్రజలుంటే ఏ దేవుడు సంతోషపడడు? ఏ బాబా సంతోషపడడు? ఏ నాయకుడు సంతోషపడడు?

మూడవవర్గం వలారు బ్లాక్ కాలర్డ్ పీపుల్. వీళ్ళు పగలు కనిపించరు. ఇందులో దగాకోర్లు, ఝూటాకోర్లు, డ్రగ్ పుషర్స్, బర్గ్లర్స్, రేపిస్టులు, సైకాటిక్ కిల్లర్స్, మనీ లాండరర్స్. ఇలా రకరకాల క్రిమినల్స్ వుంటారు. దౌర్జన్యం, డబాయింపు, మోసం, హింస, హత్యలు వీళ్ళ ఆయుధాలు.''

భయంగా రాబర్టువైపు చూస్తూ, ''ఇక చాలుగాని ఆ గుడ్ న్యూస్, ఇచ్చేయి బాబూ'' అంది.

''భయం లేదులే. డే లైట్ ఒక గంట పొడుగు అవడం వల్ల బ్లాక్ కాలర్డ్ పీపుల్‌కి, ఒక గంట బిజినెస్ నష్టం. ఇది వాళ్ళకు బాడ్ న్యూస్. క్రైమ్ తగ్గడం వల్ల వైట్ కాలర్డ్ పీపుల్‌కి కూడా కొంచెం బిజినెస్ తగ్గవచ్చు.మనకు గుడ్‌న్యూస్ ఏమిటంటే ఒక్క గంటైనా ప్రాక్టికల్‌గా భయం నుండి విముక్తి పొందడమే. చీకటిలో వున్న భయం వెలుతురులో వుండదుగా! ఆర్డినరీ మనిషి అంటే ఆటు బ్యూరోక్రాట్స్‌కి ఇటు క్రిమినల్స్‌కి మధ్య సాండ్‌విచ్ అయినవాడు భయం, అప్పులు, కోరికలు అనే త్రిశంకుస్వర్గంలో నివసించేవాడు. వలలో పడిన

చేపలు తప్పించుకోలేవు. రోజుకు ఆరువేల చేపలు అమెరికా చేరుకుంటున్నాయట." అప్పటికే బిల్డింగ్ ముందుకు వచ్చేశారు. సరే మళ్ళీ కలుద్దాం. అప్పటివరకూ శలవు అంటూ రాబర్టు వెళ్లిపోయాడు.

❀❀ ❀❀ ❀❀

లోపలికి వెళ్తూ, నిజమే, రాబర్టు చెప్పినట్లు శామ్యూల్ ఏ రోజైనా చెప్పిన టైమ్‌కి ఒకగంట లేటయినా చెప్పలేని దిగులు అవుతుంది. ప్రాణం ప్రాణంలో వుండదు. ఎన్ని పిచ్చి ఆలోచనలు వస్తాయో! అద్దాల కిటికీ దగ్గర నిలబడి ఎంతగా, ఎదురుచూస్తూ నిలబడివుంటుందో, శామ్యూల్‌కి ఎలా తెలుస్తుంది? వచ్చిన తరువాత, వచ్చానుగా, ఎందుకు విచారం? అని ఒక్క వాక్యంతో, మౌనం ధరించే మనిషిమీద పిచ్చికోపం వస్తుంది. ఇదంతా టైమ్ మహాత్యమేగా?

ఆరోజు భోజనాల దగ్గర రాబర్టు అన్న మాటల్ని ఒప్పగించింది శామ్యూల్‌కి. అంతా విని, " వాడు ఇంకో సంగతి మరచిపోయాడు, నీకు చెప్పడం. కడుపునిండా తినగలిగేది, కంటినిండా నిద్రపోయేదీ కష్టపడేవాళ్ళే. వాడితో మాట్లాడవద్దని చెప్పాను ఇంతకుముందు. వాడు బుఱ్ర తినేస్తాడు. ప్రార్థన చేసుకొని పడుకుందాం రా. "అంటూ సంభాషణకు ఫుల్‌స్టాప్ పెట్టేశాడు. నడుం వాల్చగానే శామ్యూల్ నిద్రలోకి జారిపోయాడు.

రీటాకు అర్థం కాలేదు. ఒక మనిషితో మాట్లాడడం ఒక సంగతి. ఏమి మాట్లాడాడు అన్నది వేరే సంగతి. రాబర్టు మంచివాడా, చెడ్డవాడా అన్నది రాబర్టుకు సంబంధించిన విషయంకానీ, రాబర్టు చెప్పిన సంగతుల్లో నిజనిజాలు తెలుసుకోవాలన్న ఉత్సాహంతో , మాట కదపబోతే వాడు బుఱ్ర తినేస్తాడు అని ఒక్క వాక్యంలో కొట్టిపడేశాడు శామ్. ఆలోచనలతో చాలాసేపు నిద్రపట్టలేదు రీటాకు. పడుకొనివున్న శామ్యూల్ని చూస్తూ కూర్చుంది.......... (ఇంకావుంది).

## Yaksha – A quiz on Hindu Mythology Awareness

1. Who was sent by the Pandavas to negotiate with the Kauravas for five villages after the completion of their exile
2. Whose side did Balarama take in the Kurukshetra war
3. Name the divine lecture delivered by Lord Krishna on the battleground of Kurukshetra which is an essence of the vedas and upanishads
4. Who was the Commander of Kaurava forces during the first 13 days of the war?
5. Name the person who was responsible for the downfall of Bheeshma
6. Name the style of formation of troops Drona had used to protect Duryodhana
7. Who was the warrior on Pandava side who penetrated the formation set by Drona but failed to come out of it?
8. What did Yudhistir refer to when he confirmed to Drona, "Ashwattama is certainly dead!"
9. Who killed Drona?
10. Who took over as the Commander of Kaurava forces after Drona?

**Answers**

1. Lord Krishna 2. He was neutral 3. Bhagavat Gita 4. Bheeshma 5. Shikhandi 6. Padmavyuha 7. Abhimanyu 8. An elephant named Ashwattama 9. Drishtadhumna 10. Karna

Compiled by Sai Sivanand Tunuguntla, Parlin NJ

## Some Unaudited TFAS Accounts for 1999

### YOUTH PICNIC:

Mercer County Park
July 18, 1999
Attendance: 12 youths

| | | |
|---|---|---|
| Park Fees: | $ | 85.00 |
| Food: | $ | 25.00 |
| Flyers: | $ | 25.00 |
| Misc: | $ | 15.00 |
| **Total Expenses** | **$** | **200.00** |
| ***Net Expense to TFAS*** | ***$*** | ***200.00*** |

### SRUTHI LAYALU:

Bridgewater Temple
July 25, 1999,
Attendance: About 75

| | | |
|---|---|---|
| Admission Collection: | $ | 685.00 |
| Vendors & Sales | $ | 50.00 |
| Donation: | $ | 50.00 |
| **Total Income:** | **$** | **785.00** |
| Rent | $ | 200.00 |
| Veena Artist | $ | 200.00 |
| Sitar Artist | $ | 400.00 |
| Mridangam: | $ | 50.00 |
| Flyers & Flowers | $ | 125.00 |
| **Total Expenses** | **$** | **975.00** |
| ***Net Loss to TFAS*** | ***$*** | ***190.00*** |

### FAMILY PICNIC:

Duke Island Park, Bridgewater, NJ
August 14, 1999
Attendance: 135

| | | |
|---|---|---|
| Admission Collection: | $ | 612.00 |
| Food (Trustees Cooking) | | Free |
| **Total Income:** | **$** | **612.00** |
| Flyers | $ | 125.00 |
| Park | $ | 75.00 |
| Snacks & Gifts | $ | 212.00 |
| **Total Expenses:** | **$** | **412.00** |
| **Net Profit to TFAS:** | **$** | **200.00** |

### HARIKATHA:

Bridgewater Temple
Aug. 29, '99
Cosponsor: Hindu Temple
Attendance: 92

| | | |
|---|---|---|
| Admission Collection: | $ | 592.00 |
| **Total Income:** | **$** | **592.00** |
| Flight Tickets | $ | 176.00 |
| Artists | $ | 300.00 |
| Miscellaneous | $ | 36.00 |
| **Total Expenses:** | **$** | **512.00** |
| **Net Savings** | **$** | **80.00** |
| Split 50/50 Temple and TFAS | | |
| **Net Proft to TFAS:** | **$** | **40.00** |

**........ TFAS**

# స్వప్నభంగం - 2

-ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, Hyderabad, AP

(గత సంచిక తరువాయి)

తెనాలిలో శ్రీనాథుడికి సన్మానం జరిగింది. స్థానిక నటరాజ కళాసమాఖ్య వారు తమ వార్షికోత్సవ సందర్భంలో శ్రీనాథుడికి ఈసారి సన్మానం చేయాలని నిశ్చయించుకున్నారు. అతి కష్టం మీద శ్రీనాథుడు అంగీకరించాడు. సన్మాన సభకు మంగతాయారును రమ్మన్నాడు. కాని రాలేదు. శ్రీనాథుడే బస్సెక్కి తెనాలి చేరాడు - కార్యకర్తలు చాలా గౌరవంగా చూశారు శ్రీనాథుణ్ణి. సభ ప్రారంభమైంది.

అధ్యక్షోపన్యాసంలో ఆయన చెప్పారు - శ్రీనాథుడు కేవలం మన మండలమే కాదు మొత్తం ఆంధ్రదేశం గర్వించదగ్గ కవి. ఇలాంటి భావుకుడు మన జిల్లావాడు, అందులోనూ మన తాలూకా వాడు కావడం మన అదృష్టం. మన తెనాలికి పక్కన ఈమని వాడు కావడం ఇంకా ఇంకా మన సౌభాగ్యం. రచయితలను మనం ఇకమీద జిల్లాల స్థాయిలో విభజించి చూడాలి. పూర్వం శ్రీనాథుడి రెడ్డి రాజ్యానికి మండన మిత్రుడి కర్ణాటక రాజ్యానికి చాలా దెబ్బలాట వుండేది. (" మండన మిత్రుడు కాదు డిండిమభట్టు " అని ఒకరి కేక) క్షమించండి - ఇందాకే బోస్ రోడ్‌లో శంకర జయంతి సభలో పాల్గొని వచ్చాను - అందుకని పొరపాటు పడుతున్నాను. అలా డిండిమభట్టును అలనాటి శ్రీనాథుడు ఓడించడం వల్లనే రెడ్డి రాజ్యానికి కీర్తి ప్రతిష్టలు లభించాయి. సోదరులారా! మనమంతా ఇకమీద ఒక నవ సమాజ నిర్మాణానికి నడుం కట్టి వున్నాము. అధికోత్పత్తి మన లక్ష్యం. అన్ని రంగాలలోను ఎక్కడికక్కడ సర్వతోముఖాభివృద్ధి, స్వయం సమృద్ధి ఆదర్శాలుగా మన కార్యక్రమాలు ఏర్పాలు చేసుకున్నాం. కాబట్టి రచయితలల్లో కూడా మనం అధికోత్పత్తిని, స్వయం సమృద్ధిని సాధించాలి. పొగాకును ఎలా మనం గుంటూరు తెనాలి నుండి విదేశాలకు ఎగుమతి చేస్తున్నామో అలాగే రచయితలను కూడా ఇతర దేశాలకు ముఖ్యంగా ఇతర రాష్ట్రాలకు అందివ్వగలగాలి. ఇతర ప్రాంతాల వారు మనలను మిగులు రాష్ట్రంగా ఆదర్శ ప్రాంతంగా గుర్తించాలంటే మనం శ్రీనాథుడి వంటి రచయితలను ఎక్కువగా ప్రోత్సహించాలి. ఇప్పుడు రైతులకు మనం ఎలా రుణాలు ఇప్పించి అధికోత్పత్తి నిచ్చే వంగడాలను సప్లయ్ చేస్తున్నామో అలాగే మనం అక్షరాస్యుడైన ప్రతివాడికి తక్కువ ఖరీదుకు కలాలూ కాగితాలు సప్లయ్ చేయించాలి. ఇల్లిల్లూ ఒక కర్మాగారం కావాలి. ఒక సాహిత్య మందిరం కావాలి - ఒక శారదా సుందరం కావాలి - (చప్పట్లు) సోదరులారా! ఇప్పటికే అకాలమయింది. శ్రీనాథుని వంటి కవులు ఎక్కువ సంఖ్యలో రావడానికై కవులు కాలేజీలు కొన్ని స్థాపించాలని మనం స్థానిక ఎం.ఎల్.ఏ. ల ద్వారా మంత్రి వర్గంపై ఒత్తిడి తీసుకురావాలి. (చప్పట్లు) అలాంటి కాలేజీలు తీసుకురాకపోతే మనం ఓట్లు వేసేదిలేదు........ (దీనికి సగం మంది మాత్రమే చప్పట్లు కొట్టారు) మొన్న చూడండి విజయవాడ కవతల పదిబెడ్ల హాస్పిటల్ స్థానిక కార్యకర్తల సహకారంతో చందాలతో నిర్మించి ప్రారంభోత్సవం చేసి వచ్చాను. ఆనాడు చెప్పాను. ఇది నూరు బెడ్ల హాస్పిటల్ కావాలి (చప్పట్లు) ఆ వూరు వూరు ఓ పెద్ద హాస్పటల్‌గా మారాలి. అక్కడ ఇక ఇళ్ళూ మనుషులూ మిగలకూడదు (చప్పట్లు) అలాగే మిత్రులారా! మనం శ్రీనాథుని వంటి కవులను పోషించాలి - ఇలాంటి శారదామూర్తులే గుంటూరు, విజయవాడ, ఒంగోలు, కాకినాడ, విశాఖ, హైదరాబాదు వంటి ప్రాంతాలకు ఆదర్శంగా వుండి వీరి నుండి వారంతా స్ఫూర్తి పొందాలి. ఈ సభకు నన్ను అధ్యక్షత వహించమన్నందుకు కృతజ్ఞుణ్ణి - మరో సమావేశంలో పాల్గొనాలి - జైహింద్" - అధ్యక్షుల వారు లేచి వెళ్ళారు. దానితో నటరాజ కళా సమాఖ్య అధ్యక్షుడే సభకు అధ్యక్షుడుగా కూర్చొని కార్యక్రమం నిర్వహించాడు. ఆ రాజకీయవేత్త వెళ్ళడంతో సభలో గ్లామర్ తగ్గింది. సభాధ్యక్షుడు శ్రీనాథునితో " ఇప్పటికే కాలతీతమైనది. క్లుప్తంగా ఓ నాలుగైదు నిమిషాలు మాట్లాడి ముగించండి " అన్నాడు. శ్రీనాథునికి నిరాశ కలిగింది. తన సాహిత్యం ఏ రకంగా కీట్సు షెల్లీల కంటే గొప్పదో ఈ సభలో నిరూపించాలనుకున్నాడు. వర్డ్స్ వర్తు కన్నా ఎలా కొత్త ప్రకృతి సౌందర్యాన్ని తాను ప్రదర్శించాడో వివరించాలనుకున్నాడు. కృష్ణశాస్త్రి, రాయప్రోలు, టాగూరు వంటి కళాశిల్పుల కవిత్వాన్ని గురించి వ్యాఖ్యానించాలనుకున్నాడు. తానసలు ' తిరుపతయ్య' అన్న పేరును కళాత్మకంగా ఎలా మార్చుకున్నాడో చెప్పాలనుకున్నాడు. తిరు అంటే శ్రీ - పతి అంటే నాథుడు కాబట్టి ' శ్రీనాథుడు ' అని పెట్టుకున్నాడు. నేనేమీ వెర్రి వ్యామోహంతో కొండశ్రీ, గుండుశ్రీ, చెట్టుశ్రీ, గుట్టశ్రీ అని శ్రీని చివర తగిలించుకోవాలనే వ్యామోహంతో ఈ పని చేయలేదు - నాకు శ్రీ ముందే వచ్చింది - అది స్వభావసిద్ధంగా పేరులో అంతర్భాగంగానే వచ్చింది. అని వివరించాలనుకున్నాడు - కొంచెం కొంచెం వివరించాడు కూడాను - కాని అధ్యక్షుల వారు ' శ్రీనాథుల వారూ, ఇక చాలించండి ' అని హెచ్చరిక.

హతాశుడై శ్రీనాథుడు ప్రసంగాన్ని ముగించాడు. ఆ తర్వాత పూలదండ వేశారు.

ముఖాన వీర కుంకుమ పెట్టి చందనం చల్లి తాంబూలం ఓ ఖాదీ శాలువా ఇచ్చి సత్కరించారు.

అక్కడితో సన్మాన సభ ముగిసింది. తర్వాత నాటకాలు

శ్రీనాథుడు కార్యకర్తలకు కృతజ్ఞత చెప్పి త్వర త్వరగా బస్‌స్టాపుకు చేరాడు - వల్లభాపురం పోయే ఆఖరి బస్సు చెడిపోయింది - గత్యంతరం లేక స్టేషను చేరి ఓ ప్యాసెంజరు బండిలో అర్ధరాత్రికి దుగ్గిరాల చేరి అక్కడి నుండి నాలుగు కిలోమీటర్లూ నడుచుకుంటూ తొలికోడి కూసే వేళకు ఇల్లు చేరాడు - " మధురమైన వేదనలో ఆర్ద్రమైన భావన, రసార్ద్రమైన భావనలో విధుర సుధా మాధురి - ఉషా! ఓ ఉషా! నా ఉషా! " అని తెల్లవారుజాముపై ఓ పాట పాడుతూ " తాయారూ - తాయారూ " - అని తలుపు కొట్టాడు.

మంచి నిద్దురలో వుందామె. లేచి విసుగ్గా తలుపు తీసింది.

" ఏమండీ ఎంత టైమయింది ఇప్పుడు "

" తెల్లవార వస్తోంది. ఉషాదేవి తెలివెన్నెల వెన్నెల తోరణం చూడు'

"ఇంత రాత్రి వచ్చారేం ".

" బస్సులేదు - అందుకని .......... "

" అక్కడే వుండి తెల్లవారాక రాకపోయారా " -

" లేదు తాయారూ - జీవితంలో అందమైన ఒక ఉషస్సును తెనాలి డ్రైనేజీ కాలువల పక్కన వృథా చేయదలచుకోలేదు - అందుకని ...."

తాయారు మాట్లాడకుండా పడుకున్నది.

ఎలాగో నిద్రపోయింది మళ్ళీ - భర్త మాత్రం ఏదో ' ఉషాసుందరీ' అంటూ పాడటం ఆమెకు మగతగా విన్పడుతూనే వుంది.

తెల్లవారి లేచాక ప్రశ్నించింది ' ఏం చేశారండీ సన్మానం? "

శ్రీనాథుడు సన్మాన వివరాలన్నీ చెప్పాడు. తన్ను ఎలా అధ్యక్షుడు పొగిడిందీ ప్రేక్షకులు ఆదరించిందీ వివరించాడు -

" అదంతా సరే, ఎంత డబ్బిచ్చారు? "

" డబ్బా!" ఆశ్యర్యంగా ముఖం పెట్టాడు శ్రీనాథుడు.

తాయారుకు కోపం వచ్చింది

" ఎందుకేమిటండీ - ఖర్చు పెట్టుకోవడానికి - మంచి ఆవు నెయ్యి కిలో నలభై రూపాయలు - మొలకొలుకుల బియ్యం కిలో మూడురూపాయల డెబ్భై అయిదు పైసలు - కందిపప్పు కిలో ఐదు రూపాయల ఇరవై పైసలు - ఉప్పు. ముష్టి ఉప్పు నా చిన్నతనంలో రూపాయికి ఇరవై మానికలు పోసి వెళ్ళడం ఎరుగుదును - ఇప్పుడు పాకెట్ నూట ముప్పై పైసలు - ఇక పెసలు .......... "

" పోనిద్దూ, ఈ జాబితా అంతా ఎందుకిప్పుడు మంగా - "

' ఎందుకేమిటండీ - నిద్రలేచిన దగ్గిరి నుంచీ మనకు కావలసింది ఇదే - ఉప్పు, పప్పు, నెయ్యి, బియ్యం ఇవే కావాలి- మీ ఉగాదులూ ఉషస్సులూ నిశీథులూ, త్రిసంధ్యలూ ఎవడిక్కావాలట - ఉషస్సు తిండి పెట్టదు - నిశీధి నెయ్యి నివ్వదు - రాత్రిపూట చుక్కలు బియ్యాన్నీ, వెన్నెల ఉప్పునూ పప్పునూ ఎన్నడైనా ఇచ్చాయా? - చెప్పండి. నా ప్రశ్నకు సూటిగా జవాబు - '

శ్రీనాథుడు నిట్టూర్చాడు - ఒక్క క్షణం ఆగి అన్నాడు. ' అంటే నీ ఉద్దేశ్యం ఏమిటి? కవిత్వాన్ని కమర్షియలైజ్ చేయమంటావా? అక్షరాలను అమ్ముకొని శబ్ద వర్తకుణ్ణి కావాలంటావా? '

' అయ్యో ఖర్మ! మీరు అమ్మినా, మీ వద్ద కొనే తలమాసిన వాడెవడండీ - ఎవరికి కావాలి మీ ముష్టి కవిత్వాలు - ఇంతకూ మీరు మాట దాటవేశారు - వాళ్ళు డబ్బు ఎందుకివ్వలేదు- అని నేనడుగుతున్నాను. డబ్బు లేనప్పుడు సన్మానానికెందు కంగీకరించారు? కనీసం రానూ పోనూ కారన్నా ఇవ్వవద్దా - '

" చూడు మంగా - కారు మీద మోజు పెరిగితే కవిత్వం ఆస్తి నాస్తివి చికిత్సలో పడుతుంది. అప్పుడు కవిత్వం పెట్రోలు వాసన కొడుతుంది. పచ్చ కర్పూరంలో రంగరించి సింగారించిన రచయితల్లో శ్రీగంధం వాసన రాదు. - నాకేదో దేవుడు కొద్దిగా భూమి ఇచ్చాడు. ఉండనొక ఇల్లు వున్నది - భుక్తికి లోపం లేకుండా వెళ్తున్నది - కవిత్వం వ్రాయడానికి ఇంతకు మించిన దివ్య వాతావరణం మరింకేమిటి కావాలి తాయారూ - ధనాశతో పరుగెత్తినా టాల్‌స్టాయ్ కథలా ఆరడుగులే మిగులుతుంది - విలువైన ఈ జీవితాన్ని శబ్ద సముద్రలో నిబద్దం చేసి ధన్యులమౌదాము - చరితార్థులమవుదాము - చిరంజీవులమవుదాము ".

మంగ హతాశురాలైంది - మారు మాట్లాడకుండా ఇంట్లోకి వెళ్ళింది - భర్తకు వేసిన పూలదండ వాడిపోయి అక్కడ పడేసి వుంది. దాని పక్కనే ఖాదీ శాలువ - దాని మీద దుకాణం వాడు అంటించిన ఖరీదు చీటి కూడ వుంది. - పదహారు రూపాయల యాభైపైసలు - అందులో ఓ రూపాయి రానూ పోనూ చార్జీలకు వదిలింది - ముష్టిపదిహేను రూపాయల సంపాదనకా రాత్రల్లా నిద్రకాచి ఇన్ని మైళ్ళు నడిచి వచ్చింది??

వాళ్ళేం లేని వాళ్ళా ??

మొన్ననే కదా ఒక మంత్రి గారిని సన్మానించడానికి పదిహేను వేలు ఖర్చుపెట్టారు? నర్తకి పంకజగంధికి పదివేలు ఇచ్చారు -

తన భర్త ఎలా అర్థం చేసుకుంటాడీ వేదనను ?

నూట పదహార్లు, కనీసము అర్ధ నూట పదహార్లు భర్తకు రావాలని కోరుకోవడం అన్యాయమా ? అక్రమమా ??

సరస్వతికి అపచారమా??

పూర్వం మహారాజులు గుర్తించి పోషించేవారట -

ఇప్పుడెవరున్నారు ??

ప్రజలే కదా ??

వాళ్ళు శ్రీనాథుణ్ణి గుర్తిస్తున్నారా ??

వాళ్ళకీ ప్రకృతి ఉపాసకులతో పని వుందా ??

శ్రీనాథుడు జఘన శృంగారాన్ని వర్ణించలేడు. కచకుచాలపై పద్యాలు వ్రాయలేడు. కవి చౌడప్పను ఆధునికంగా ఆవిష్కరించలేడు. కాబట్టే శ్రీనాథునికి మార్కెట్ లేదు.

శ్రీనాథుడు ఖద్దరు శాలువా తప్ప సంపాదించలేడు. తానూ తన అక్కలాగా మేడ కట్టుకోవాలనీ అందులో ఓ టీ.వి, ఓ ఫ్రిజ్, ఓ ఎర్ర గుల్‌మార్గ్ ఎయిర్ కూలర్, ఓ డెకోలమ్ సోఫా కమ్‌బెడ్స్ అలంకరించుకోవాలని అనుకుంటున్నది.

తానూ ఫారిన్ నైలెక్సులు కొనుక్కోవాలనుకుంటున్నది.

అది శ్రీనాథుని సన్మానాలతో సాధ్యమా?

అసంభవం!!

మంగతాయారుకు మనస్సు వికలమైంది.

ఆమె ఏదోలా వంట చేసింది.

శ్రీనాథుడు భోంచేస్తూఅడిగాడు "మంగా! వంకాయకూరలో ఎందు కొబ్బరి కోరి వెయ్యలేదేమిటి? పైగా లవణం కూడా ఓ కల్లు ఎక్కువైంది - "

తాయారు మాట్లాడలేదు.

" ఏం మంగా - ఎందుకిలా ఉప్పు ఎక్కువ వేశావు? ।"

" అవునండీ - కొందరి బ్రతుకులు చేదుగా వుంటాయి - వారి నుండి మీ వంటి మహాకవులు తీపినెలా ఆశిస్తారు? "

.... (ఇంకా వుంది)

# సావిత్రి మామ్మ – ఉల్లిపాయ పులుసు

–ఇంగ్లీషు మూలం: రమణ ధారా, **Snellville, GA** : తెలుగు అనువాదం: వర్ధని మూర్తి

అయిదారేళ్ళ రుక్మిణికి "సావిత్రి మామ్మ" రాక పెద్ద సంపద దొరికినట్టే అనిపించింది. సావిత్రి మామ్మ రుక్మిణికి స్వయంగా మామ్మ కాకపోయినా ఆవిధంగానే చలామణి అయింది. కేవలం రుక్మిణికే కాదు మా బంధు వర్గంలో చాలామందికి ఆమె సావిత్రి మామ్మ.

తోడబుట్టిన వాళ్ళు లేని రుక్మిణికి చక్కగా తల దువ్వి, జడవేసి, పురాణాలు వినిపించి, కథలు చెప్పి, పాటలు పద్యాలు నేర్పి, గవ్వలు, గచ్చకాయలు పేకాటలు నేర్పి, వాత్సల్యంతో కష్ట సుఖాలు విని తగిన సలహాల నిచ్చే సావిత్రి మామ్మతో ప్రత్యేకమైన సంబంధం ఏర్పడింది.

తోటివాళ్ళందరూ రంగు రంగుల చీరలు కట్టి చక్కగా తల దువ్వుకుని పువ్వులు, గాజులు, నగలతో అలంకరించుకుని, ముఖాన ఎఱ్ఱని బొట్టుతో ఆనందంగా తిరిగే రోజుల్లో, మామ్మ ఒక తెల్లని బట్ట కట్టుకుని, జుట్టు లేని తలమీద కొంగు కప్పుకొని, నగలు బొట్టుతోబాటు మరి ఏ రకమైన అలంకారం లేకుండా ఎందుకు వుండేదో చిన్న రుక్మిణికి అర్థం అయేది కాదు.

మామ్మను బొట్టుతో, ఆభరణాలతో అలంకరించాలనే రుక్మిణి ప్రయత్నాలను సున్నితంగా తప్పిస్తూ వుండేది మామ్మ. అది గమనించిన ఇతర ఆడవాళ్ళు "చిన్న పిల్ల పోనీలే" అని ఊరుకునేవాళ్ళు.

సావిత్రి మామ్మకి పదేళ్ళ లేత వయస్సులో పెళ్ళయి, పద్నాలుగేళ్ళకే వైధవ్యం సంభవించింది. ఒక్కటొక్కటిగా జన్మ హక్కులయిన బొట్టు, గాజులు, పూలు, రంగు బట్టలు, జుట్టు పోయి, కేవలం తెల్లని బట్ట చోటు చేసుకుంది మామ్మ వంటిమీద.

మామ్మ రంగు బట్టలు కట్టే హక్కు, నగలు పెట్టుకునే హక్కు లేకపోయినా, వాటి నాణ్యతను పరిశీలించి, వర్తకులతో చాక చక్యంగా బేరం చేసి కొనగల నైపుణ్యం ఎప్పుడు నేర్చుకున్నదో రుక్మిణికే కాదు, పెద్దవాళ్ళకు కూడ అర్థం అయ్యేది కాదు.

శుభకార్యాలకు చీరలు, నగల విషయాలు బంధువులందరూ మామ్మను సంప్రదించాల్సిందే! పెండ్లి సంబంధాలకు సరే సరి!

సావిత్రి మామ్మ గోధుమపిండి డబ్బా మా అందరికీ పరిచయమే! ముందు గదిలో డబ్బా కనిపిస్తే, మామ్మ అప్పుడే వచ్చి వుంటుందని గుర్తు. మామ్మ కోసం ఇంట్లో, దొడ్లో, వాకిట్లో వెతికే వాళ్ళం.

కాలాన్నిబట్టి గోధుమపిండి డబ్బా కూడ రూపాన్ని మార్చుకుంది. మొదట్లో టిన్, ఇత్తడి, అల్యూమినమ్, క్రమేణా స్టైయిన్‌లెస్ స్టీల్ డబ్బాతో స్థిరపడింది. ఆ డబ్బాలో పంచదార కలిపిన గోధుమపిండి, ఒక చిన్న బేసిన్ ఉండేవి. మామ్మ కాఫీ, టీ తాగేది కాదు. మధ్యాహ్నం ఏ ఒంటిగంటకో బేసిన్‌లో షుమారుగా ఒక కప్పు గోధుమపిండిలో మజ్జిగ కలిపి, మధ్య మధ్యలో కొద్దిగా వూరగాయ నాలికమీద రాచుకుంటూ ఆ పిండిని తినేది. రాత్రి భోజనం కూడ అదే! చాలా రాత్రులు ఆ పిండి భోజనం గూడ చేసేది కాదు. ఒక గ్లాసు నిండా పాలు తాగి పడుకునేది.

అడపా తడపా మామ్మ తినే పిండిని రుచి చూసి "రోజూ ఈ పిండినే ఎలా తింటుందా?" అనికునేది రుక్మిణి. నాకు బాగా గుర్తు, అమ్మని జిలేబి చేయమని ...డం ఒకసారి. "సావిత్రి మామ్మ వస్తోందిగా ఒక వారంలో, చేయించుకు ...ంలే, బాగా చేస్తుంది" అని అమ్మ అనడం.

జిలేబి చేయడం ఒక్కటే కాదు మామ్మకు చాతనయింది. ఆమె చేయలేని వంటకం, చేతకాని పిండి వంటలు లేవు. అలా స్వీట్స్, ఊరగాయలు కూడా.

కేవలం గోధుమపిండి తింటూ మామ్మ వంటలో అంత నైపుణ్యం ఎలా సంపాదించిందో ఆశ్చర్య కరమైన విషయం.

రుక్మిణికి ఉల్లిపాయ పులుసు చాలా ఇష్టం. పులుసు కాగుతుంటే ఇల్లంతా వ్యాపించే సువాసన ఆకలిని ఇంకా ఎక్కువ చేసేది. ఎప్పుడు వేడి అన్నంలో చెంచాడు నెయ్యి వేసుకుని వేడి వేడి పులుసు పోసుకుని తిందామా అని ఆత్రంగా ఉండేది.

ముద్ద ముద్దలో ఉల్లిపాయ ముక్కలు, మధ్య మధ్యలో కరివేపాకు, కొతిమేర ఆకులతో కలిసి పోపులో వేగిన జీలకర్ర, ఆవాలు, పంటిక్రింద నలుగుతుంటే ఆకలి తీరడమే కాకుండా ప్రత్యేకమైన సంతృప్తిని కలిగించేది.

తనకు అంత ఇష్టమైన పులుసుని మామ్మ ఎప్పుడూ తినగా చూడలేదు. బాధేసింది రుక్మిణికి.

ఒక చిన్న శుభకార్యం సందర్భంగా అందరి భోజనాలు అయినాక వంట ఇంటిలో ఒక మూలగా తన మామూలు "గోధుమపిండి" భోజనానికి కూర్చుంది. మామ్మ. చిన్న గిన్నెలో కొద్దిగా ఉల్లిపాయ పులుసు పోసి "మామ్మా! కొద్దిగా రుచి చూడు" అని ప్రేమగా అడిగింది రుక్మిణి. మామూలుగా వుండే మడి మొదలయిన నియమాలను ప్రక్కకు నెట్టి, కొద్దిగా సంకోచిస్తూ పులుసు త్రాగడం మొదలు పెట్టింది మామ్మ.

మామ్మ తాగుతూంటే రుక్మిణి ఆనందంగాను, విస్మయంగానూ చూస్తూండగా, చీరలు, నగలు విషయంలో సలహా కోసం మామ్మను వెతుక్కుంటూ గలగల్లాడుతూ వచ్చిన చిన్న ఆడవాళ్ళ గుంపు ప్రతిమల్లాగా నిలబడి పోయారు మామ్మను చూస్తూ. కోపంగా వున్న ఆచూపులే అడుగుతున్నాయి "ఎందుకు తాగుతున్నావు ఆ పులుసుని" అని.

ఏదో తప్పు జరిగిందని గమనించి గుడ్ల నిండా నీళ్ళతో వంటిల్లు విడిచి వెళ్ళి, తల్లి వడిలో తల పెట్టుకుని వెక్కుతున్న రుక్మిణి చెవుల్లో వాళ్ళ మాటలు వినిపిస్తూనే వున్నాయి.

"నా కెప్పుడు అనుమానమే ఇలాంటి పనేదో చేస్తుందని"

"ఇంకా ఇలాంటి పన్లు ఎన్ని చేసిందో"

"ఇవాళ ఇదైంది ఇంకో రోజున ఇంకోటి"

"అసలు వాళ్ళింట్లోనే వున్నాయి ఇలాంటి అలవాట్లు'

ఇంకా వినలేకపోయింది రుక్మిణి చెవులు మూసుకుంటూ. ఇదంతా ఉల్లిపాయల పులుసు తాగినందుకే? అర్థం కాలేదు రుక్మిణికి మామ్మను అందరూ అలా ఆడిపోసుకోవడం.

కాలం గడిచి పోతోంది. మా బంధువులందరు అవసరాలలో మామ్మ సాయం పొందిన వాళ్ళే!

వితంతువులకు సంఘం విధించిన కట్టు బాట్లన్నిటిని పాటించుకుంటూ బలమైన తన వ్యక్తిత్వాన్ని కాపాడుకుంటూ జీవితాన్ని గడిపింది మామ్మ. అంత తేలికైన పనేమీ కాదు.

తరవాత కాలంలో సంఘంలో నిదానంగా వస్తున్న అన్ని రకాల మార్పులతో పాటు, వితంతువుల జీవితాలలో కూడా చోటు చేసుకుంటోన్న మార్పులను విశాల దృక్పథంతో, సహృదయంతో ఆహ్వానించింది మామ్మ.

"కాయలున్న చెట్టుకే దెబ్బలన్నట్టు" మామ్మ తలమీద బొప్పులు బాగానే కట్టాయి. వాటిని లెక్క పెట్టకుండా మనోబలం, ఆత్మస్థైర్యం, కొండంత ప్రపంచ జ్ఞానంతో చివరిదాకా తన జీవితాన్ని ఇతరుల కోసమే వినియోగించి పెద్ద తనంలో

ఈ లోకాన్ని విడిచింది మామ్మ.

"సావిత్రి మామ్మ" జీవితం, జీవన విధానం రుక్మిణి వ్యక్తిత్వం మీద చెరగని ముద్రను వేసినాయి. ముఖ్యంగా ఉల్లిపాయల పులుసు సంఘటన సమాధానం దొరకని సందేహంగా నిలిచి పోయింది.

రుక్మిణి క్రమంగా హైస్కూలు, కాలేజి చదువు పూర్తి చేసి, సైకాలజిస్ట్‌గా ప్రత్యేక శిక్షణను పొంది, విశాల హృదయుడైన మాధవ్‌ని వివాహమాడి స్థిర పడింది.

కాలేజి రోజుల్లో స్త్రీల అభ్యుదయ ఉద్యామాలలో, సంస్కరణోద్యమాలలో విశేషంగా పాల్గొనేది రుక్మిణి. అడపా తడపా మాధవ్‌తో వాదిస్తూండేది. వితంతువుల మీద అనేకమైన నిబంధనలను విధించిన సంఘం, భార్య పోయిన మగవాని మీద ఏ రకమైన నిబంధనలు లేకపోగా, తిరిగి పదేళ్ళ పిల్లను వివాహమాడేందుకు సంతోషంగా అనుమతిస్తుంది.

సంఘంలో స్త్రీ, పురుషులకు అసమానంగా ఉన్న నిబంధనలు రుక్మిణికి చిన్నప్పుడు అర్ధం కాలేదు, పెద్దయ్యాక అర్ధం కాకపోగా, ఆవేశాన్ని కూడా కలిగిస్తున్నాయి.

చిన్నతనంలో జరిగిన ఉల్లిపాయల పులుసు సంఘటనను మరచిపోలేదు. వితంతువులు ఉల్లిపాయ పులుసు ఎందుకు తాగ కూడదు? అన్న ప్రశ్నను ఎంత మందినో అడుగుతూ వచ్చింది. ఎవరి మటుకు వాళ్ళు ప్రశ్నను దాటేస్తున్నారే కాని సరైన సమాధానం ఇవ్వడం లేదు. చివరికి సుబ్బమ్మత్త ఒక రోజున అటూ, ఇటూ ఎవ్వరూ వినడం లేదని రూఢి చేసుకున్నాక, "ఈమాత్రం కూడా తెలియదూ నీకు?" అన్నట్లు చూస్తూ సమాధానం చెప్పింది.
"ఉల్లిపాయలపులుసుత్రాగితే మధురమైన కోరికలు కలుగుతాయి అందుకే వితంతువులు తాగ కూడదు" అని వెంటనే అక్కడి నుండి జారుకుంది.

విస్తుపోయింది రుక్మిణి. మహా అయితే మరో ముద్ద ఎక్కువ తినాలనిపిస్తుందేమో కాని, మధురమైన కోరికలా? మరి భారత దేశంలో విపరీతమైన జనాభా పెరుగు దలకు ఉల్లిపాయల పులుసా కారణం? మందుల కంపెనీకి తెలుస్తే సీసాలో పోసి అమ్మేస్తారు మందుగా. తనలో తనే నవ్వుకుంది ఆలోచనకు.

ఇష్టమైన పదార్థం చాలా కాలంగా తినక పోతే, తినాలనే కోరిక అధిక మౌతుంది కదా! అదే మధురమైన కోర్కెలకు దారి తీస్తుందా? ఏమో!

రుక్మిణి భర్త మాధవ్ ఉద్యోగ రీత్యా కొన్ని వారాలుగా ఊర్లో లేడు. అతనికి పులుసు చాలా ఇష్టం. ఈ రోజే ఆయన తిరిగి వచ్చేది. రుక్మిణి పప్పును స్టౌ మీద వేసింది పులుసు చేసేందుకు. ..... ★

ఉల్లిపాయ పులుసు విధానము:

8-10 కప్పులు నీళ్ళు, 2-3 కప్పులు ఉల్లిపాయ ముక్కలు,అర కప్పు చిక్కని చింతపండు పులుసు, 5 (ముక్కలు తరిగి) పచ్చి మిరపకాయలు, అర చెంచా పసుపు, కోరినంత కరివేపాకు, కొతిమేర, 2 చెంచాల ఉప్పు, 1 కప్పు ఉడికిన పప్పు (కంది లేక పెసర), 2 చెంచాల జీలకర్ర, 2 చెంచాల ఆవాలు, 2 ఎండు మెరపకాయలు, 2 చెంచాల నూనె, 10-20 మెంతి గింజలు, చిటికెడు ఇంగువ

మొదటి 8 సామాన్లను పెద్ద గిన్నెలో వేసి 30-45 నిమిషాల పాటు సన్నగా మరిగిన తరువాత (ఉల్లిపాయ ముక్కలు మెత్తపడాలి) వేడి చేసిన నూనెలో మిగిలిన సామాన్లు వేసి పోపుని పులుసులో వేసి, స్టౌ మీద నుంచి దించి మూత పెట్టవలెను.


**LAW OFFICES OF**

# JAYSHREE J. PATEL

Immigration Matters, Immigrant & Non-Immigrant Visas,
Permanent Residence Green Card,
H1 B, F-1, L-1, Labor Certificate, O&P, J-1 Visas

**Real Estate, Closings- Residential & Commercial**

*Our clients inlcude Business Houses, Individuals, Software Companies & Educational Institutions.*

**WE GUARANTEE YOU BEST RATES, PROMPT & EFFICIENT SERVICE**

Call: (732) 404-4051, Fax: (732) 404-4054,
Email: Jayshree10@yahoo.com

1430 Oak Tree Road, Iselin, NJ 08830



## NU DESIGNS

*"where creativity blooms"*
Parsippany, NJ
(973) 884-0885



### *Professional Decorating Service for Weddings, Parties & Special Events*

■ Wedding Mandaps ■ Custom decorations & Backdrops ■ Exclusive Arches
■ Creative Aisle Props, Aisle Runner ■ Elegant fresh floral centerpieces
■ Hall decorations ■ Wedding garlands
■ Gajara, Corsages & Boutonnieres ■ Dance Stage Decorations

❑ ***Banquet Hall Facilities, Catering** with Unbeatable Wedding Mandap & Reception Package* ❑

❖❖❖❖❖❖❖❖❖❖❖❖

*✻✻✻✻✻Specialized Decorations & Favors for Birthdays, Sweet 16, Showers & Anniversaries✻✻✻✻✻*

**"Unique Parties, Plus..."** Offering Largest Selection Of Balloons (Including, of latest summer movies), Balloon Columns & Arches, Sensational Centerpieces, Custom Printing on balloons, Balloon Drops, Novel Theme Decorations, Hand-crafted Cake Top Decorations for all occasions & Decoration Rentals.

*Experienced Designer & Decorator to guide you in making your special event, really Special!*
Call Malini Chandrasekhar at (973) 884-0885 for a personalized consultation.



*By Appointment Only* *Weekends & Evenings Available*

# Livingston Pediatrics

## R.V. Yerramilli, M.D., F.A.A.P.

### Limited to Infants, Children & Adolescents

345 Livingston Ave.
New Brunswick, NJ 08901
(732) 246-7171

77 Brunswick Wood Dr.
East Brunswick, NJ 08816
(732) 238-6644

**Matrimonials.................................. Aug 99/Sep '99**

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

New Procudures for Advertising in Matrimonials:

For immediate family ( like brothers, sisters, daughters and sons) of members of of good standing TFAS the matrimonial ad appears THREE consecutive times free of charge. A written request is needed for continuation for another set of three issues. For others, the ad donation is $10 per insert per issue. As the procedures are being changed from this issue, you will not find the ads ending with nos. 3 - 6 in this Matrimonials, in the next issue.

**Coding: 1st ltr: Male or Female; Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next three digits: ID ; Next digit: No.times it appeared.**

**F990311633:** 39 yrs, elugu Speaking Divorcee with no encumbrances, fair, good looking, Permanent Resident with Professional Job in US seeks alliance from 35-44, non-smoking, mature, professional male. Please conact: Shobha Pemmaraju (912) 476-9137.

**F99051203:** Telugu Brahmin parents invite correspondence from south indian brahmins, 31-34, MDs, Residents, MBAs, PhDs for pretty, fair vegetarian 2nd yr. medical student. Please call (334) 821-6633 or (606) 806-9216.

**F99051213:** Telugu Brahmin parents (kausikasa gothram) invite alliance for heir daughter, 28, 5'-0", computer consultant, US Citizen, raised in USA, vegetarian and Indian values,f rom preferable US raised and/or educated brahmin boys, vegetarian, 29-32. Please call Prof. Narumanchi at (203) 562-0536.

**F99051223:** Seeking responses from professional men for daughter 22 year old 5'-4" Hindu Arya Vysya Medical Student (England). Visiting USA mid July 99. Will relocate in USA. PH: (914) 725-2918, Subgra@aol.com.

**F99071232:** Physician parents seek alliance for their 29 yrs old, 5'6" physician daughter. Citizen/Green Card Holders only. Well eudcated, family oriented medical or other professionals. Pl. respond to Box 511, Andover, NJ 07821

**F99091241:** Telugu vaishnava parents seek alliance for their daughter, 25 yrs, 5'5", slim and pretty, US raised, working as a senior business consultan with a top firm, from Telugu Srivaishnava and other brahmins, 27-29 yrs, professional boys well setled US citizens or PrS. Pl.respond to the address below.

**F99091251:** Siser invites correspondence from well settled Telugu speaking Arya Vysya professionals for her good looking sister 3yrs, 5'2" working on H1 visa. Earlier marriage annulled. Please call (732) 438-0376.







**For all your beauty needs:**

***Facials, Waxing, Threading, Haircuts***

***Treatments include Galvanic (for dry skin, spots),***

***High Frequency (for dandruff, pimples),***

***Brushing (for deep cleansing, spots, oily skin)***

**Call Shamla at 732-238-1914**

***Very reasonable prices***

**Located in East Brunswick**

**NIRMALA AKKAPEDDI, MD**

*Board Certified Internist*

**66 Sunset Strip, Suite 400**
**Succussana, NJ 07876**
**(973) 584-3545**

*Evening & Weekend*
*Appointments Available*
*Most HMOs are Accepted*
*On Staff at*
**Morristown Memorial Hospital**

# కుంటి ప్రశ్నలు - కొంటె సమాధానాలు

రచన : మల్లాది వెంకట కృష్ణమూర్తి

1. ఇండియాలో ఏమాత్రం అభివృద్ధి చెందని ప్రదేశం ఏది?
రాజకీయనాయకుని టోపీ క్రింది ప్రదేశం.
2. ఏ జూలోనూ ఉండని జంతువేది?
అడ్డగాడిద.
3. వర్షం వస్తే కప్ప ఏంచేస్తుంది?
తడుస్తుంది.
4. బర్త్ కంట్రోల్‌కి ఆడవారు పాటించే ఉత్తమ పద్ధతిఏది?
భర్త కంట్రోల్.
5. పునర్జన్మ మీద బాగా నమ్మకం ఉన్నవాడేంచేస్తాడు?
తన విల్లులో, తన ఆస్తినంతా మరుజన్మలో తనకే చెందాలని వ్రాస్తాడు.
6. సాధారణంగా గుర్రప్పందాల్లో గెలిచేవాడు ఎలాంటి ఉద్యోగం చేస్తాడు?
ఇంక అతనికి వేరే ఉద్యోగం ఎందుకు.
7. రాజకీయ నాయకుడు అబద్ధం చెప్పని రోజేది?
మౌనవ్రతం పాటించిన రోజు.
8. అగ్గిపెట్టెలో 'చీర' దాచాలంటే ఏంచేయాలి?
ముందుగా అగ్గిపుల్లలు తీసి ఖాళీ చేయాలి.
9. ఈ ప్రపంచం ఎన్నటికీ ఎందుకు అంతం అవదు?
అది గుండ్రంగా ఉంది కాబట్టి.
10. ప్రపంచం మొత్తాన్ని చవకగా చూడడం ఎలా?
అట్లాస్ కొని.
11. 'బెండ' కాయలక్రింద, 'మల్లె' పుష్పాల క్రింద, 'నారింజ' పండ్ల క్రింద వస్తాయి- మరి కోడి గ్రుడ్డు?
కోడిపెట్ట క్రింద వస్తుంది.
12. గుఱ్ఱాలు మనుషులకన్నా తెలివైనవని ఎలా చెప్పగలం?
అవి మనుషులమీద పందాలు కాయవు.
13. అమెరికాలో అందరిని యింప్రెస్ చేసేది ఏమిటి?
తల్లిదండ్రులు తమ పిల్లలమాట జవదాటకపోవడం.
14. డాక్టర్ రావు మతిమరుపు మందు కనిపెట్టినా అది మార్కెట్టులోకి ఎందుకు రాలేదు?
ఆయన ఫార్ములాని మరచిపోయారు కాబట్టి.
15. పల్లెటూరి వారు కార్లకన్నా గేదెలనే ఎందుకు కొంటారు?
కారయితే ఎక్కి తిరగొచ్చు కానీ పాలివ్వదుగా గేదె రెంటికీ ఉపయోగం.
16. పోలీస్ కుక్కలకి ట్రిక్కు ఎందుకు రావు?
కుక్కలకి ట్రిక్కు నేర్పాలంటే, వాటికన్నా తెలివైనవారు ఉండాలి.
17. పగలు నిద్ర రావటానికి చక్కటి మందేమిటి?
రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయంలో పనిచేయటం.
18. స్కూలు పిల్లలు తమ టీచర్‌ను అధికంగా ఎప్పుడు యిష్టపడతారు?
ఆమెకి జ్వరం వచ్చి స్కూలుకి రానప్పుడు.
19. రాము లంచ్ అవర్ లో 5 రూపాయల నోటుని ఎందుకు తిన్నాడు?
అది వాడి లంచ్ మనీ కాబట్టి.
20. మనిషికి ఎన్ని కాళ్ళు?
నాలుగు- రెండు కాళ్ళు- రెండు మోకాళ్ళు.
21. మహమ్మద్ ఘజనీ ఏ యుద్ధంలో మరణించాడు?
ఆఖరియుద్ధంలో
22. ఏవి ఎక్కువగా వస్తే మనిషి చస్తాడు?
పుట్టినరోజులు
23. తెలివిగల వాడి సలహా ఏమిటి?
ఎవరైనా సలహాలిస్తే తీసికోకు.
24. గయ్యాలి భార్య బర్త్ కంట్రోల్ ఎలా మేనేజ్ చేస్తుంది?
తన నోటితో.
25. ఓ మనిషి లోపాలను కప్పిపుచ్చేది ఏమిటి?
అతని ఆత్మకథ.
26. సహజ మరణం అంటే?
డాక్టరును సంప్రదించకుండా చావడం.
27. పేపర్లో ఫోటో పడాలంటే ఏంచేయాలి?
ఆ పేపరు చదువుతూ రోడ్డుదాటాలి.
28. ఓ సీరియల్ రచయిత పిల్లలకి ఏంపేర్లు పెడతాడు?
ఆరంభం - యింకావుంది - ముగింపు - శుభం.
29. బ్రహ్మచారులెందుకు త్వరగా చనిపోతారు?
పెళ్ళైతే, వారి భార్యలు చావాలన్నా వారిని చావనివ్వరుగనక.
30. చుండ్రుకి మంచి మందేమిటి?
బట్టతల.
31. లాటరీ గెలిచినవాడెందుకు డబ్బుతీసుకోలేదు?
అతని భార్య విధవయింది కనుక.
32. ఇండియాలోని ప్రభుత్వకార్యాలయాల్లో ఎంతమంది పనిచేస్తున్నారు?
సగం కన్నా తక్కువ.
33. అబద్ధాడితే ఆడపిల్లలు పుడతారా?
కాదు లాయరు అవుతారు.
34. అబద్ధాలాడేవాడంటే?
ఎన్నడూ జరగని నిజం చెప్పేవాడు.
35. రావడం తేలిక వెళ్ళడం కష్టం ఏమిటది?
కష్టం.
36. Dictionary తిన్న పిల్లవాడేంచేశాడు?
మాటలు నమిలాడు.
37. మనిషి నోటిలోని ఆఖరి పళ్ళని ఏమంటారు?
కట్టుడుపళ్ళు.
38. ఆర్థికమంత్రి చక్కెరధర ఎందుకు పెంచారు?
ఆయనకి డయాబిటీస్ ఉంది కనక.
39. ప్రక్కలో ఆనందాన్ని పంచుకోమంటే జూదగాడేంచేసాడు?
మంచం మీద మిత్రులతో పేకాడటం మొదలు పెట్టాడు.
40. ladies tailor అప్పన్నకు కుక్కని పెంచడం తెలుసా?
ఊహు- తగ్గించడం కూడ తెలీదు.

# కోటి దండాలు

రచన: జననీ కృష్ణ

పాఠకులందరికీ దండప్రణామములు. పదలాలిత్యం దండిగా వుంచి మెండుగా కావ్యరచన చేసిన మహాకవి దండికి శత కోటి దండాలు. 'దండం దశగుణం భవేత్' అన్నారు పెద్దలు. చేత వెన్న ముద్ద వున్న చిన్ని కృష్ణుని మెడలో చెంగల్వ పూదండచూడగా మానవ జీవితంలో 'దండం' విలువ అపారం - అవినాభావం.

ప్రసవవేదనతో బాధ పడుతున్న తల్లికి పురుడు పోసి పండంటి బిడ్డను కాపాడ వలెనంటే వైద్యులకు, మంత్ర సానులకు మరీ మరీ దండం పెట్టాలి లేదా దండమైనా పట్టాలి. పుట్టిన బిడ్డ క్రమశిక్షణలో పెరగవలెనంటే తల్లి దండన చాలా అవసరం. పసితనంలో మొండితనం కొద్ది చిన్న పిల్లలు పొర్లు దండాలు పెడతారు. ఆపిల్లల జీవితాలు సుఖమయం కావాలని తల్లిదండ్రులు కూడా పొర్లుదండాలు (అంగప్రదక్షణం) పెడతారు. మా చిన్న తనంలో మాష్టరు చేతి దండం చూచి యమదండంలా భయపడి దండం పెట్టి, గడ గడ వణుకుచు దడదడమని దండకం చెప్పేవారం. తొండముదిరితే ఊసర వెల్లి అయినట్లు, అల్లరెక్కువై వానరదండులా తయారైన పిల్లలకు దండోప దేశం అవసరం. నేటియువతరం క్రమశిక్షణ- బాధ్యత లోపించి, దండులాగా ప్రోగై వితండపరిణామాలకు దారి తీసిన కారణం వారి పెంపకంలో దండ ప్రయోగం లోపించడమే! విద్యార్థులు జీవితాన్ని దండుగ చేసుకొని దుండగులుగా మారకుండా అన్ని రంగాలలో నుద్దండులుగా ముందుండ వలెనంటే మాష్టర్లు అపుడపుడు దండం పట్టాలి. తొండము-వక్రతుండము గల వినాయకునితో బాటు రాజకీయనాయకులకు కూడ పూలదండలు వేసి, దండిగా దండాలు పెట్టకుంటే కాని ఉద్యోగాలు దొరకవు. తిండి - తుండం కరువై, దేశంలో శాంతిభద్రతలు కాపాడవలెనంటే దుండగులందరికీ అరదండములు వేసి శిక్షించాలి.

దండాయుధపాణి పేరిట వెలసింది దండాయుధపురం నేనక్కడే పెరిగాను. చిన్నతనంలో పూలుకోసి దండలుగా కట్టేవారం. దసరా చాలా పెద్ద పండగ. ''అయ్యవారికి చాలు అయిదు దండాలు - పిల్లవారికి చాలు పప్పుబెల్లాలు'' అంటూ పిల్లలు తిరిగితే, డూ-డూ బసవన్నలు అయ్యవారికీ - అమ్మవారికీ దండం పెట్టి, ఇంటింటా పండగ మామూలు వసూలు చేసేవారు. ఈనాడు గూండా నాయకులు దండం పట్టి తండోప తండములుగా, అమాయకుల నందరినీ దండించి, దండిగా మామూళ్ళు దండుతున్నారు. దేశ పరిస్థితి బాగుపడ వలెనంటే ఈ నాయకులకు అడుగడుగునా దండాలు పెట్టి, దండలు వేయడం మానేసి, దుడ్డుగా వున్న దండం పట్టి ఎదిరించడం ఎంతయినా ముఖ్యం. ధర్మసంస్థాపనకై దుండుగులను దండించాలని కదా గీతాసారాంశం! వయోవృద్ధులు - జ్ఞానవృద్ధులు ఎదురయితే దండంపెట్టాలి కానీ అడుగడుగునా వంక దండాలు పెట్టే వారికి దూరంగా ఉండాలి.

డం - డం విమానాశ్రయంలో సైనికులనవరతం దండకాయుధములు ధరించి అప్రమత్తులై ఉంటారు. దండకారణ్యంలోదండసాయుధులై ప్రయాణించాలి. ఆత్మ రక్షణకే కాదు ఆకులలములను తొలగించేందుకు కూడ దండమవసరం. ధనం- బలం ఉన్న సొగసుగాళ్ళు కొందరు సరదాగా చేతిలోదండం త్రిప్పుతుంటారు. అది కొందరి పాలిట యమదండం. కర్ర సాము- గారడీ చేసే వారికి ఈదండం జీవనోపాధి నిస్తుంది. వడివడిగా త్రిప్పితే ఆదండమే పగవారి నుండి కాపాడుతుంది. అంధులకు త్రోవచూపుతుంది.

దొండపాదు నల్లించేందుకు పందిరి కట్టాలంటే దండం కావాలి లేకుంటే అడ్డదిడ్డంగా పెరిగి దిండులా తయారవుతుంది. పాడిని పండించే పాలెకాపుల చేతిలో దండం నిత్యావసరం. ఆరుబయట నిద్రించే పల్లెప్రజలు పాములు మొదలగు జంతువుల బారి నుంచి రక్షించుకునేందుకు దండం ప్రక్కనుంచుకుంటారు. నలుగురి అండ దండలతో ఓ మనిషి జీవితం వృద్ధిలోకి వచ్చినట్లే, పై కప్పు నిలవాలంటే నాలుగు మూలలా బలమైన దండములాధారంగావుండాలి. దండం చిన్నదయినా కాళ్ళకడ్డంపడితే బోర్లా పడతాం. దండాన్ని అడ్డంగా ప్రేలాడ దీస్తే దండెమవుతుంది. వేసవిలో దండేనికి గుడ్డలు కట్టి పంకాలు లాగేవారు. కారు దొంగతనాలు దండిగా వున్నవని స్టీరింగ్ వీల్ కుదండం బిగించారు మావారు.

శివుని కోదండం విరచి, జానకిని వివాహ మాడిన శ్రీరాముడు ఏక పత్నీ వ్రతుడు - కోదండపాణి. దండించ వచ్చిన పరశు రాముడు విషయం తెలుసుకొని దండంపెట్టి, సీతారామునిపై దండకం చదివాడు. రాజ్యపాలనలో పట్టేది రాజదండం. న్యాయ పాలనకై చేపట్టేది ధర్మదండం. తపో సాధనకాధారం త్రిదండం.

గాయత్రి స్వరూపమైన బ్రహ్మోపదేశం కూడ దండ ప్రమాణకంగా స్వీకరించాలి.'దండప్రమాణం చేసి' అన్న నానుడిఅలాగే ఉద్భవించిందేమో! న్యాయదేవత చేతి త్రాసులో దండం తుల తప్పి భారంగా అధర్మం వైపుకు మ్రొగ్గింది. కలికాలం కదా! పదిమందికి అండదండగా నిలిచి, బ్రహ్మాండంగా బ్రతికినా, వయసు ముదిరిన తరువాత చేయూత నిచ్చి ఆధారంగా నిలిచేది దండం. వయసు తీరిన తరువాత ఆదండమే పాడెగామారి, చితిగా పేర్చబడుతుంది. దైవాన్వేషణలో Moses చేపట్టింది (10 commandments) సత్యాన్వేషణలో కాటి కాపరిగా మిగిలిన హరిశ్చంద్రుడు పట్టింది కూడ దండం. అది చివరి వరకూ నీడలా వెన్నంటి నిలిచిన ధర్మదేవతకు ప్రతిరూపం. వారిలోని ధర్మనిరతికి నిదర్శనంగా తలవంచిన ధర్మదేవత దండంగా మారి వారిని సంరక్షించింది. ''ధర్మోరక్షతి - రక్షితః''

## కాపాడరారా

కాపాడారారా మెహెర్, ప్రభో..
కాపాడరారా మెహెర్
॥కాపాడ॥

రారామెహెర్...... రారామెహెర్.....
॥కాపాడ॥

దివ్యసనాతన అధునాతనా
అవ్యాజకరుణా ప్రేమనికేతన
॥కాపాడ॥

దయాసింధూ దీనబంధూ
మాయామయమోహాంధుడరా నను
॥కాపాడ॥

చరణములంటి, శరణని అంటీ
కరుణను బ్రోవగ తరుణమనంటీ
॥కాపాడ॥

- మంత్రవాది శ్రీ రామమూర్తి
Edison, N.J.

# ఆరాధన - ఆవాహన

శా॥ రమ్మంచున్ యిట పిల్వగా తనయ నిన్
రావేలనో చెప్పుమా
ఇమ్మందున్ ధర కైతలన్ యనుచు
భావించేవు కాబోలులే
కొమ్మన్ కాయగ ధాత్రిపై సతతమున్
కొల్చేను నిన్నేకదా ...
వమ్మున్ జేయక భావముల్ వడిగ
కావన్ రమ్మికన్ యీ సుతన్

శా॥ పద్యమ్ముల్ నొకధారగా కురియనిన్
ప్రార్థింతునే శారదా ...
విద్యాదేవివి యంచిటన్ పదముకై వేడేను
నిన్నే ధరన్
గద్యంబుల్ మరి గేయముల్ సహితమా
కైతల్ ప్రసాదించుచున్
చోద్యంబందగ నందరున్ తనయపై
చూపింపుమా నీకృపన్

శా॥ ఏ లోకంబున నుంటివో యిపుడు రావే
ధాత్రికిన్ భారతీ
ఆలోకింపగ దల్చి తల్లినిట
నేనావాహనన్ జేయుచున్
చేలంబున్ మరి పూలుకొన్నిటి నిటన్
సిద్ధంబు చేసేనిలన్
ఆలోచింపకు రమ్మనన్ ముదముతో
ఆరాధనన్ సల్పుదున్

శా॥ పాదాబ్జంబులపై నిడన్ సరసిలో
పద్మంబులన్ దెచ్చితిన్
వేదంబుల్ వలె పాడెదన్ కవితలే వేడ్కన్
యిడన్ నీకిటన్
మోదంబున్నిడ రమ్మికన్ ధరణికిక
మ్రోగించుచున్ కచ్ఛపిన్
భేదింపుమ్మిక యీహృదిన్ నిబిడమౌ చీకట్ల
నన్నింటియున్

మ॥ చెలిమిం జూపుచు నిల్చి నీవిచట
ఆశీర్వాదమీయంగవే
బలిమిన్ బొందుచు వ్రాయుదున్ కవితలన్
భావమ్ములుప్పొంగగన్
తలపున్నిల్పుచు నీదు రూపమిట
యీ ధాత్రిన్ సదా కొల్చుచున్
పలుకుల్ కాగను నాదు భాగ్యమిలపై
పాడేనులే హాయిగా ....

ఉ॥ రానని బెట్టుపోయెదవు రమ్మని
నీసుత పిల్చుచుండగన్
వానగ రాల్చెదన్ ఒడిని వాసన
జిమ్మెడి పూవులంచలున్
మానిని తోడజెప్పితివి మాటలనెన్నియొ
గొప్ప జూపగన్
కానగ రావు నేడు మరి కైతను
నేనిట కోరుచుండగన్!

ఉ॥ గానము చేయగన్ ధరను కైతల
నిచ్చెదవంచు నాశతో
మీనము మేషముల్ యిచట మేదిని
పైనను లెక్కపెట్టుచున్
ఆసనమెత్తి నీ కొరకు ఆకసమంతయు
చూచుచుండగన్
మౌనముబూని దాగెదవు మాటలు
యేమియు తోచకున్నవా?

చం॥ పలుకుల తల్లి వంచు నినుప్రస్తుతి
జేయుచు పూజలిచ్చుచున్
పలుకులె నాదుభాగ్యమని పాటలు,
పద్యము వ్రాయుచుండగన్
అలుకను బూన నాపయిని అమ్మవు
నీకిది న్యాయమేనటే
పలుకుల వాడివేగముగ పండుగ జేయగ
రమ్ము కూతుకున్.

చం॥ వెలుగుల నిచ్చు దేవివని వేడుచునుండెద
నీ ధరాతలిన్
పిలిచిన పల్కుతల్లివని పీఠము వేయుదు
గుండెలోనిటన్
తలపుల నుంచి నిన్నెపుడు దండము
పెట్టుదు భక్తితో నిలన్
కలమున నిల్చి తల్లి! యొక కైతగ పొంగు
ము గంగకైవడిన్...

శా॥ ఆలోచింపగ నేమి యున్నదట
నీకారాధనన్ జేయగన్
భూలోకమ్మున వేలుగా కలవులే
పూజార్హమౌ తామరల్
నాలో నున్నది చిన్నిడెందమిది
నీకావాసమై యుండులే
కాలాతీతము కాకమున్నె దిగుమా
కారుణ్యమున్ జూపుచున్.

శా॥ పాలున్ దేనెల బోలు పల్కులను
నేపద్యంబులన్ అల్లగన్
ఆలోచింపగ శక్తినిమ్మనుచు
విన్నావాహనన్ జేయుచున్
ప్రాలేయాచల వాసినిన్ మరియు
నాపద్మన్ మదిన్ గోరితిన్
మాలోకంబుకు వచ్చి చెలిమిని
దోచుక మావాడగన్ తోడుగన్.

మ॥ కలికిన్ కావగ రమ్మురమ్మనుచు
నీ కారుణ్యమున్ కోరగన్
చెలిమిన్ జూపెడి దేవివై యిచట నా
చిత్తంబులో వెల్గుచున్
పలుకుల్ రాల్చగ కూతునంచు ముదమున్
పద్యంబులన్ కూర్చగన్
సలుపక నేనిట నీకు పూజలిలపై
సంతోషమున్ ... వింతయే! ..

మ॥ మలుపున్ తిర్గగ జీవితమ్మిది వచో
మాధుర్యమున్గ్రోలుచున్
కలిగెన్ భాగ్యము నాకు నచ్చునిట
యీకైతల్ వడిన్ కూర్చుచున్
తెలుగున్ వ్రాయగదల్చి పద్యముల
నేతేజంబు పొంపారగన్
వెలుగున్ జిమ్మెడి భాషకున్ పదముకున్
వేడేను వాగ్దేవతా!

మ॥ వినతుల్ జేసెను భక్తితోడననుచున్
వేడ్కన్ యిడన్ కూతుకున్
తనువున్ జిమ్మెడి కాంతులెల్ల
ధరపై ధావళ్యముల్ నింపగన్
కనులన్ వెన్నెల గాయుచున్ కలికిపై
కారుణ్యమున్ జూపుచున్
మనమున గొల్చెడి దేవి వచ్చె నిదిగో ....
మాటాడ నాతో వడిన్.

కవిరాజ విరాజితము
కరమున నుండెడి కచ్ఛపి వీణియ కమ్మగ జేయగ గానమిటన్
చిరు చిరు నవ్వుల జిమ్ముచు భారతి చేతిని యుంచగ శీర్షముపై
పరుగులు తీయగ పల్కులు అన్నియు పండుగజేసెడి పద్యములై
చరణము లంటితి శారద కిచ్చట సన్నుతి జేయుచు సంతసమున్

మానిని
మాటలనిచ్చెడి మానిని వంచును మల్లెల నిచ్చుచు మాలలుగా
పాటల రాల్చెడి భామిని వంచును ప్రస్తుతి చేయుచు పద్యనుతో
బాటను చూపిన బంధువు యంచును భారతి నుంచుచు భావమునన్
ఆటగ నేనిక అల్లుదు పద్యము ఆంధ్రులు చూడగ అబ్బురమున్

భుజంగ ప్రయాతము :
ధనం కంటె పల్కున్ ముదం బొందునంచున్
మనం బందు నిల్చేను మాహాత్మ్యమొప్పన్
జనుల్ చూడ చోద్యంబు జాల్చేను ధాత్రిన్
ఘనంబైన పద్యంబు గానంబు చేయన్

అహంబేమి లేదంచు ఆ పాదపద్మా
లహోరాత్రులీ కూతురర్చింప భక్తిన్
మహత్యంబు చూపేను మాటాడి నిత్యం
మహిన్ రాల్చి పల్కెంతో మాధుర్యమొప్పన్

ప్రభాతంబు వేళందు భాషించి లోనన్
ప్రభాడెందమంతన్ విభల్ జిమ్ముచుండన్
శుభంబంచు పల్కిచ్చి చూపించు ప్రేమన్
నభో వీధి చేరంగ నా ఊహ వేగన్

- సుప్రభ

Morrisplains, NJ

## సారస్వత సమూహ నివేదికలు

తె.క.స., సారస్వత సమూహం వారి ఇటీవలి సమావేశాలమీద ఇదొక సాముదాయక నివేదిక.

1999 మే 15న *బండ్లమూడి అనూరాధ-కిశోర్* ఇంటిలో జరిగిన సభలు శ్రీ మతి సుప్రభ 'సరస్వతి' మీద పద్యాలు, ఏరు, అలక ఏలర అనే రచనలను వినిపించారు. రచనాధారను అందఱు మెచ్చుకొని, కొంచెం మాటలబిగింపు వుంటే మంచిది అనుకున్నారు. శ్రీ పి.యస్. రావుగారు వయసుతో వచ్చిన వాగరీస్‌ను గుఱించి వినిపించి ముసలి నిర్వచనం చర్చించి అస్వస్థులను నిరాశామార్గంలో ఉండవద్దని ప్రబోధించారు. శ్రీ *వేమూరి వేంకటరామనాధం* తన పద్యాలు కొన్ని వినిపించారు. నాటి ముఖ్యాంశం గుడిపాటి వేంకటచలం రచనల మీద విమర్శన. శ్రీ మతి *వసుంధర*, శ్రీ *కలిశపూడి శ్రీ నివాసరావు* ఒక కాల్పనిక సంభాషణ చిత్రించారు. చలం-మధురవాణులకు ఇండియానుండి శ్రీ మతి *వసంత* పంపిన వ్యాసం చదవబడింది. శ్రీ మతి *ఉమ యలమంచిలి* - బోస్టను నుండి వచ్చి - చలం మీద సుదీర్ఘమైన వ్యాసం ఎంతో రసవత్తరంగా సమర్పించారు. సభికులు ఈ వివిధరచనలను మెచ్చుకోవటంతోపాటు, స్త్రీ పరంగా చలం చేసిన సేవ ఒకవైపు, సారస్వతపరంగా ఎలా జరిగింది అన్నది మఱొకవైపు, చర్చించవలసి ఉంటుందన్నారు. శ్రీ మతి *పోపూరి ఉష* ఫ్లషింగ్ పబ్లిక్ లైబ్రరీలో తెలుగువిభాగం ఆవిష్కరించే విషయం సూచించారు. కొన్ని వివరాలు చర్చించబడినాయి.

జూన్ 20న శ్రీ *అప్పాజోస్యుల సత్యనారాయణ* ఇంట్లో జరిగిన సభ శ్రీ మతి సుప్రభ శారదాంబ స్తుతితోను, విశ్వనాథవారి మీద పద్యాలతోను ప్రారంభమయింది. శ్రీ *ఉప్పల అనంత సుధాకర్* ఛందస్సు - కంప్యూటర్ మీద వ్రాశాడు. శ్రీ *రామనాధం* నేలగని, నీ అప్పులు అన్న పద్యఖండికలను వినిపించారు. శ్రీ మతి *జనని కొచ్చెర్లకోట* దండము అన్న పదాన్ని ప్రతిభావంతంగా అటు ఇటు త్రిప్పి ఒక చక్కని వ్యాసం సమర్పించారు. తరువాత ఒక ప్రధాన అంశం సభికులనందరినీ ఆనందింపజేసింది. శ్రీ *పేరాల భరతశర్మగారి* ఉపన్యాసం - శ్రీ విశ్వనాథ గారి మీద. శ్రీ శర్మగారు విశాఖపట్టణంలో విశ్వనాథ సాహిత్యపీఠం ఎన్నో యేళ్ళనుండి నడుపుతున్నారు.

జూలై 24న ఫ్లషింగ్ లైబ్రరీ భవనంలో సమూహం సమావేశమయింది. శ్రీ మతి *మల్లాది మీనాక్షి* ప్రార్థన ఎంతో శ్రావ్యంగా ఉంది. ఆమె కంఠమాధుర్యం, గానంలోని శాస్త్రీయత అందఱు మెచ్చుకున్నారు. శ్రీ మతి సుప్రభ భావాలన్నియు పద్యాలయ్యెను, అనామకుడు అన్న చక్కని ఖండికను వినిపించారు. ఇందులో రెండవది వచనకవిత్వ ప్రక్రియ. శ్రీ మతి *ఇందిర కొల్లి* పెంపుడుపిల్లిని గుఱించి, ఊహల వంతెన అనే ఖండికను భావయుక్తంగా సమర్పించారు. శ్రీ పి.యస్. రావుగారు తమ సుపరిచిత విషయంపై అమెరికాలో నాలుగుతరాలు అన్న శీర్షిక క్రింద ఎన్నో వాస్తవికతను సూచించారు. శ్రీ *రామనాధం* మనోవిహంగం అన్న వ్యంగ్య గేయం, మన ప్రగతి అన్న గీత పద్యగుచ్ఛం వినిపించారు. శ్రీ *పేరాల భరతశర్మగారు* పృథివిలో పంచదళ లక్షణాలు మొదలయిన సాహిత్య విషయాలు ముచ్చటించారు. శ్రీ మతి మల్లాది సుబ్బమ్మ స్త్రీ ఉద్యమం గుఱించి బ్రహ్మాండోపన్యాసశైలిలో ముచ్చటించారు. వీరిద్దరి ఉపన్యాసాలకు ఎక్కువ వ్యవధిలేకపోయింది. కారణం ఆనాడు 2.30కు సరిగా ఆ లైబ్రరీలో తెలుగువిభాగం ఆవిష్కరింపబడనున్నది. ఈ వివరాలు ఈ సంచికలో మరోపేజిలో చదవండి.

ఇక ఇప్పటికి తుది సమావేశం ఆగష్టు 8న శ్రీ *పి.యస్. రావుగారి* యింట్లో జరిగింది. వారి ప్రాంతంవారు ఎక్కువమంది - న్యూజెర్సీ సభలకు రానివారు - వచ్చారు. తెలుసా ఇంటర్నెట్ శ్రీ *పిల్లలమఱ్ఱి రామకృష్ణగారితో* సహా. శ్రీ మతి సుప్రభ త్రిభంగి వృత్తంలో శారదాంబ మీద వ్రాశారు. తరువాత కొన్ని పంచచామరములు కూడ వినిపించారు. అసాధారణవృత్తాలు వ్రాయడంలో ఈమెకు గల ఆపేక్ష అందఱు గమనించారు. శ్రీ మతి *ఇందిర కొల్లి* తెలుగువాడి అన్న శ్లేషాత్మకమైన వచనఖండిక చదివారు. శ్రీ పి.యస్. రావుగారు తెలుగుకీర్తిని గుఱించి- అమెరికా సందర్భంలో - చమత్కరిస్తూ ఉపన్యసించారు. శ్రీ *రామనాధం* తాను వ్రాస్తున్న కావ్యంలోని ఒక చిన్న ఘట్టం ఒక పతాకారోహణము అన్న శీర్షిక క్రింద వినిపించారు. తరువాత శ్రీ *భరతశర్మగారు* తెలుగు సంస్కృతి అన్న విషయంమీద సారస్వతపరంగా, విశ్వనాథ సాహిత్య నేపథ్యంలో బ్రహ్మాండమైన ఉపన్యాసం చేశారు. శ్రీ *రామనాధం* సూచించారు. మిల్టన్ స్కాలర్స్ అని పాశ్చాత్య ప్రపంచంలో ఉన్నట్లే విశ్వనాథ నిష్ణాతులు అని మీ బోంట్లు పెట్టగూడదా అని. శ్రీ *అప్పాజోస్యుల సత్యనారాయణ* ప్రభుతులు ఇలాంటి ఉద్దేశ్యం ఆచరణయోగ్యమని అన్నారు.

ఆ సభలోని మఱిరెండు విషయాలు ఇవి. ఒకటి అభో-విభో ఫౌండేషన్ తరఫున శ్రీ *అప్పాజోస్యులవారు* శ్రీ *రామనాధం*కు సన్మానంచేస్తూ పండితోత్తములైన శ్రీ భరతశర్మగారిచేత ఒక ఎఱ్ఱి శాలువా కప్పించారు. అవధాన సరస్వతి శ్రీ భరతశర్మగారు ఈ క్రిందిపద్యం ఆశువుగా చెప్పారు.

సీ. ఈ శాలువా అజోరాశి విభోవాసి
కీర్తిపతాక సాంకేతికమ్ము
ప్రతివర్షకృత ప్రాజ్ఞ ప్రతిభా పురస్కార
సార సౌరభవీచి సాక్షికమ్ము
అమరికగానున్న ఆంధ్రాభిమానమ్ము
పరిమళింపించు ప్రావారకమ్ము
అంతంతమాత్రాన యింతింతలే వారి
ఎంతైన అందని యచ్చరికము
క్రమ్మి వేమూరి రామనాధమ్ము భుజము
భరతవాగ్విభూతి సుగంధభరితమగుచు
అమెరికానుండి ఆంధ్రమ్మునంతవరకు
పరిఢవించుత అవ్వారె వారి కీర్తి.

క. వేమూరి రామనాధము
వేమూడుపదుల విదేశ విజ్ఞానమునన్
వేమూర్తుల రసవద్గతి
వేమూర్యన్వయ యశస్సు వెన్నెల కాయన్.

రెండు - శ్రీ *పి.యస్. రావుగారు* శ్రీ *భరతశర్మగారికి*, వారి సతీమణికి సన్మానం చేశారు. సారస్వతనిధియైన శ్రీ శర్మగారికి ఈ అభినందన నూలుపోగు వంటిదైనా, అలాంటి పోగులే గదా వస్త్రాలయ్యేవి!

.... *వేమూరి వేంకట రామనాధము*

# Mala Corals

Corals ◆ Jades ◆ Pearls
(All precious & semi-precious beads & stones)

Vijitha Reddy
Phone: (718) 739-1875
Fax: (718) 206-3922

*By Appointment Only in New York, U.S.A.*



# Usha Avva, M.D.

Board Certified in Pediatrics

Specialized in Pediatric Asthma

New Patients Welcome

Most Insurances Accepted

**Middlesex Pediatrics**
908 Oak Tree Road, Suite C
South Plainfield, NJ 07080

**(908) 754-6556**

Flexible Hours for Working Parents
Evening and Weekend Appointments


**The Telugu Fine Arts Society,Inc.**
(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)
10 Taylor Run, Holmdel, NJ 07733
(732) 957-0404
తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From__________ To__________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Maiden Last Name __________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH __________ __________

ADDRESS: __________
Number Street Apartment No.
__________
City State/Zipcode

PHONE: __________ Home (Member) __________ Office (Member)
__________ E-Mail __________ Office Phone (Spouse)

OCCUPATION: __________ Member __________ Spouse

I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation/spouse's occupationin TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: __________ DATE: __________

MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL US $35/Year
CANADIAN MEMBERS: ADD US$50 FOR LIFE AND US$10 FOR ANNUAL

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Dr. Murali Kolli, 23 Sagamore Ave. Suffern, NY 109701

Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

## MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail which normally takes about 2-3 weeks before it reaches the addressee. ***US post office do not redirect bulk mail.*** When it is returned to us, it costs $0.50 each time. ***Please send us your new address everytime you move promptly.***

Effective Date:__________

Name:__________

**New Adress**: Street:__________

City, State, Zip:__________

Phone & E -Mail:__________

**Old Address**: Street:__________

City, State, Zip:__________

Mail to: TFAS C/O Dr.Ramakrishna Seethala, 17 West Kincaid Dr. West Windsor, NJ 08550. Your cooperation is well appreciated



Sekhar Vemparala MBA, CFP

# American Express Financial Advisors Inc.

## Talk To Us About A Roth IRA. We *Might* Make A Convert Out Of You.

With all the media attention about the new Roth IRA, you might think converting to one is an automatic decision.

For many, a Roth conversion is a good move. But for others, a traditional IRA is still the way to go. So how do you decide?

At American Express Financial Advisors we can interpret the new rules — then help you determine what works best for you.

Call today for a free, initial consultation.

*Financial advice for changing times.*

**Sekhar Vemparala MBA, CFP**

**61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652**

**(800) 437-8526**

AMERICAN EXPRESS ®

FINANCIAL ADVISORS

0198/1298

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (973) 423-4444**
**Fax: (973) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**
Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (973) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member ASTA American Society of Travel Agents